ఆమెఈనులే
గత సాంతొజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 227 పేజీలు: 10+4 వెల: 6.50

చిత్తూరు జిల్లాలో ఘోర ప్రమాదం, ఏడుగురు మృతి 2లో

అధిక వడ్డీపేరుతో 700 కోట్లు స్వాహా 7లో

## ఢిల్లీ లిక్కర్ కేసు
# కేజ్రీవాల్‌కు బెయిలు



### సిఎం ఆఫీసుకు వెళ్లొద్దు.. ఫైళ్లపై సంతకాలు చేయొద్దని షరతు విధించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** మద్యం పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించి సిబిఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. సుమారు ఆరునెలల తర్వాత కేజ్రీవాల్ ఇపుడు తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు.మద్యం విధానానికిసంబంధించి సిబిఐ కేసులో తన అరెస్టును సవాల్‌చేయడంతోపాటు బెయిల్‌కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలుచేసారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వుచేసింది.

శుక్రవారం ఆయనకు షరతులతోకూడిన బెయిల్ మంజూరుచేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10 లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్‌మంజూరయింది. కేసుగురించి బహిరంగ వ్యాఖ్యలుచేయవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లవద్దని అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయవద్దని స్పష్టంచేసింది. కేజ్రీవాల్ అరెస్టుకు సంబంధించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలుచేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైనదే అయినప్పటికీ చేసిన సమయం మాత్రం సక్రమంగాలేదని, ఇడి కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ అరెస్టు చేయడం సమం >>2

# 10 వేల కోట్లపైనే నష్టం

### మానవీయ కోణంతో సాయం చేయండి
### నిధులు బేషరతుగా కేటాయించాలి
### మున్నేరువాగు రిటైనింగ్ వాల్ నిర్మించాలి
### శాశ్వత నిధిని కూడా ఏర్పాటు చేయాలి
### సచివాలయంలో కేంద్ర బృందంతో సిఎం రేవంత్ భేటీ



శుక్రవారం సచివాలయంలో కేంద్ర బృందంతో సమావేశమైన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్13:** భారీ వర్షాలు,వరదలతో నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి మరోమారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో వరదలతో జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలతో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందంతో సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరిగిన వరద నష్టం గురించి కేంద్ర బృందానికి మంత్రులు వివరించారు. ఎక్కడెక్కడ నష్టం తీవ్రంగా జరిగిందో చెప్పారు. పంటలు ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల నుంచి వివరించడంతో పాటు ఆస్తినష్టం జరిగిన తీరును కూడా కేంద్ర బృందానికి సవివరంగా తెలిపారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన తెలంగాణకు ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం కింద నిధులు విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని సిఎం రేవంత్‌కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు సడలించాలని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న నిబంధనలు చూస్తే... తెలంగాణ రాష్ట్రం >>2

## ట్రాఫిక్ నియంత్రణ
# వలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ట్రాఫిక్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణ సర్కారు మరోకొత్త ప్రయోగాన్ని ఎంచుకుంది.సిటీ పరిధిలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ వాలింటీర్లుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిఎం కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ట్రాఫిక్ విభాగంలో పోలీసులతోపాటు హోంగార్డులు ప్రస్తుతం సిటీలో ఈవిధులు నిర్వహిస్తున్నారు. హోం గార్డుల తరహాలోనే ట్రాన్స్‌జెండర్లకు ఈ విధులు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ట్రాఫిక్ వాలింటర్లుగా శిక్షణ ఇచ్చి వారిని ట్రాఫిక్ కూడళ్లలో విధులు కేటాయించాలని సిఎం ఆదేశించారు. ఇందు కోసం ప్రతీనెల వారికి కొంత స్టైఫండ్ ఇవ్వా లని, దీని వల్ల ట్రాన్స్‌జెండర్లకు కొంతమేరకు ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు.

# గృహనిర్బంధంలో కౌశిక్ రెడ్డి

**దుండిగల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడీ గాంధీ అనుచరులతో కలిసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంపై దాడిచేసిన సందర్భంలో మేముమీఇంటికి వస్తాం అని కౌశిక్‌రెడ్డి సవాల్ చేశారు. ఈనేపథ్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి గాంధీకి ఇంటికి వెళ్లేందుకు కౌశిక్‌రెడ్డి ఉదయాన్నే శంబీపూర్‌లోని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు నివాసానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎమ్మెల్సీ ఇంటి వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి వారిని గృహ నిర్బంధం చేశారు. ఎమ్మెల్సీ ఇంటి పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడంతో బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేసి వివిధ ఠాణాలకు తరలించారు. మా ఎమ్మెల్యేగాంధీ పిలుపుమేరకు మేము వెళ్తున్నాము మమల్ని అడ్డుకోకండి అని కౌశిక్‌రెడ్డి, శంభీపూర్‌రాజులు పోలీసు అధికారులను కోరారు.

## పంచాయతులకు విడుదలైన ముసాయిదా
# ఓటర్ల జాబితా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల దిశగా మరో ముందడుగు పడింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం అన్ని పంచాయతీల వారిగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేశారు.గ్రామ పంచాయతీలు,ఎంపీడీవో కార్యాలయాలు,జిల్లా కలెక్టరేట్‌లలో ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం జరిగిందని,ఓటరు ముసాయిదా జాబితాపై 14వ తేదీ నుంచి 21 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. 26న వాటిని పరిష్కరించనున్నట్లు ఎన్నికల కమిషన్ పేర్కొన్నది. ముసాయిదా ఓటర్ల జాబితా సవరణపై ఈనెల 18వ తేదీన జిల్లా స్థాయిలో 19వ తేదీన మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సూచనలు,సలహాలు తీసుకోనున్నట్లు ప్రకటించింది.

## ఇండోర్ తరహాలో
# హైదరాబాద్



### మున్సిపల్ అధికారులు ఇండోర్‌కు వెళ్లి ప్రత్యక్షంగా అధ్యయనం చేయాలి
### రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీలను ఉపేక్షించొద్దు
### రోడ్లు,ఫుట్‌పాత్‌లు,క్లీనింగ్‌పై సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు13:** గ్రేటర్ హైదరాబాద్‌ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విభాగపు అధికారులు ఇండోర్‌కు వెళ్లి అధ్యయనం చేయాలని అన్నారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. ఏయే ఏజెన్సీలు, స్వచ్ఛంద సంస్థలు అక్కడ పనుల్లో పాలుపంచుకున్నాయో తెలుసుకొని చర్చలు జరపాలని,వీలైతే వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఇండోర్ కార్పొరేషన్ ఆదాయ వనరులెలా సమీకరిస్తుందనే వివరాలు కూడా తెలుసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధితో పాటు జిహెచ్ఎంసి పరిధిలో రోడ్లు,ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్,ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ అయిదేండ్ల కిందట కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద 811 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టారని,వాటి నిర్వహణను మాత్రం పట్టించుకోవడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ ఏడాది డిసెంబర్‌లో కాంట్రాక్టు గడువు ముగిసిపోతుందని,అందుకే రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీలను ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్లతో పాటు చెత్త సేకరణపై జీహెచ్ఎంసీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరించేలా పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. జిహెచ్ఎంసీలో నిరంతరం జరిగే పనులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా నిధుల సమీకరణకు కూడా స్పష్టమైన ప్రణాళికలు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పుడున్న బకాయిల చెల్లింపులకు అవసరమైన నిధులను తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవాలనిచెప్పారు. జిహెచ్ఎంసీ ఆస్తులనుంచి వచ్చే అద్దెలు, >>2

## నిమజ్జనం రోజున రాజకీయ
# ర్యాలీలపై నిషేధం

### 17న మూడు ప్రధాన కార్యక్రమాలు
### హైదరాబాద్‌లో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు



**హైదరాబాద్, సెప్టెంబరు13, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లో ఒకే రోజున మూడు ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతుండడంతో ఇందుకు తగినట్లుగా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేయసాగారు. మంగళవారం నాడు సామూహిక గణేష్ నిమజ్జనం వేడుకలు జరగనుండగా ఇందుకు సంబంధించి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాట్లు చేయసాగింది. కాగా అదే రోజున పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో పాటు ఆ పార్టీ అగ్ర నేతలు హాజరు కానున్నారు. మరోవైపు ఇదే సమయంలో పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం జరగ నుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు పాల్గొననున్నారు. ఇలా ఒకే రోజున మూడు ముఖ్యమైన కార్యక్రమాలకు హైదరాబాద్ వేదిక కానుండడంతో >>2

# మరో 2 'వందేభారత్'లు

### 16న ప్రారంభించనున్న ప్రధాని మోడీ




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ వినాయక నవరాత్రులకు కానుకను అందించనున్నారు. ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో రైలు కనెక్టివిటీని మరింత పెంచేందుకు తీసుకొచ్చిన వందేభారత్ రైళ్ల పరంపరలో భాగంగా మరో రెండు రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే 4 వందే భారత్ రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషనన నుంచి సేవలందిస్తుండగా... తాజాగా 5వ వందేభారత్ రైలును కూడా ప్రధానమంత్రి కేటాయించారు.ఈ రైలు సికింద్రాబాద్, >>2

# హైడ్రాను రద్దు చేయండి

### పిటిషన్ దాఖలు, హైడ్రా తీరుపై హైకోర్టు అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 13:** హైడ్రా తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వివరణ తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తారని హైడ్రాను ప్రశ్నించింది. చెరువులు,జలాశయాలు,ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడేందుకు ఏర్పాటు చేసిన హైడ్రాపై హైకోర్టు శుక్రవారంనాడు పిటీషన్ దాఖలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ 19 జూలై 2024న తీసుకొచ్చిన జీవో 99 చట్టబద్ధతను సవాల్ చేస్తూ పిటీషన్ దాఖలైంది. జిహెచ్ఎంసి యాక్ట్‌ను కాదని హైడ్రాకు ఎలా అధికారాలు ఇస్తారని అడిగారు. జిహెచ్ఎంసి యాక్ట్ ప్రకారం జిహెచ్ఎంసికి ఉన్న అధికారాలను మరొక అథారిటీకి ఇవ్వకూడదని లక్ష్మి అనే మహిళ పిటీషన్ దాఖలు చేసింది. హైడ్రా ఏర్పాటు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని అన్నారు. జీవో 99 ప్రకారం హైడ్రాకు ఆల్‌ఇండియా సర్వీసెస్ అధికారి లేదా ప్రభుత్వ కార్యదర్శి అధికారిగా ఉండాలని, కానీ హైడ్రాకు ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారి కానివ్యక్తిని నియమించా రని ఆమె తన పిటీషన్‌లో పేర్కొన్నారు. ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటీషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నా కూల్చివేశారని తెలిపారు.ఈ పిటీషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం విచారణచేపట్టారు. జీవో99పై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది

# 'రియల్' గద్దల చెరలో పెద్ద చెరువు!




మట్టి నింపడంతో చెరువు ప్రస్తుత పరిస్థితి (గూగుల్ ఫోటో)

### రెండు నిర్మాణ సంస్థల చేతిలో ప్రేమావతిపేట పెద్ద చెరువు
### ధరణిలోకి రాకుండా దాచిన రెవెన్యూ
### నిద్ర నటిస్తున్న నీటి పారుదల శాఖ
### కాగితాల్లో తప్ప కనబడని హెచ్ఎండిఎ
### అగ్రివర్సిటీ ఆవల మహాజలవనరుకు భూ సమాధి
### నిజాం కాలంనాటి పెద్దచెరువుకు గత సర్కార్ హయాంలో ఉరి

*కసాయివాడికి గొర్రెనప్పజెప్పినట్లు రియల్ ఎస్టేట్ సంస్థలకే చెరువును అప్పజెప్పి చేతులు దులుపుకుంది గత ప్రభుత్వం.. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు చెరువు పేరు చెప్పి విల్లాలు, అపార్టుమెంట్లు అమ్ముకుంటూ చివరకు ఆ చెరువునే చెరబట్టాయి రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు.. ఆతర్వాత చెరువు వివరాలు ధరణిలోనే కనిపించకుండా పోవడం, ఇరిగేషన్ శాఖ సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేయకపోవడం, శివారు చెరువులను ఆన్‌లైన్‌లో పెట్టిన హెచ్ఎండిఎ దీన్ని విస్మరించడం వంటి అతిముఖ్యమైన పనులు అధికారుల చలవతో చకచకా పూర్తయ్యాయి.. ఫలితంగా నిజాం కాలంనాటి నీటి వనరు మూడేళ్లలో తన ఉనికినే కోల్పోయి సదరు నిర్మాణ సంస్థలకు కాసులు కురిపించే కల్పవృక్షంగా మారిన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...*

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** అది దేశంలోనే ఎంతో పేరుగాంచిన రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. దాని ప్రహరీని ఆనుకొని ప్రేమావతిపేట గ్రామానికి చెందిన 81,82,83,84,85,87,88,89,90,239 సర్వేనెంబర్లను >>2



చెరువు నీటిలోని మట్టిని తొలగించి నిర్మాణాలు చేపడుతుండగా కూలిపోతున్న వైనం



శుక్రవారం న్యూఢిల్లీలో సీతారాం ఏచూరి భౌతికకాయానికి నివాళిని అర్పిస్తున్న ఏపి సిఎం చంద్రబాబు

# మరో 2 'వందేభారత్'లు

>> నాగ్‌పూర్ మధ్య పరుగులు పెట్టనుంది. అదే సమయంలో విశాఖపట్నం,దుర్గ్(ఛత్తీస్‌గఢ్) మధ్య మరో వందేభారత్ రైలు సేవలందించనుంది. ఈ రెండు రైళ్లను ఈనెల 16న ప్రధాన మంత్రి అహ్మదాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఆ రోజు ప్రధానమంత్రి దేశ వ్యాప్తంగా 10 వందేభారత్ రైళ్లను ప్రారంభిస్తారు. సామాన్యులు వందే భారత్ రైళ్లపై మక్కువ చూపుతుండటం,2024-25 ఆర్థిక సంవత్సరంలో 100శాతం కంటే ఎక్కువ అక్యుపెన్సీ ఉండటం కారణంగా... కేంద్ర ప్రభుత్వం ఈ రైళ్లతో వీలైనన్ని ప్రాంతాలను అనుసంధానించేందుకు కృషి చేస్తోంది.

సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ రైలు... నాగ్‌పూర్ నుంచి ఉదయం 5 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 1 గంటలకు బయలుదేరి రాత్రి 8.20 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుంది. 578 కిలోమీటర్ల ప్రయాణాన్ని 7 గంటల 15 నిమిషాల్లో పూర్తి చేయనుంది. ఈ రైలు కాజీపేట, రామగుండం,బల్హార్షా, చంద్రపూర్,సేవాగ్రామ్ స్టేషన్లలో ఆగనుంది. నాగ్‌పూర్ నుంచి మొదలయ్యే రైతు... సికింద్రాబాద్ చేరుకునే సందర్భంలో స్వాగతం పలకాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆహ్వాన పంపించారు. ఇందులో తెలంగాణలో రూ.32,946 కోట్లతో రైల్వే సేవల అభివృద్ధికి చేస్తున్న కృషిని ఆయన ప్రస్తావించారు. ఈ ఏడాది రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రికార్డు స్థాయిలో 5,336 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇందులో రాష్ట్రంలోని 40 స్టేషన్లను అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరిస్తున్నట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

అటు,ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గడ్‌లోని దుర్గ్ ప్రాంతానికి వెళ్లనున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాయ్‌పూర్, మహాసముంద్, ఖరియార్ రోడ్, కాంతబంజి, తిత్లాగఢ్, కేసింగా, రాయగడ,విజయనగరం మీదుగా విశాఖపట్నం చేరుకోనుంది. ఈ సర్వీస్ మూడు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా) ప్రయాణికులకు సేవలందిస్తోంది.

# 10 వేల కోట్లపైనే నష్టం

>> మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్ఎఫ్‌లో అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లల్లో ఒక్క రూపాయ కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని సిఎం పేర్కొన్నారు. ఒక కిలోమీటర్ రోడ్డు దెబ్బతింటే కేవలం ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని రేట్లకు నిర్ణయించారని, దీంతో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని,వాటిని పరిశీలించి విపత్తు సాయంఅందించాలని సిఎం అన్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో అపార నష్టం సంభవించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,320 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు. తనతో పాటు మంత్రులు,అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో భారీ ప్రాణ నష్టం తగ్గిందన్నారు. పంట పొలాల్లో బండరాళ్లు,కంకర,మట్టి మేటలు వేయటంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారని చెప్పారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెర్వులు కొట్టుకు పోవటంతో నష్టం ప్రాథమిక అంచనాలను మించిపోయిందని వివరించారు.

ఖమ్మం జిల్లా మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే అక్కడ వరద నివారణకు శాశ్వత పరిష్కారమని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా నిధుల వాటాను భరించేందుకు సిద్దంగా ఉందన్నారు. రాకాసి తండా,సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. వరదలు,ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత ఆదుకోవటం కంటే,నివారించే చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. వర్షపాతం, హీట్ వేవ్ లాంటి వాతావరణ,పర్యావరణానికి సంబంధించిన విపత్తులపై వీలైనంత ముందుగా హెచ్చరికలు జారీ చేసేలా ఏర్పాట్లపై ఎక్కువగా దృష్టి సారించాలని కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు ఆదుకునేందుకు తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న పోలీసు బెటాలియన్లను ఉపయోగించుకుంటామని సిఎం తన ఆలోచనలను కేంద్ర బృందంలో పంచుకున్నారు. ప్రతి బెటాలియన్లలో ఎంపిక చేసిన వంద మందికి ప్రత్యేక శిక్షణను అందిస్తామని అన్నారు. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ,నైపుణ్యం నేర్పేందుకు ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నామని అన్నారు.

మేడారం,అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన సంఘటన సమావేశంలో చర్చకు వచ్చింది. అటవీ ప్రాంతంలో జరిగినందున ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, మైదాన ప్రాంతంలో జరిగితే భారీ ప్రమాదం వాటిల్లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటి వరకు ఇలాంటి సంఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం అభిప్రాయపడింది. అందుకే కేంద్ర బృందం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి కోరారు. అలాంటి సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేందుకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం కార్యాచరణ ప్రణాళిక ఉండాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

**ముందుగా రాష్ట్ర రెవెన్యూమంత్రితో కేంద్ర బృందం భేటీ**

కేంద్ర బృందం అంతకు ముందు తెలంగాణలో వర్షాలు,వరదలతో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలిసింది. సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు రెవెన్యూ అధికారులతో చర్చించిన కేంద్ర బృందానికి రాష్ట్రంలో జరిగిన ఆస్తినష్టం, పంట నష్టం గురించి తెలియజేశారు. ఏయే ప్రాంతాల్లో వర్షాలు,వరదలకు తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందో వివరించారు. మానవీయ కోణంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలని మంత్రి పొంగులేటి కేంద్రబృందానికి విజ్ఞప్తి చేశారు.



మొగలి ఘాట్‌లో ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఇనుప కమ్మీల లోడ్ లారీ

# రెండు లారీలు, బస్సు ఢీ

## చిత్తూరు జిల్లాలో దుర్ఘటన, ఏడుగురి మృతి,

**చిత్తూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా లో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చిత్తూరు-బెంగళూరు జాతీయ రహదారిలో బంగారుపాళ్యం మండలం మొగలి ఘాట్ రోడ్డులో రెండు లారీలు, ఒక బస్సు ఢీకొ నడంతో 7మంది దుర్మరణం చెందారు. మరో ఏడుమంది పరిస్థితి విషమంగా వుండటంతో వారిని చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసు పత్రులకు తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ ఘటనలో మరో 33మందికి గాయాలు అయ్యాయి. వీరిని సైతం చికిత్స నిమిత్తం చిత్తూరు, పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. బెంగళూరు నుండి చిత్తూరు వైపుకు భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో వస్తున్న లారీ అదుపు తప్పి తిరుపతి నుండి బెంగళూరు వైపుకు ప్రయాణీకులతో వెళ్తున్న అర్టీసీ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. భారీ ఇనుప కమ్మీల లోడ్డుతో లారీ అర్టీసీ బస్సును ఢీకొనడంతో అర్టీసీ బస్సు తన వెనుకవైపు గ్రానైట్‌లోడ్డుతో వస్తున్న మరో లారీని ఢీకొంది. ఒకేసారి రెండు లారీలు, ఒక అర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడ ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. ఇనుప కమ్మీల లారీ లోడ్డు ఆర్టీసీ బస్సుపై దూసుకు వెళ్ళడంతో అర్టీసీ బస్సులో ప్రయాణీస్తున్న కొంతమంది ప్రయాణీకులు రోడ్డుపై పడ్డారు. రోడ్డుపై పడ్డ ప్రయాణీకులపై లారీలో వున్న ఇనుప కమ్మీలు ప్రయాణీకులపై పడటంతో ఇనుప కమ్మీల మధ్య కొంతమంది ప్రయాణీకులు చిక్కుకొని నలిగి మృతిచెందారు.

# కేజ్రీవాల్‌కు బెయిలు

>> జసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతి వ్యక్తికి బెయిల్ అనేది నిబంధన జైలుమినహాయింపుగా ఉండాలనిమరోసారి వెల్లడించింది. సిబిఐ పంజరంలోచిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యలుచేసింది. మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్‌కేసులో ఈ ఏడాది మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా జైలునుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్‌రెండవ తేదీ మళ్లీ లొంగిపోయారు. కాగా ఈకేసులో జూన్ 20న రౌస్‌అవెన్యూకోర్టు ఢిల్లీ సిఎంకు సాధారణ బెయిల్ మంజూరుచేసింది. కానీ దీనిపై ఇడి అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటిరోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈడీకేసులో రౌస్ అవెన్యూకోర్టునుంచి బెయిల్ వచ్చిన వెంటనే సిబిఐ ఆయనను అరెస్టుచేసింది. దీనితో ఈడీ కేసులో ఊరట లభించిప్పటికీ ఆయన సిబిఐ జ్యుడిషియల్‌కస్టడీలోభాగంగా తీహార్‌జైలులో ఉండాల్సి వచ్చింది.

**నాకు నైతికస్థైర్యం 100 రెట్లుపెరిగింది: కేజ్రీవాల్**

తీహార్‌జైలునుంచి విడుదలయినవెంటనే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మాట్లాడుతూ తనలో నైతికస్థైర్యం వందరెట్లు పెరిగిందని అన్నారు. భగవంతుడు చూపిన మార్గంలోనే నడుస్తూ దేశసేవచేస్తూనే ఉంటానని, దేశాన్ని విభజించేందుకుప్రయత్నించే శక్తులపై పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

# ఇండోర్ తరహాలో హైదరాబాద్

>>అడ్వర్టయిజ్మెంట్లు,హోర్డింగ్‌ల ద్వారా వచ్చే ఆదాయం వస్తుందా లేదా కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో సేకరించే స్థలాల్లో ఉన్న నివాసితులకు పునరావాసం కల్పించారని స్పష్టం చేశారు. పునరావాస కాలనీలు,ఎక్కడెక్కడ ఉన్నాయి.అక్కడ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా... లేదా అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సిఎం ఆదేశించారు. చెర్లపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరిస్తున్నందున,పరిసర ప్రాంతాల నుంచి స్టేషన్‌కు చేరుకునే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు.

సిఎం వద్ద సమీక్ష సందర్భంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్,సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్,జిహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలీ ,సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజకీయ ర్యాలీలపై నిషేధం

>> పోలీసులు ముందు జాగ్రత్తగా భారీ బందోబస్తు చేబట్టడంతో పాటు ఆ రోజున జంట నగరాలలో ఎ లాంటి రాజకీయ ర్యాలీలకు అనుమతించబోమని ముందుగానే ప్రకటించారు.

పోలీసులకు సెప్టెంబరు 17 టెన్షన్ పట్టుకుంది. ఒకే రోజున మూడు పెద్ద కార్యక్రమాలు జరగనుండడంతో అన్నింటికి తగినవిధంగా భద్రతా ఏర్పాట్లు చేయడంపై పోలీసులు ముందుగానే రెడీఅవుతున్నారు. మూడు కార్యక్రమా లలో ముఖ్యమైనది సామూహిక గణేష్ నిమజ్జనం. ఈ నిమజ్జనం రెండు రోజుల పాటు సాగే అవకాశం వుంది. ఇంతకు ముందు కూడా ఇలాగే జరిగింది. గణేష్ నిమజ్జనం రెండు రోజుల పాటు జరిగే వీలుండడంతో అందుకు తగినట్లుగా పోలీసులు ఏర్పాట్లు చేయసాగారు. ఇందుకోసం 20 వేల మంది వరకు పోలీసులనురంగంలో దించనున్నారు. వీరిలో ఇప్పటికే అనేక మంది నగరంలోని ఆయా ప్రాంతాలకు చేరుకోగా మిగతా సిబ్బంది ఒకటి రెండు రోజుల్లో తమకు కేటాయించిన ప్రాంతాలకు చేరుకోనున్నారు. గణేష్ నిమజ్జనంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులతో పాటు పలుచోట్ల ఆ సంస్థ ఏర్పాటు చేసిన వేదికలకు బిజెపి నాయకులతో పాటు రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరు కానుండడంతో ఇందుకు తగినట్లుగా భద్రత చేబట్టారు. గణేష్ నిమజ్జనం రోజునే ముస్లింలకు పవిత్రమైన మిలాద్ వున్నబి వేడుకలు వున్నా పోలీసుల వినతి మేరకు మత పెద్దలు ఈ వేడుకలను 19వ తేదీన జరుపుకునేందుకు అంగీక రించారు. మిలాద్ వున్నబి వేడుకలు రెండు రోజుల తరువాత జరగనుండడంతో పోలీసులకు పెద్ద ఊరటగా చెప్పాలి. దీని తరువాత 17వ తేదీన పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం జరగనుంది. కేంద్రంలోని బిజెపి సర్కారు కొన్నేళ్లుగా ఈ కా ర్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుండడం తెలిసిందే.

## గణేష్ నిమజ్జనం నేపథ్యంలో 17న ప్రభుత్వ సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు13:** గణేష్ నిమజ్జనం రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈనెల 17న గణేష్ విగ్రహాల నిమజ్జన ఉన్న నేపథ్యంలో ఆ రోజు ప్రభుత్వం ప్రకటించింది. జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఈ సెలవు వర్తించనుంది. దానికి బదులుగా నవంబర్ 9న సెకండ్ సాటర్‌డే రోజున ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తాయి, ఉద్యోగులు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.

# పెద్ద చెరువు!

>> కలుపుకొని మొత్తం 98.450 ఎకరాల్లో పెద్దచెరువు విస్తరించిఉంది. మూడువైపులా ప్రకృతి సోయగాలతో జనావాసాలకు దూరంగా ఓమూలన ఈ జలవనరు ఉండడంతో మూలగుండు చెరువు అనికూడా దీనికి మరోపేరు ప్రచారంలో ఉంది. ఈ చెరువుకు శంషాబాద్‌నుంచి నగరానికి వచ్చే ప్రధాన రహదారికి మధ్య కొంత పట్టాభూమి ఉంది. ఈ భూమిలోనే రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలు కలిసి తమ జాయింట్‌వెంచర్‌గా విల్లాలు, హైరైజ్ అపార్టుమెంట్ల నిర్మాణం చేపడుతున్నాయి. ఇక్కడిదాకా విషయం సరిగానే ఉందికాని ఇక్కడే అసలు కథ మొదలైంది.

**అసలు భాగోతం ఇక్కడే ఆరంభం..**

కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఉన్న అతిపెద్ద జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పట్టాభూమికి పక్కనే నగర శివార్లలో ఎక్కడాలేని ప్రకృతి సోయగాల మధ్య ఈ పెద్ద చెరువు ఉంటుంది. చెరువుకు ఉత్తరం వైపు పచ్చని చెట్లమధ్య విశ్వవిద్యాలయం ఉండగా పడమర,దక్షిణంవైపు వందలాది ఎకరాల్లో పచ్చని కొండల అటవీప్రాంతం ఉండడంతో చూసేవారికి ఆచెరువు ప్రముఖ పార్యాటక ప్రాంతంగా కనిపిస్తుంది. ఇది గమనించిన సదరు రియల్ ఎస్టేట్ సంస్థల యజమానులు ఇక్కడ వెంచర్ వేస్తే నగరంలోనే నెంబర్‌వన్ ప్రాజెక్టు అవుతుందని భావించారు. తమపథకంలో భాగంగా గత ప్రభుత్వ పెద్దలను సంప్రదించిందే ఆలస్యం దత్తత పేరిట ఈఅమూల్యమైన జలవనరును వారికి ధారాదత్తం చేసింది. ఆతర్వాత చెరువు వివరాలు ధరణిలోనే కనిపించకుండా పోగా ఇరిగేషన్ శాఖ కూడా సర్వేచేసి హద్దులు ఏర్పాటుచేయలేదు. 2014,15 సంవత్సరాల్లోనే శివారు చెరువులను ఆన్‌లైన్‌లో పెట్టిన హెచ్ఎండిఎ ఈచెరువును మాత్రం పట్టించుకోలేదు. అనంతరం దర్జాగా సదరు రియల్ ఎస్టేట్‌సంస్థల జాయింట్‌వెంచర్ తెరపైకి రాగా హైరైజ్ అపార్టుమెంట్ల సెల్లార్లు, విల్లాల పునాదులకోసం తవ్విన మట్టి చెరువు నోట్లో పడింది. లక్షలాది క్యూబిక్‌మీటర్ల మట్టి నీటిపైకే చేరడంతో వంద ఏండ్ల పైగా చరిత్ర ఉన్న చెరువు ఉనికే ప్రశ్నార్థకమైంది.

**అందరూ కలిసి అంతం చేస్తున్నారు..**

ప్రేమావతిపేట పెద్దచెరువును అందరూ కలిసి అంతం చేస్తున్నారని ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి వార్త దినపత్రిక ప్రతినిధితో తెలిపారు. ఈచెరువుకు ఇప్పటివరకు అధికారులెవరు సర్వే నిర్వహించలేదని, వెంటనే సర్వేచేసి ఎఫ్‌టిఎల్ హద్దులను నిర్ణయించాల్సిందిగా గతంలోనే తాను అధికారులకు మొరపెట్టుకున్నాని తెలిపారు. రెండు ప్రఖ్యాతిచెందిన రియల్ ఎస్టేట్ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో తమ పలుకుబడిని ఉపయోగించి చెరువును దత్తతు తీసుకున్నాయన్నారు. చెరువు సుందరీకరణ ముసుగులో సదరు సంస్థలు చెరువును పూడ్చేసి నీటికి అడ్డంగా పెద్ద కట్టను ఏర్పాటు చేసుకొని దానికి అందమైన ఇనుప రెయిలింగ్‌ను సైతం ఏర్పాటు చేసుకుందన్నారు.

**నీటిపారుదల శాఖ చూపించేదే నిజం: డిప్యుటీ కలెక్టర్**

తాను రెండు రోజుల క్రితమే ప్రేమావతిపేట పెద్ద చెరువును సందర్శించానని, ఇరిగేషన్ అధికారులు చూపిస్తున్న కోఆర్డినేషన్ పాయింట్ల ప్రకారం పెద్ద చెరువు కబ్జా కాలేదని తాను గుర్తించానన్నారు. కాగా మూడేళ్ల క్రితం నమోదైన గూగుల్ చిత్రాల ప్రకారం చెరువు నిండుకుండలా ఉండేదని అప్పుడు నీరు ఉన్నచోటే ప్రస్తుతం పెద్ద ఎత్తున మట్టి నింపారని తెలుపగా ఆవిషయం తనకు తెలియదని ప్రస్తుతం నీటిపారుదల శాఖ తయారు చేసిన ఎఫ్‌టిఎల్ స్కెచ్ ప్రకారమే చెరువు ఉందన్నారు.

**గతంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ అవ్వలేదు: ఇరిగేషన్ ఎఇఇ**

పెద్ద చెరువును తమ శాఖ అధికారులు 2017వ సంవత్సరం కంటే ముందే సర్వేచేసి హద్దులు నిర్ణయించారని, అయితే అప్పట్లో హెచ్ఎండిఎ వెబ్‌సైట్‌లోకి ఈచెరువు మ్యాప్ అప్‌లోడ్ అవ్వలేదని ఇరిగేషన్‌శాఖ రాజేంద్రనగర్ ఎఇఇ విశ్వం వివరణ ఇచ్చారు. ఇటీవల కోర్టు ఆదేశాల మేరకు తిరిగి అప్‌లోడ్ చేయాల్సిందిగా హెచ్ఎండిఎకు మరోమారు పంపించామన్నారు. ఇరిగేషన్ శాఖ ఇచ్చిన మ్యాప్ ప్రకారం జిపిఎస్‌ద్వారా చెరువు విస్తీర్ణం సరిచూడగా దాదాపు 20 ఎకరాల మేరా తగ్గినట్లుగా తెలుస్తుందని ప్రశ్నించగా తమ సర్వే ప్రకారం సరిగ్గానే ఉందన్నారు. సర్వేచేసిన సమయంలో ఎఫ్‌టిఎల్ దిమ్మెలు ఎందుకు అమర్చలేదనగా ఎఫ్‌టిఎల్ ప్రకారం ప్రస్తుతమున్న సిమెంట్ బండ్, రెయిలింగ్ తామే ఏర్పాటు చేశామని చెప్పారు. అయితే ఈచెరువును దత్తతు తీసుకున్న రియల్ ఎస్టేట్ సంస్థలే బ్యూటిఫికేషన్ పేరిట ఇష్టానుసారంగా ఎఫ్‌టిఎల్‌లో తమకు అనుకూలంగా అందమైన బండ్ ఏర్పాటుచేసుకున్నారని స్థానికులంటున్నారు. ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా బండ్ ఏర్పాటుచేసి దాన్ని కాంక్రీట్‌మయం చేసింది ఎవరనితేలాల్సి వుంది. గూగుల్ చిత్రాల ప్రకారం నిండుచెరువులోనే మట్టి పోసినట్లుగా కనిపిస్తున్నా అక్కడవరకు అధికారులు ఎఫ్‌టిఎల్‌ను ఎందుకు నిర్ధారించలేదు అన్నది మరో ప్రశ్న. ఈవిషయమై హైడ్రా అధికారులు దృష్టిసారిస్తేనే నిజానిజాలు తేలే అవకాశముంది.

## వారం - వర్జ్యం

తేది : 14-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ఏకాదశి రా.8.41
ఉత్తరాషాఢ రా.8.32
వర్జ్యం : తె.5.14-6.46, రా.12.14-1.44
దు.ఉ.6.03-7.40
శుభసమయం : ఉ7.40-8.25,
సా.4.40-5.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** బంధువుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ఆస్తివివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** వృత్తి-వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలుకొనుగోలు చేస్తారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** ఆరోగ్య సమస్యలు ఎదురైచికాకులు పెడతాయి. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**తుల :** పాత మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుంటారు. బంధువులను కలుస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంతానం నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:** కళా, రాజకీయ రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. సంఘంలో ఆదరణ పొందుతారు.

**మీనం :**సంతానం నుండి ధనలాభం పొందుతారు. పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 050083
2nd Prize Rs.7000/- 70539
3rd Prize Rs.3500/-
06125 10685 16045 44771 50882
58107 59940 67309 86240 93548
4th Prize Rs.200/-
2148 3081 3624 4143 4629
6242 7771 8576 8582 8909
5th Prize Rs.100/-
0354 0504 0934 4083 4089
4987 7664 7876 8993 9037
6th Prize Rs.50/-
0082 1843 3838 5119 7034 8563
0118 1924 4037 5492 7112 8602
0160 2071 4173 5502 7142 8736
0202 2077 4298 5563 7175 8912
0240 2211 4338 5582 7178 8920
0335 2419 4345 5827 7231 8949
0367 2435 4366 5901 7330 8969
0394 2531 4394 5947 7344 9338
0461 2568 4405 6021 7430 9440
0586 2633 4472 6182 7847 9452
0632 2733 4645 6273 7943 9599
0695 3007 4749 6462 7970 9718
0947 3153 4765 6513 8059 9721
1091 3236 4808 6554 8213 9893
1387 3428 4856 6561 8311 9996
1593 3577 4939 6750 8312
1623 3635 5010 6779 8398

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 343294
2nd Prize Rs.7000/- 84878
3rd Prize Rs.3500/-
17289 21298 30745 32837 42490
47134 50037 52645 55825 75589
4th Prize Rs.200/-
0225 0671 1063 2314 3711
5942 6007 7078 7442 8822
5th Prize Rs.100/-
3250 3730 5116 5367 6506
7326 7545 7792 8252 9476
6th Prize Rs.50/-
0163 1885 3228 4940 7234 8851
0217 1895 3369 5111 7416 9000
0366 1951 3371 5362 7492 9041
0384 2129 3593 5366 7502 9048
0503 2133 3617 5583 7876 9095
0604 2177 3698 5592 7950 9150
0848 2366 3795 5789 8000 9259
0888 2408 3856 6070 8001 9311
0918 2472 3946 6080 8048 9348
1005 2654 4095 6084 8053 9400
1102 2736 4223 6367 8089 9572
1271 2749 4251 6428 8148 9750
1294 2838 4314 6445 8206 9826
1524 2955 4403 6588 8307 9893
1703 3100 4550 6706 8338 9991
1839 3155 4777 6910 8397
1846 3196 4903 6962 8722

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 278002
2nd Prize Rs.7000/- 60077
3rd Prize Rs.3500/-
13988 16560 20483 62328 66603
76391 85354 87642 90854 92856
4th Prize Rs.200/-
1741 2110 2540 3103 3365
3571 3989 5012 6826 9466
5th Prize Rs.100/-
0175 1234 1255 2249 2313
4350 4832 7230 8774 9856
6th Prize Rs.50/-
0055 2024 3387 5221 6750 8494
0212 2216 3752 5365 6812 8628
0242 2233 3998 5392 6961 8682
0263 2314 4097 5518 7026 9133
0317 2404 4147 5581 7034 9155
0514 2426 4304 5878 7110 9294
0714 2476 4325 6047 7275 9422
0905 2477 4326 6138 7296 9549
0984 2541 4391 6158 7398 9586
1016 2560 4515 6169 7425 9688
1031 2649 4518 6258 7702 9708
1051 2894 4595 6322 7817 9923
1130 2936 4670 6375 7935 9928
1386 2960 4680 6501 8013 9949
1399 3028 4774 6547 8075 9998
1405 3196 5115 6565 8353
1705 3299 5204 6644 8447

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 324548
2nd Prize Rs.7000/- 59410
3rd Prize Rs.3500/-
01065 02016 15675 28606 34740
36220 48078 53222 64563 71718
4th Prize Rs.200/-
0176 1449 4512 6557 6684
7393 7575 7665 8099 9357
5th Prize Rs.100/-
2250 3004 3763 4727 5074
6874 7398 8217 8873 9821
6th Prize Rs.50/-
0250 2700 3580 5084 6878 8666
0474 2739 3677 5175 6900 8719
0497 2892 3695 5251 6948 8755
0594 2919 3712 5450 7005 8772
1031 2984 4042 5481 7063 8815
1094 3136 4145 5517 7294 8818
1118 3179 4199 5634 7676 8879
1279 3281 4266 5987 7702 8967
1568 3290 4619 6076 7754 9021
1593 3291 4705 6447 7843 9241
1762 3302 4722 6513 7952 9246
1836 3323 4819 6567 8069 9290
1870 3368 4873 6571 8162 9332
1888 3442 4889 6784 8169 9732
2400 3451 4972 6811 8226 9738
2531 3516 4978 6816 8312
2633 3555 4991 6849 8659

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 797413
2nd Prize Rs.7000/- 09114
3rd Prize Rs.3500/-
21977 26823 31673 34656 48920
54805 70362 76121 87375 96647
4th Prize Rs.200/-
1081 1148 4499 7073 7580
8625 9121 9311 9679 9871
5th Prize Rs.100/-
0821 2642 3182 3216 3815
4436 4988 8227 9028 9885
6th Prize Rs.50/-
0223 2596 4344 5453 7288 8829
0343 2747 4347 5461 7330 8838
0624 2760 4444 5583 7383 8914
0650 2883 4463 5942 7415 8950
0681 2891 4477 6037 7437 8978
0848 2979 4554 6083 7592 9015
1163 2986 4591 6127 7636 9093
1300 3081 4625 6211 7843 9158
1477 3414 4737 6308 7892 9213
1559 3454 4754 6327 8043 9228
1577 3543 4792 6368 8050 9239
1625 3544 4827 6455 8114 9691
1792 3745 4890 6735 8175 9761
2143 3835 5132 6884 8195 9840
2367 3927 5173 7110 8540 9957
2437 4126 5364 7135 8678
2474 4276 5375 7163 8824

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 472207
2nd Prize Rs.7000/- 06293
3rd Prize Rs.3500/-
10652 36859 42853 44540 55745
60474 64379 69636 84635 97281
4th Prize Rs.200/-
2121 2231 3596 4476 4597
4759 4804 5553 6396 6397
5th Prize Rs.100/-
0086 0458 0601 0717 3312
7772 8299 8456 9398 9867
6th Prize Rs.50/-
0034 1557 2649 4833 6608 8074
0156 1602 2656 4846 6617 8149
0252 1634 2874 4861 6747 8500
0351 1728 2884 4941 6756 8570
0378 2125 3114 5007 6801 8571
0411 2130 3287 5026 6893 8776
0476 2137 3458 5249 6952 8792
0553 2145 3623 5620 6965 8982
0570 2210 3815 5639 7000 9042
0691 2219 3874 5640 7010 9242
0727 2228 3960 5747 7331 9538
0771 2269 3987 5875 7514 9658
1139 2276 4018 6068 7601 9723
1145 2297 4156 6088 7747 9814
1192 2414 4427 6113 7765 9839
1271 2538 4520 6238 7843
1555 2621 4529 6394 7871

THE GOVERNMENT OF BODOLAND
Results of 13/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 689635
2nd Prize Rs.7000/- 24718
3rd Prize Rs.3500/-
03057 26305 31762 35066 49169
56550 60248 61045 61561 97163
4th Prize Rs.200/-
0732 1081 1196 2610 2923
2949 5138 9229 9586 9861
5th Prize Rs.100/-
1477 2766 2881 4197 6872
8290 8560 8803 9086 9769
6th Prize Rs.50/-
0184 1847 3372 5004 6312 8303
0237 1862 3379 5060 6356 8308
0318 1878 3440 5204 6459 8390
0437 1965 3562 5228 6532 8580
0748 2025 3677 5248 6635 8776
0765 2068 3710 5261 6968 9017
0815 2163 3730 5295 7115 9059
1023 2354 3795 5331 7251 9085
1040 2356 3873 5527 7297 9152
1105 2363 3944 5556 7307 9209
1120 2447 3957 5568 7313 9273
1281 2527 4035 5716 7345 9401
1376 2629 4159 5772 7548 9414
1425 2721 4658 5788 7568 9533
1576 2850 4879 5830 8034 9654
1759 3082 4941 5910 8151
1780 3102 4994 6044 8265

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 572177
2nd Prize Rs.7000/- 65246
3rd Prize Rs.3500/-
26802 27924 38926 55996 65608
73503 76903 78597 87352 98504
4th Prize Rs.200/-
0105 1369 2363 3392 4147
5348 5371 6099 6230 7921
5th Prize Rs.100/-
0301 0555 2675 2679 3067
3362 3716 6208 7762 7766
6th Prize Rs.50/-
0075 2051 3753 5571 7258 8820
0493 2093 3763 5603 7391 8860
0521 2156 3786 5620 7401 8922
0580 2203 3787 5770 7439 9141
0672 2293 4079 5855 7518 9225
0944 2712 4246 5906 7563 9307
1023 2807 4273 6041 7586 9324
1083 2898 4295 6207 7643 9437
1135 2915 4456 6299 7764 9618
1151 2974 4504 6398 7916 9634
1258 3038 4652 6711 7918 9638
1333 3348 4789 6818 8408 9703
1373 3353 4966 6876 8431 9948
1403 3395 5074 6891 8438 9959
1587 3416 5140 7036 8487 9967
1639 3537 5161 7186 8513
1673 3738 5521 7203 8815

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 579853
2nd Prize Rs.7000/- 52920
3rd Prize Rs.3500/-
00981 13229 36555 40446 54162
56403 80258 85902 86093 98534
4th Prize Rs.200/-
1140 1998 3466 6163 6647
6870 7180 8267 9280 9754
5th Prize Rs.100/-
0230 4851 6510 6707 7425
7545 7593 7894 8021 9910
6th Prize Rs.50/-
0001 1118 3171 5211 6376 8429
0010 1273 3313 5250 6395 8496
0084 1318 3358 5267 6411 8576
0113 1339 3533 5300 6612 9011
0178 1371 3563 5428 6752 9057
0310 1561 3620 5584 6843 9176
0352 1621 3711 5731 6865 9320
0375 1883 3876 5778 6954 9415
0485 2161 4304 5859 7205 9434
0761 2311 4311 5867 7244 9446
0768 2642 4503 5909 7302 9473
0783 2707 4660 5911 7771 9514
0872 2722 4707 5916 7869 9755
0929 2728 4716 6078 7970 9791
0940 2783 5078 6219 8287 9946
1060 3051 5147 6256 8318
1101 3086 5164 6287 8409

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 246699
2nd Prize Rs.7000/- 11181
3rd Prize Rs.3500/-
07380 15402 35554 39302 39375
46093 53308 62462 74722 89185
4th Prize Rs.200/-
0223 1882 2925 3030 3716
4258 5312 6809 9456 9897
5th Prize Rs.100/-
0107 0823 3130 3590 3815
3969 5237 6797 7057 8410
6th Prize Rs.50/-
0269 2275 4365 5461 6815 8517
0640 2357 4555 5496 6843 8528
0674 2383 4580 5693 6935 8534
0761 2428 4582 5721 6999 8555
0780 2562 4610 5856 7124 8657
0797 2744 4638 5963 7699 8888
0959 2771 4649 5981 7758 8915
1000 2815 4676 6024 7789 9183
1369 3176 4719 6146 7931 9210
1402 3516 4739 6201 7935 9228
1569 3530 4752 6251 7980 9357
1699 3577 4762 6283 8172 9392
1741 3753 4895 6382 8245 9656
1840 3812 4982 6456 8247 9928
2198 3947 5020 6646 8266 9952
2202 3948 5023 6735 8346
2238 4359 5214 6779 8412

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 971703
2nd Prize Rs.7000/- 93841
3rd Prize Rs.3500/-
14250 14581 25559 36514 47698
58536 69233 69827 71175 82521
4th Prize Rs.200/-
0943 1200 2027 2083 2471
4461 5037 6334 8908 9978
5th Prize Rs.100/-
0438 2216 4587 5190 5199
5269 5361 5452 6687 7730
6th Prize Rs.50/-
0005 1108 2504 3915 5730 8783
0150 1195 2597 3928 6172 8875
0160 1206 2862 3943 6213 8894
0314 1418 2949 3965 6225 8989
0373 1456 3023 4037 6724 9030
0430 1607 3074 4039 7224 9152
0460 1623 3090 4277 7260 9264
0511 1672 3110 4374 7432 9288
0523 1685 3245 4384 7564 9304
0524 1912 3453 4846 7684 9386
0659 1959 3457 4949 7982 9496
0844 1976 3609 5099 7989 9747
0851 2001 3637 5169 8072 9873
0911 2158 3652 5314 8153 9880
0970 2210 3691 5461 8246 9964
1022 2319 3811 5489 8473
1053 2320 3843 5617 8586

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 513189
2nd Prize Rs.7000/- 46872
3rd Prize Rs.3500/-
13816 24923 35654 46319 57373
68304 79276 81251 92213 92527
4th Prize Rs.200/-
4575 4577 4908 5242 5523
6575 7152 7199 7518 8251
5th Prize Rs.100/-
2873 4386 4490 4569 5183
5426 6880 8155 8446 9380
6th Prize Rs.50/-
0086 2682 4072 5969 7566 8760
0225 2771 4076 5970 7701 8819
0278 2932 4206 5979 7794 8891
1026 2953 4209 6045 7833 8976
1276 2968 4596 6184 7920 9001
1314 2981 4705 6323 7932 9206
1397 3085 4753 6360 7981 9312
1586 3088 4865 6387 7999 9364
1704 3355 5029 6452 8070 9368
1710 3448 5235 6625 8097 9597
1775 3621 5462 6743 8197 9706
1930 3794 5491 6841 8345 9759
2011 3818 5622 7114 8567 9783
2046 3835 5660 7240 8584 9872
2237 3929 5782 7269 8618 9942
2251 3941 5810 7432 8688
2532 3974 5850 7457 8744

# మీరు విసిరే రాళ్లే.. మా సర్కారుకు పునాదిరాళ్లు

## రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి

## పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు మొట్టికాయలు వేసింది

## గాంధీ వెంట సిఎం ఉన్నట్లు బట్టబయలైంది : హరీశ్‌రావు

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** అధికార కాంగ్రెస్ పార్టీ మాపై విసిరే రాళ్లే... మరోమారు ఏర్పాటు కాబోయే మా బిఆర్ఎస్ సర్కారుకు పునాది రాళ్లు అవుతాయని మాజీమంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గాంధీ-కౌశిక్‌రెడ్డిల మాటల యుద్ధం, అరెస్టులు, రాళ్ల దాడులు, బిఆర్ఎస్ నేతల హౌస్ అరెస్టులపై కోకాపేట్‌లో హరీశ్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డిపై విరుచుపడ్డారు. సిఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచి తన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు డైవర్ట్ రాజకీయాలకు తెరలేపుతారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు మొట్టికాయలు వేయడంతో అరికెపుడి గాంధీ ఎపిసోడ్‌ను రక్తి కటించారన్నారు. గాంధీ-కౌశిక్‌రెడ్డిల ఎపిసోడ్ ఇంత రచ్చ రచ్చ కావడానికి పూర్తిగా సీఎం రేవంత్‌రెడ్డియే కారణమన్నారు. గాంధీ వెనుకాల సిఎం ఉండే ఈ రాద్ధాంతంను నడుపుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని, హైద రాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా సర్కారు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. డిజిపి చాలా అత్యున్నతమైన పోస్టు అని, మీరు విచక్షణతో, న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఓ నాయకుడి మెప్పు కోసం గుడ్డిగా వ్యవహరిస్తే చెడ్డపేరు వస్తుందన్నారు. గతంలో నేటి సీఎం పోలీసులను దుర్భాషలాడారని, బీహార్ పోలీసులంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడారన్నారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా చర్యలు తీసుకోండని తెలిపారు. అయ్యా రాహుల్ గాంధీగారు అమెరికాలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం, ధర్మం, న్యాయమని లెక్చర్లు ఇస్తున్నారని, మీ పార్టీ ఏలుబడిలో ఉన్న తెలంగాణలో నిస్సిగ్గుగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని హితవు పలికారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, పిఎసి చైర్మన్ నియామకం ఇవన్నీ రాజ్యాంగ ఉల్లంఘనల నుంచి దృష్టి మరల్చేందుకు లా అండ్ ఆర్డర్ సమస్యగా ఇద్దరి వ్యక్తుల మధ్య గొడవలను తెరపైకి తీసుకు వచ్చారన్నారు. ఆరు హామీల అమలుపై, రుణమాఫీ గురించి మాట్లాడితే హైడ్రా డ్రామాకు తెర తీశారని, ఖమ్మంలో వరద బాధితులను ఆదుకోవాలంటే మాపై రాళ్లదాడి చేయించారని, హైకోర్టు పార్టీ ఫిరాయింపుపై మొట్టికాయలు వేస్తే పిఎసి చైర్మన్ నియమించి, రైతు భరోసా ఎప్పుడిస్తావంటే కాళేశ్వరం లీకేజీ అంటూ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాని తెలిపారు. సీఎం ఎన్ని డ్రామాలాడినా ప్రజలు మీ సర్కారుకు సమాధి కట్టడం తథ్యమన్నారు. మాకు పోరాటాలు, కొట్లాటలు, ఉద్యమాలు కొత్తకాదని, 14.ఏళ్ల పాటు రాష్ట్ర ఏర్పాటు కోసం లాఠీదెబ్బలు తిన్నామని, జైళ్లకు వెళ్లామన్నారు. ప్రజల కోసం ఎన్ని కష్టాలు పడేందుకైనా మేము సిద్ధమేనని తెలిపారు. మీ అణిచివేతకు మేము వెనక్కి తగ్గబోమన్నారు. పదేళ్ళ మా బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రబాగంలో నిలిపామన్నారు. 16.వ,ఆర్థిక సంఘం ముందు ప్రభుత్వం కంటే బలంగా మేమే వాదించామన్నారు. నాడు యూటూబ్ ఛానళ్లు సూపర్ అంటూ పొగిడి సీఎం అయిన తరువాత అవే యూటూబ్ ఛానళ్లను నేడు రేవంత్‌రెడ్డి అక్కసు వెల్లగక్కుతున్నారన్నారు. ఎంత రెచ్చగొడుతున్నా ఇప్పటికి మేమింకా సంయమనంగా ఉంటున్నాయమని, రాష్ట్ర ప్రయోజనాల కోసమే, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే ఇలా వ్యవహరిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏనాడు ఉద్యమకారులతో కలిసి పోరాడలేదని, తెలంగాణనే వద్దన్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. పీఏసి నియామకం విషయంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని, ఎన్నికల ప్రక్రియ ద్వారా పిఎసి ఎంపిక జరిగిందని సీఎం రేవంత్ చిట్‌చాట్‌లో చెప్పాడని పత్రికల్లో వచ్చిందన్నారు. ఎలక్షన్ ద్వారా పిఎసి చైర్మన్ ఎంపిక జరుగలేదని, సెలక్షన్ ద్వారా జరిగిందన్నారు. పోలీసుల తోపులాటలో నా చేయికి దెబ్బ తగలిందని, ఆసుపత్రికి వెళితే ఎమ్మార్ఐ స్కానింగ్ తీసి కండరాలకు దెబ్బ తగలిందని, 15.రోజుల పాటు ఫిజియో థెరపీ చేయాలని, రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించారని హరీష్‌రావ్ వివరించారు. కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వచ్చారని గాంధీ అనడంతోనే కౌశిక్‌రెడ్డి ఆంధ్రాప్రాంతం నుంచి మీరు రాలేదా? అని ప్రశ్నించారని, ఇది గాంధీ ఒక్కరినే ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలన్నారు. మా బిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేసి రాక్షసానందంను పొందుతున్నారని ఆరోపించారు.



శుక్రవారం కోకాపేట్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు



# మాజీ బిసి కమిషన్‌తో కొత్త బిసి కమిషన్ భేటీ

## కుల గణన.. రిజర్వేషన్లపై సంప్రదింపులు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా నియమితులైన బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు.. పూర్వపు బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులతో శుక్రవారం భేటీ అయ్యారు. సమావేశంలో బీసీ కుల గణన మరియు రిజర్వేషన్ల విషయాలపై సంప్రదింపులు జరిపారు. కొత్త కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి ఉండగా.. పూర్వపు కమిషన్ ఛైర్మన్‌లు బిఎస్ రాములు, వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సభ్యులు కె కిషోర్ గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రద పటేల్, జూలూరీ గౌరీ శంకర్, ఆంజనేయ గౌడ్ పాల్గొన్నారు. తాము గతంలో సేకరించిన సమచారాన్ని పూర్వ బీసీ కమిషన్ ఛైర్మన్లు, సభ్యులు కొత్త కమిషన్‌కి అందించారు. అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని పూర్వపు కమిషన్ ఛైర్మన్లు, సభ్యులు తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాల్సి ఉండగా.. బీసీ రిజర్వేషన్లను ఫైనల్ చేయాలని బీసీ కుల గణనను చేపట్టాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో గతంలో ఉన్న కమిషన్లు సేకరించిన వివరాలను కొత్త కమిషన్ వారి నుంచి తీసుకుంటున్నారు.

# వేణుస్వామిపై కేసు నమోదు చేయండి

## జూబ్లీహిల్స్ పోలీసులకు నాంపల్లి కోర్టు ఆదేశాలు

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామి, ఓ ఛానల్ యాంకర్ వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వేణుస్వామిపై కేసునమోదు చేయాలని జూబ్లీహిల్స్ పోలీసులకు నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలను జాతకాల పేరుతో ఆయన మోసం చేస్తున్నారని, ప్రధాని ఫొటోను సైతం మార్ఫింగ్ చేశారని పిటీషనరైన యాంకర్ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం జ్యోతిష్యుడిపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# సైబర్ నేరాల కోసం కంబోడియాకు యువకులు

## నిరుద్యోగులకు మాయమాటలు చెబుతున్న కిలాడీ లేడీ అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సైబర్ నేరాలకు కేరాఫ్‌గా వున్న కాంబోడియా దేశంలో నేరాలు చేసేందుకు భారత్ నుంచి నిరుద్యోగులను మాయమాటలు చెప్పి పంపిస్తున్న ముంబాయికి చెందిన కిలాడి నేరగత్తెను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ముంబాయిలోని చెంబూరులో గల సుభాష్ నగర్‌కు చెందిన ప్రియాంక శివకుమార్ సిద్దు (30) ప్రై వేటు కంపెనీలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించే ఓ చిన్నపాటి అనధికార కంపెనీకి అధినేత. గతంలో మార్క్స్‌వేల్ అనే ఓ కంపెనీలో రిక్రూటింగ్ ఏజెంట్‌గా పనిచే సిన అనుభవం వుండడంతో ఎలాంటి అనుమతులు లేకున్నా సొంతంగా ఓ కంపెనీ స్థాపించి నిరుద్యోగులకు పలు కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించసాగింది. ఈ క్రమం లోల జితేందర్ అలియాస్ అమీర్ ఖాన్ అనే మరో గోల్‌మాల్ కంపెనీ నిర్వాహకుడితో ఈమెకు పరిచయం అయ్యింది. ఇతగాడు ఏకంగా కాంబోడియా దేశంలో సైబర్ నేరాలకు పాల్పడే పలు ముఠాలలో పనిచేసేందుకు భారత్ నుంచి నిరుద్యోగులను పంపుతుంటాడు. దీని తరువాత అమీర్ ఖాన్‌తో కలిసి సిద్దు కూడా తనకు తెలిసిన ని రుద్యోగులకు ఆ దేశానికి పంపసాగింది. మొదట తన అక్క కుమారుడు అక్షయ్ వైద్య, అతని స్నేహితుడు డానిష్ ఖాన్‌లను కాంబోడియాకు పంపింది. ఇందుకుగానూ అమీర్ ఖాన్ నుంచి కమీషన్ తీసుకుంది. దీని తరువాత హైదరాబాద్‌కు చెందిన వంశీకృష్ణ, సాయిప్రసాద్ అనే నిరుద్యోగులను కూడా ఇదే విధంగా కాంబోడియా దేశా నికి సిద్దు పంపింది. ఇందుకుగానూ అమీర్ ఖాన్ నుంచి 30 వేల రూపాయల చొప్పున 60 వేల రూపాయల కమీషన్ తీసుకుంది. ఈ క్రమంలో కాంబోడియా దేశం లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా కంపెనీ జెన్‌జై నిర్వాహకులతోనూ సిద్దు పరిచయం చేసుకుంది. నలుగురు యువకులు అక్కడ సైబర్ నేరాలు చేయలేక పాట్లు పడ్డారు. ఈ క్రమంలో అక్కడి కంపెనీ నిర్వాహకులు పెట్టే టార్చర్‌ను తట్టుకోలేక పోయారు. ఇందులో వంశీ కృష్ణ, సాయిప్రసాద్‌లు అతికష్టం మీద భారత్‌కు తిరిగి వచ్చేశారు. అనంతరం ముంబయి యు వతి సిద్దు నేరాల గురించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఓ ప్రత్యేక బృందాన్ని ముంబాయికి పంపి కిలాడి లేడి సిద్దును అరెస్టుచేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఆమెను విచారించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు.

# ఏజెన్సీ స్కూళ్లలో గిరిజన భాషలోనే పాఠ్యపుస్తకాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతాల్లోని స్కూళ్లలో చదివే విద్యార్థులకు వారి భాషలోనే టెక్స్ట్ బుక్స్ అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాబంగా ఒకటి నుండి 5వ తరగతి వరకూ ట్రైబల్ భాషలోనే బుక్స్ ఉండాలని నిర్ణయించింది. గిరిజనులు ఉన్న అన్ని రాష్ట్రాలు ట్రైబల్ భాషల్లో బుక్స్ ప్రిపేర్ చేయాలని ఆదేశించింది. ఇందుకు అయ్యే ఖర్చును కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వనుంది. కాగా తెలంగాణలో ఇప్పటికే ఒకటవ, రెండవ తరగతుల విద్యార్థులకు గోండు, కోయ, బంజారా, కోలాముల భాషల్లో బుక్స్ అందుబాటులో ఉన్నాయి. ఇప్పుడు 3వ తరగతి బుక్స్‌ను కూడా అధికారులు ప్రిపేర్ చేస్తున్నారు. మరోపక్క ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఈ తెగల భాషలను బోధించే టీచర్లతో గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్‌లో ఓరియంటేషన్ ప్రొగ్రామ్‌ను నిర్వహించనుంది. ఈ నాలుగు తెగల భాషలను బోధించే టీచర్ల నుండి సమాచారాన్ని తీసుకుని 30, 40 పేజీలతో అధికారులు బుకన్స్‌ను సిద్ధం చేయనున్నారు. 5వ తరగతి వరకూ వారి భాషల్లో బుక్స్ సిద్ధం చేయాలని, ఇందుకు అయ్యే ఖర్చును కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ భరిస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు.

## ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, గాంధీ సవాళ్లు, తదనంతర ఘటనలపై

# ట్రై కమిషనరేట్ల సిపిలతో డిజిపి సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కౌశిక్ రెడ్డి, అరికపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల తదనంతరం నెలకొన్న పరిణామాలపై హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లతో డిజిపి జితేందర్ శుక్రవారం సమీక్షించారు. ఎంఎల్ఎలు కౌశిక్ రెడ్డి, అరికపూడి గాంధీల నెలకొన్న వివాదం అనంతరం హైదరాబాద్, సైబరాబాద్ పరిధుల్లో తలెత్తిన ఘటనలపై సిఎం రేవంత్ రెడ్డి ఆరా తీయడంతో పాటు ఇటువంటి ఉదంతాలపై కఠినంగా వుండాలని ఆదేశించడంతో డిజిపి జితేందర్ శుక్రవారం నాడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు సి,వి ఆనంద్, అవినాష్ మొహంతి, సుధీర్ బాబులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా గురువారం నాడు ట్రై కమిషనరేట్లలో జరిగిన పరిణామాలపై డిజిపి ఆరా తీశారు. అనంతరం డిజిపి ముగ్గురు పోలీసు కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆందోళనల పేరిట చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకున్నా కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు. రాజకీయ నాయ కులు లేదా ఇతరులు ఎవరైనా సరే విద్వేశాలను రెచ్చగొడితే సహించరాదని, వారిపై కఠినంగా వుండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇటువంటి వాటిని ఉపేక్షించవద్దని డిజిపి జితేందర్ ఆదేశించారు.

# టెట్-2024 అభ్యర్థులకు నేటిదాకా ఎడిట్ అవకాశం

## ఎడిట్ ఆప్షన్లలో తప్పులు చూపిస్తున్నాయంటున్న అభ్యర్థులు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024 పరీక్షలు రాసిన అభ్యర్థులకి తమ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరి చేసుకోవడానికి నేటి(సెప్టెంబర్ 14) వరకు అవకాశం కల్పించారు. వాస్తవంగా ఈ నెల 12, 13 తేదిల్లో ఎడిట్ ఆప్షన్‌ను ఇచ్చినప్పటికీ.. ఈ నెల 12న టెట్ అభ్యర్థులు ఎడిట్ ఆప్షన్ కోసం ప్రయత్నించగా వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అభ్యర్థులకి ఎడిట్ ఆప్షన్ ఇవ్వడానికి నేడు కూడా అవకాశం కల్పించారు. అయితే ఎడిట్ చేయడానికి అభ్యర్థులు ప్రయత్నిస్తుండగా.. గతంలో టెట్ పరీక్షల ఫలితాల తేదిలనే తప్పుగా చూపిస్తున్నాయని.. అలాగే గతంలో తాము ఎడిట్ చేసుకున్న విషయాలను కూడా తిరిగి తప్పుగానే చూపిస్తున్నాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వాటిని సరి చేసి వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టేలా చూడాలని అభ్యర్థులు కోరుతున్నారు. టెట్-2024కి సంబంధించి పరీక్షలను మే నెల 20 నుంచి జూన్ 2 వరకు నిర్వహించారు. జూన్ 12న ఫలితాలను విడుదల చేశారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో .. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో నిర్వహించారు. టెట్-2024కి 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా .. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తు చేసుకుంటే.. అందులో 85,996 మంది పరీక్షలకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 86.03 శాతం మంది హాజరయ్యారు. పేపర్-2కి 1,86,423 దరఖాస్తులు చేసుకోగా.. వారిలో1,50,491 మంది పరీక్షలకి హాజరయ్యారు. పేపర్-2 దరఖాస్తుల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది ఉన్నారు. మొత్తంగా టెట్ పరీక్షలకి 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,36,487 మంది హాజరయ్యారు.

# సింగరేణి ఆసుపత్రుల్లో డాక్టర్ల నియామకం

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సింగరేణి ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్దతిలో వైద్యుల నియామకం చేపట్టాలని సంస్థ యజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. సింగరేణి ఆసుపత్రుల్లో కాంట్రాక్టు పద్దతిలో కన్సల్టెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం చేపడుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది.

ఈ పోస్టుల్లో ఇద్దరు చొప్పున అనస్తీషియా, ఈఎన్‌టీ సర్జన్, జనరల్ సర్జన్, ఫిజీషియన్, హెల్త్ ఆఫీసర్లు, అప్తాలోమోలోజిస్టులతో పాటు, ముగ్గురు చొప్పున రెడియోలజిస్ట్‌లు, ఆర్థో సర్జన్ డాక్టర్లు, ఒక చెస్ట్ ఫిజీషియన్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అర్హులైన డాక్టర్లు ఈ నెల 18వ తేదీ వరకూ ఆన్ లైన్లో దరఖాస్తులు పంపించాలని సూచించింది. ఎంపికైన డాక్టర్లు ఏడాది కాలం పనిచేయాల్సి ఉంటుందని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై రాయదుర్గం పిఎస్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పోలీసు అధికారి విధులకు ఆటంకం కలిగించడంతోపాటు బెదరింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదు రావడంతో హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం సైబరాబాద్ కమిషనరేట్‌లో తనపై దాడి చేసిన విష యమై కమిషనర్‌కు ఫిర్యాదు చేసేందుకు బిఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్‌రావు తదితరులతో కలిసి వచ్చిన సమయంలో పోలీసు అధికారితో వాగ్వాదం ఏర్పడింది. కమిషనరేట్ లోపలికి కేవలం ముగ్గురు ఎమ్మెల్యేలనే అనుమతిస్తామని అధికారులు తేల్చి చెప్పడంతోపాటు బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడంతో అడ్మిన్ ఎడిసిపి రవిచందన్‌రెడ్డితో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ఎడిసిపితో దురుసుగా ప్రవర్తించడం, వేలు చూపించడంపై ఎడిసిపి రవిచందన్‌రెడ్డి రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎడిసిపి పిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మీద బిఎన్ఎస్ 132, 351(3) సెక్షన్ల కింద రాయదుర్గం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దీంతోపాటు సైబరాబాద్ కమిషనరేట్ ముందు ఆందోళన చేపట్టిన మాజీమంత్రి హరీశ్‌రావు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులమీద కేసు నమోదుచేసి స్టేషన్‌కు తరలించామని, స్వంత పూచికత్తుపై విడుదల చేసినట్లు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I AT HYDERABAD**

**O.A.No. 194 OF 2024**

**Between:**

**State Bank of India, Stressed Asset Recovery Branch (SARB - II),** 1-8-563/1, RTC Cross Roads, Opp: Sandhya Theatre, 1st Floor, Chikkadpally, Hyderabad-500020, Represented by its Chief Manager ... **Applicant**

And

**Sri Ganta Chandra Mohan,** Rly.Qr.No.402/1, Riffle Range Colony, Himmathnagar, Hyderabad-500026. ... **Defendant**

**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (viii) OF DRT {PROCEDURE} RULES, 1993**

**To: Sri Ganta Chandra Mohan,** Aged: 47 Years, Male, Rly.Qr.No.402/1, Riffle Range Colony, Himmathnagar, Hyderabad-500026.

Also at: Sri Ganta Chandra Mohan, South Central Railway, Mechanical Department, Lalaguda, Secunderabad-500007.

Where as the Applicant has instituted an Application under Sec.19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993, against you, for recovery of a sum of **Rs.23,70,307/-** together with future interest and other reliefs and the Hon'ble Tribunal ordered notice to you, by way of paper publication in "Vaartha" Telugu Daily News Paper, Hyderabad edition and posted the matter to **18.10.2024.**

You are hereby required to show cause on **18.10.2024 at 10.30 A.M.** at Debts Recovery Tribunal-I, 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in Person or by Advocate, as to, why the relief prayed for should not be granted. Take notice that, in case of default, the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **13th day of September, 2024.**

**Asst. Registrar, Debts Recovery Tribunal-1, 3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-I AT HYDERABAD**

**O.A.No. 195 OF 2024**

**Between:**

**State Bank of India, Stressed Asset Recovery Branch (SARB - II),** 1-8-563/1, RTC Cross Roads,Opp: Sandhya Theatre, 1st Floor, Chikkadpally, Hyderabad-500020, Represented by its Chief Manager ... **Applicant**

And

**Sri Manda Srinivas,** H.No.5-57, Mallakapally Village, Enumamula, Warangal-506003, T.S. ... **Defendant**

**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (viii) OF DRT {PROCEDURE} RULES, 1993**

**To: Sri Manda Srinivas,** Aged: 39 Years, Male, H.No.5-57, Mallakapally Village, Enumamula, Warangal-506003, T.S.

**Also at:** Sri Manda Srinivas, Indian Railway Finance Corporation Ltd., South Central Railway, Secunderabad Boyiguda, Engineering Department Track Manager, Hyderabad-500003.

Where as the Applicant has instituted an Application under Sec.19 of he Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993, against you, for recovery of a sum of **Rs.24,22,601/-** together with future interest and other reliefs and the Hon'ble Tribunal ordered notice to you, by way of paper publication in "Vaartha Telugu Daily News Paper, Warangal & Hyderabad editions and posted the matter to **18.10.2024.**

You are hereby required to show cause on **18.10.2024 at 10.30 A.M.** at Debts Recovery Tribunal-I, 3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in Person or by Advocate, as to, why the relief prayed for should not be granted. Take notice that, in case of default, the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this **13th day of September, 2024.**

**Asst. Registrar, Debts Recovery Tribunal-1, 3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -I**

**3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**

**OA. NO: 256/2024**

Between:

M/s. ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION .. .....APPLICANT

AND

M/s VAISHNAVI SALES CORPORATION & OTHERS ............DEFENDANTS

**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (VIII) OF DRT (PROCEDURE) RULES, 1993**

To,

(D1) M/s Vaishnavi Sales Corporation, Rep by its Managing Partner, Smt Jyotsna Kulkarni Flat No 11, I Floor, House No.2-3-52/1, M G Road, Rani Gunja, Secunderabad 500 003.

(D2) Smt Jyotsna Kulkarni, W/o Sudhakara Rao, R/o H. No. 8-8-314, Road No.5, Green Park Colony, Karman Ghat, Hyderabad - 500 032.

(D3) M. Srinivas S/o M Jaganadham, R/o 14-1-64, Venu Rao Colony, Hyderabad -500 033, M G Road, Warangal -506012.

Take the notice that the Applicant has instituted the above Application filed under section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named defendants for recovery of a sum of **Rs.2,73,83,837/-** (Two Crores, Seventy Three Lakhs, Eighty Three Thousands and Eight Hundred Thirty Seven only) together with current and future interest, costs and for other reliefs The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an advocate or duly authorized agent, in support of his defense to show cause on **18-10-2024 at 10.30 A M**, as to why reliefs prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the **11th day of September, 2024.**

Sd/-
REGISTRAR
Debts Recovery Tribunal - I
3rd, Floor, Triveni Complex, Abids, Hyderabad.

**Form No.3 [See Regulation-15 (1)(a)/16(3)]**

**DEBTS RECOVERY TRIBUNAL-II**

**1st Floor, Triveni Complex, Abids, Hyderabad.**

**Case No. OA/190/2024**

**Summons under Sub-Section (4) of Section 19 of the Act, read with Sub-Rule (2A) of Rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993**

**Exh. No.2301**

**PUNJAB NATIONAL BANK**
**Vs**
**MR. VEMURI RAVI KIRAN & OTHERS**

1. **Mr. Vemuri Ravi Kiran,** Managing Director, M/s. Mark Infrastructure Pvt. Ltd., H.No.S-25, Srila Park Pride, Near Chaitanya Boys Residential College, Hydernagar, Hyderabad-500049.
3. **Mrs. Vemuri Sireesha, W/o. Sri Vemuri Ravi Kiran,** Director, M/s. Mark Infrastructure Pvt. Ltd., H.No.S-25, Srila Park Pride, Near Chaitanya Boys Residential College, Hydernagar, Hyderabad-500049.
4. **Mrs. Vemuri Prameela Rani, W/o. late V.Prabhakar Rao,** H.No.16, D.No. 40-9-16, SBI Officers' Colony, Ranganagar, Vijayawada-520002.
5. **Mr. Vemuri Raja Sekhar,** S-25, Srila Park Pride, Metro Water Works Road, Hydernagar, Hyderabad-500049. **6. Mr. Surapaneni Purna Chandra Rao,** Flat No. G-2, Kosaraju's Sri Rama Mohan, Residency, Guttalabegumpet, Hyderabad-500081.

**SUMMONS**

Whereas, **OA No.190 of 2024** was listed **before Hon'ble Presiding Officer on 21-08-2024.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.10,86,75,142-75** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file Written Statement with a copy thereof furnished to the Applicant and to appear before the **Registrar, DRT on 30-09-2024 at 10.30am** failing which, the Application shall be heard and decided in your absence.

Given under my hand and seal of the Tribunal on this the **03rd day of September, 2024.**

**(BY ORDER OF THE TRIBUNAL)**

**Sd/-**
**Officer Authorized to issue Summons**

**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**

4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్

**2008 HMDA చట్టం యొక్క 15(4) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన**

**(G.O.Ms.No. 107, MA & UD Dept., తేది: 16.08.2024).** G.O.Ms.No.33, MA & UD, తేది: 24.01.2013 ప్రకారం, ప్రభుత్వంచే ఆమోదింపబడి నోటిఫైడ్ మెట్రోపాలిటన్ అభివృద్ధి ప్రణాళిక MDP-2031లోని భూమి వినియోగానికి 2008 HMDA చట్టం యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (3)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ క్రింది మార్పులు చేయడానికి ప్రతిపాదించడమైనది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, అలియాబాద్ గ్రామం వద్ద ఉన్న సర్వే నం.569/పార్ట్, 570/పార్ట్/మరియు 573/పార్ట్‌లోని స్థలం ఎక.20-34½ గుంటలు విస్తీర్ణం ఏదైతే G.O.Ms.No.33, MA & UD, తేది: 24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే అనుమతి కలిగి, ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP-2031లో ప్రకారం వ్యవసాయ/కన్సర్వేషన్ వినియోగానికి ప్రస్తుతంలో నిర్దేశింపబడిందో అది ఇప్పుడు నివాసిత వినియోగ జోన్‌గా నిర్దేశితమైనది. పై వాటి వివరాలు వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి.

సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, డైరెక్టర్ ప్లానింగ్-1, HMDA

DIPR.No.4160-PP/CL/Advt/1/2024-25, తేది: 13.09.2024

తెలంగాణ ప్రభుత్వం

**నగరపాలక సంస్థ కార్యాలయము మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా**

ఫైల్ నెం.ఇ1/EOI/01/2024-25, ఆసక్తి వ్యక్తీకరణ (EoI) తేది: 11.09.2024

మీర్‌పేట్ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ రకములైన నిధులచే (సాధారణ నిధులు, ఎస్.ఎఫ్.సి., బి.ఆర్.జి.ఎఫ్, ఎస్.సి. సబ్ ప్లాన్, ఎస్.టి. సబ్ ప్లాన్, సి.డి.ఎఫ్, 15వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి, ఎల్.ఆర్.ఎస్. టి.యు.ఎఫ్.ఐ.డి.సి. మరియు స్టార్టప్ నిధులు మొదలగునవి) చేపట్టు అభివృద్ధి పనులకు నాణ్యతా ప్రమాణాలు పర్యవేక్షించు ISO సర్టిఫైడ్ మూడవ పక్షం నాణ్యత పర్యవేక్షక సలహాదారుల సంస్థల (Third Party Quality Consultant)చే ధృవీకరణ పత్రము పొందవల్సిన అవసరము ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో ప్రమేయం కాగల ప్రతిపాదితుల అర్హత, అనుభవంతో కీలక సిబ్బంది వివరాలు, ఆర్గనైజేషన్ యొక్క క్రెడెన్షియల్ ఫైనాన్షియల్ ఆఫరు మరియు టెస్టులు నిర్వహించుటకు లేబొరేటరీ ఎక్విప్‌మెంట్, లోకల్ ల్యాబ్ వివరాలతో తమ ఆసక్తి వ్యక్తీకరించవలసిందిగా మరియు దిగువ సంతకందారు కమిషనర్ మీర్‌పేట్ నగరపాలక సంస్థ గారి పేరు పైన రూ.10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) డి.డి.తో పాటు అవసరమైన డాక్యుమెంట్లను 19.09.2024న సాయంత్రం 3.00 గంటలలోగా దాఖలు చేయవలసిందిగా ఆసక్తిగల కన్సల్టెన్సీల నుండి కోరబడుచున్నవి. మిగతా వివరాలకు కార్యాలయ పని వేళల యందు ఫోన్ నెం.8555870616, 7331147292నకు సంప్రదించగలరు.

DIPR.No.4132-PP/CL/Advt/1/2024-25, తేది: 13.09.2024 సం/- కమిషనర్, నగరపాలక సంస్థ, మీర్‌పేట్

F.No.1-2/2022/Advt.173(PPL)/R-I/Pt.File

**నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మరియు ట్రైనింగ్**

**శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ-110016**

**(రిక్రూట్‌మెంట్-1 సెక్షన్)**

**ప్రకటన**

1. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ మరియు ట్రైనింగ్‌చే దాని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అజ్మీర్, భోపాల్, భువనేశ్వర్, మైసూర్ మరియు షిల్లాంగ్ వద్ద ఉన్న ప్రాంతీయ సంస్థలకు సంబంధించి 05 (01 అనుకోనే ఖాళీతో కలిపి) ప్రిన్సిపాల్ ఉద్యోగాలు (గ్రూప్ 'A') ఖాళీల భర్తీ నిమిత్తం ఒక ప్రకటన నం.175/2024 జారీ చేస్తోంది. అర్హతా, నియమ నిబంధనలు మరియు ఇతర వివరాలకు NCERT వెబ్‌సైట్: **www.ncert.nic.in** దయచేసి వీక్షించండి. (ఎనౌన్స్‌మెంట్-వేకన్సీ-అకడమిక్ లింక్ చూడండి)
2. ప్రకటన నం.175/2024కు సంబంధించిన పూర్తిచేసిన దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 21 రోజులు.

అండర్ సెక్రటరీ

CBC 21104/12/0004/2425 R-I సెక్షన్

**సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డు కంప్యూటింగ్ (C-DAC)**

**టెక్నో-మేనేజిరియల్ లీడర్‌ల అన్వేషణలో**

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (MeitY) యొక్క అత్యంత ముఖ్యమైన ఒక సైంటిఫిక్ సొసైటీ అయిన C-DAC జాతీయ ప్రాధాన్యత కలిగిన వివిధ R & D కార్యకలాపాలలో నిమగ్నమై ఉంది. దాని సంబంధిత కేంద్రాలను ముందుకు నడిపించడానికి, C-DAC ప్రత్యక్ష నియామకం/బదిలీ (విలీనం) కుదరకపోతే డిప్యూటేషన్ ద్వారా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ల భర్తీ నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.



**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్* - 2 (పూణె మరియు ముంబై)**

**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్** - 1 (పూణె / ఢిల్లీ)**

(కార్పొరేట్ మరియు ప్రభుత్వ వ్యాపారం)

*రెగ్యులర్ ఉద్యోగం **కాంట్రాక్ట్ ఉద్యోగం కొనసాగింపు

**పే లెవెల్-14 (రూ.144200-218200)**

సవివర ప్రకటన మరియు దరఖాస్తు పెట్టుకోవడానికి WWW.CDAC.IN యొక్క **"Career"** పేజ్ చూడండి.

**ఆన్‌లైన్ దరఖాస్తు కొరకు చివరి తేదీ:** ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో ప్రకటన ప్రచురణ తేదీ నుండి ప్రారంభమై 30వ రోజు.

**గమనిక:** దీనికి సంబంధించిన చేర్పు/తదుపరి కమ్యూనికేషన్‌లు ఏవైనా C-DAC యొక్క వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రకటించబడును.

**ADVT. NO.CORP/GR.A/03/2024** కార్పొరేట్ HRD

CBC 06132/12/0009/2425

**సాంకేతిక పురోగతి ద్వారా జాతి ప్రగతి**

> మనల్ని గాయపరిచినవారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరైన ప్రతీకారం.
>
> -జేన్ పోర్టర్

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణలోకి వచ్చేసరికి అవి మాటలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలక పెద్దలు ఇష్టపడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు చెప్తూనే ఉన్నారు. గ్రామాల పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తుంటారు. కానీ క్షేత్రస్థాయిలో చూస్తే గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కూడా కొనలేని దురదృష్టపు పరిస్థితులు తెచ్చిపెట్టారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం వారూవీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కన పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. ఒక రకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అయితే గత ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత లేకుండా పోయింది. ఈ వాస్తవ పరిస్థితులు తెలియని యువకులెందరో నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని ఉత్సాహంతో గత ఎన్నికల్లో పోటీ చేసి, ఎన్నో ప్రయాసలకు ఓర్చి తెలంగాణలో సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలయంలో, కొందరు రాజకీయ నేతల వ్యూహాలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థమయ్యేటప్పటికి చాలాకాలం పట్టింది. అయితే గ్రామ ప్రజలు తాము చేసిన వాగ్దానాలు పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొందరు సర్పంచులు తమ గ్రామాల్లో పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లు రాకపోవడం, ఆఫీసు చుట్టూ తిరిగి తిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి గ్రామ ప్రజల ముందు తలవంచుకోలేక తెలంగాణలోనే డజన్ మందికిపైగా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ యేడాది జనవరి 31వ తేదీతో తెలంగాణలో సర్పంచుల పదవీకాలం గడువు పూర్తయింది. ఫిబ్రవరి ఒకటి నుంచి వారు మాజీలు అయిపోయారు. వారి స్థానం లో అధికారులను నియమించారు. రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు వస్తాయోరావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. అలాంటి వారిపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఈ బిల్లుల కోసం ఆఫీసుల చుట్టూ తిరగలేక పడిగాపులు కాయలేక వారుపడుతున్న వేదన వర్ణనాతీతంగా ఉన్నది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులు అంటే ఎంతో గౌరవ మర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్రఉంది. చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పట్లో గ్రామసభల నిర్ణయాలే కీలకం. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882 లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానికసంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు జరిగినా సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలక పెద్దలకు మనసు ఒప్పడం లేదు. రాను రాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు చేర్పులు చేసుకుంటున్నా, ఎన్నో ప్రభుత్వాలు మారినా అధికార వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు మోకాలడ్డుతూనే ఉన్నారు. ఇందుకు తమ అధికారాలకు, ఇబ్బంది కలుగుతుందనే వ్యూహంతోనే అధికార వికేంద్రీకరణకు, స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి అడ్డుపడుతున్నారనే ఆరోపణలతో జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదాలు వేసుకుంటూ ప్రత్యేక అధికారులతో కాలం గడపడం ఏ కోణంలో చూసినా సమంజసంకాదు.

# పటిష్టమైన పరిరక్షణే పరిష్కారం

**ఎన్ని ఆక్రమణలు తొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యంతీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులను మరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచే అవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగా ఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరు కలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి. సాధ్యమైన చోట్ల గోదావరి, కృష్ణా నదుల నీళ్లతో నింపే ప్రయత్నం చేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని వడిసి పట్టి ఈ కుంటల్లోకి మళ్లిం చాలి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి ఇవి ఊట చెరువులుగా ఎంతగానో పనిచేస్తాయి. అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన 'మూసీ' సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ఇంతకాలం పాలకుల నిర్లక్ష్యానికి, కొందరి అధికారుల అలక్ష్యం, అవినీతికి గురైన చిన్ననీటి వనరులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం కట్టింది. ఎవరి సలహానో మరెవరి ప్రేరణో ఏమో, కారణాలేమిటో కానీ ఆక్రమణలకు గురైన చిన్ననీటి వనరుల చెర విడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఆయన పులిమీద స్వారీచేస్తున్నట్లే. ఆటంకాలు, అడ్డంకులు వత్తిడిలు తట్టుకొని లక్ష్యాన్ని సాధించగలిగితే చరిత్రలో నిలిచిపోతారు. ఏమాత్రం వెనుకడుగు వేసినా, పక్కదారి పట్టినా ఆయన రాజకీయ, జీవితంలో ఇది ఒక మచ్చలాగా మిగిలిపోడమే కాదు, ఎన్నో అపవాదులు, ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే హైదరాబాదుతోపాటు పరిసరప్రాంతాల్లోని కుంటలు, చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లు ఆక్రమించుకొని నిర్మించుకొన్న పెద్దపెద్ద భవనాలను సైతం కూల్చివేశారు. ఈ ఆక్రమణలు ఇప్పటికిప్పుడు మొదలుకాలేదు. ఒకనాడు దేశంలో చెరువుల సంఖ్యలను వాటికింద సాగవుతున్న విస్తీర్ణంలోనూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఎంతో ముందుండేది. కానీ క్రమేపీ వీటి పరిరక్షణపై రాష్ట్ర పాలకులకు శ్రద్ధ తగ్గిపోయింది. చివరకు దేశంలో చెరువుల పునరుద్ధరణకు ఆనాటి కేంద్రప్రభుత్వం ప్రత్యేక పథకం రూపొందించి అమలు చేసినా అప్పుడున్న రాష్ట్ర పాలకులు దాన్ని అంతగా ఉపయోగించుకోలేకపోయారు. ఈ విషయంలో సాక్ష్యాత్తు ఆనాటి కేంద్ర మంత్రిత్వశాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒకదశలో చిన్న నీటి వనరులను మరమ్మత్తు చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ఇబ్బందులేమిటో తెలుసుకోవాలని ఆదేశించిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చెరువులపై అధ్యయనం కోసం కేంద్ర స్థాయీ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి అనేక విషయాలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకనాడు డెబ్బైఐదువేల ఏడువందల అరవైఒక్క చెరువులు, చిన్ననీటి వనరుల ద్వారా 16.4లక్షల హెక్టార్ల సాగుకు నీరు అందేదని, కానీ ప్రస్తుతం ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో, వాటికింద ఏమేరకు సాగవుతుందో ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన రికార్డులు లేవని స్పష్టంచేసింది. ఈ చెరువుల మరమ్మత్తుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఉపయోగించలేకపోయిందని స్థాయీ సంఘం తన నివేదికలో వెల్లడించింది. ఉమ్మడి రాష్ట్రానికి ప్రపంచబ్యాంకు రుణం ఇరవైఐదు శాతం, కేంద్ర నిధులు కలిపి వెయ్యినలభైనాలుగువేల కోట్ల రూపాయలతో మూడు వేల చెరువుల పునరుద్ధరణకు కార్యక్రమాన్ని 2007-08లో ప్రారంభించినా 2014 ఆరంభం నాటికి లక్ష్యంలో నాలుగోవంతు కూడా మరమ్మత్తులకు నోచుకోలేదు. అంతేకాదు వ్యవసాయ వ్యర్థాలు, రసాయనిక మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలతో చాలా ప్రాంతాల్లో చెరువులు నిరుపయోగంగా మారిపోయాయని ఆనాడే ఆ నివేదికలో వెల్లడించారు. చివరకు భూగర్భజలాలు కూడా కలుషితమవుతున్నాయనిస్థాయీ సంఘం ఆందోళన వ్యక్తంచేసింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎవరు అధికారంలో ఉన్నా చిన్ననీటి వనరుల విషయంలో శ్రద్ధతీసుకోలేదని చెప్పొచ్చు. కొత్తవి నిర్మించక పోతేపోయారు. ఉన్నవాటిని కూడా కాపాడుకోలేకపోయారు. కొన్ని మరమ్మత్తులకు నోచుకోలేక వరదనీటికి పడిన గండ్లు పూడ్చేవారు లేక, మరికొన్ని సాగు కోసమో, ఇండ్ల పట్టాల కోసమో ఆక్రమణకు గురై వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. ఆంధ్రప్రదేశ్ చరిత్ర ఒక్కసారి పరిశీలిస్తే చిన్ననీటి వనరులకు మన పెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి సాగునీటికి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతోప్రాధాన్యత ఇచ్చేవారు. వాననీటిని వృధాగా పోనీకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల


## ఒక్క మాట

వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్టవేసి నీటిని మళ్లించి చిన్నచిన్న కుంటలు ఏర్పాటు చేయడం అవి నిండితే అలుగు ద్వారా మరో కుంటలోకి నీటిని మళ్లించడం ఇలాగా వరుసగా కుంటలు, చెరువులు, గొలుసుకట్టుగా ఏర్పాటు చేశారు. వర్షాలవల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్నా పెద్ద చెరువులు నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, ఖమ్మం జిల్లాలోని పాలేరు, అలాగే ప్రకాశం జిల్లాలోని కంభం తదితర చెరువులెన్నో నేటికీ అందుకు సజీవ సాక్ష్యాలుగా కన్పిస్తున్నాయి. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ ఆయా ప్రాంతాల అవసరాలను, భూములనుబట్టి వర్షాలను బట్టి వేలాది చిన్న నీటి వనరులను ఏర్పాటుచేశారు. అవి తెగిపోయి గండ్లుపడినా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయిస్తూపూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువులకింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటివనరులను కాపాడుకునేవారు. ప్రధానంగా 1980 తర్వాత వీటికి క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. జనాకర్షణ పథకాలపై ఉన్న శ్రద్ధశాశ్వత ప్రయోజనాలు ఇచ్చి ప్రజల ఆర్థిక పరిస్థితులలో సమగ్రమైన మార్పులను తీసుకు రాగలిగిన చిన్ననీటి వనరులపై ఆసక్తి, అవగాహన పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్ని చిన్ననీటి వనరులున్నాయో స్పష్టమైన లెక్కలు లేవు. కొన్ని చోట్ల గండ్లుపడి దశాబ్దాల తరబడి మరమ్మత్తు చేసే వారులేక మిగిలిపోయాయి. చాలా చోట్ల రికార్డుల్లో ఉన్న కుంటలు, చిన్నచిన్న చెరువులు క్షేత్ర స్థాయిలో కన్పించడం లేదు. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలు కూడా ఒక కారణంగా చెప్పొచ్చు. కుంటలు, చెరువులు, లోతట్టులో నీరులేని కాలంలో సాగు చేసేందుకు అనుమతి ఇవ్వడం ప్రారంభించినప్పటి నుంచిఈచిన్న నీటివనరుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. వేసవి కాలంలో వీటిలో నీరు లేనప్పుడు లోతట్టు భూములు, నిరుపేదల సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనో పాధి, ఇటు ఉత్పత్తి పెరుగుతాయని ఆలోచనలకు అనుగు ణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధి కారవర్గాలు సమర్థించుకున్నా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. పేదల పేరుతో ఎంద రో పెద్దలు కూడా ఈ కుంటలను ఆక్రమించుకున్నారు. సాగు చేసుకోవడం కోసం వర్షపు నీరు నిలబడకుండా కుంట కట్టలను తెంచివేయడం, మరమ్మత్తులు జరగకుండా అడ్డుకోవడం క్రమేపీ కుంటల స్థానంలో సాగుభూములు ఏర్పడ్డాయి. దీంతోపాటు లోతట్టు పరివాహక ప్రాంతమంతా సాగు చేయడంతో భూమివదులై మట్టి పూడికరూపంలో కుంటల్లోకి చేరుకొని అవి పూడిపోయే ప్రమాదంలో పడ్డాయి. గతంలో క్యాచ్‌మెంట్ ఏరియాలోని భూములను దున్ననీయకపోవడం తోపాటు మట్టికొట్టుకు రాకుండా చెట్లను పెంచేవారు. ఇలా ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. ఇప్పుడు చిన్ననీటి వనరులకే కాదు భారీ ప్రాజెక్టులకు కూడా ఈ పూడిక ఒక పెద్దసమస్యగా తయారవుతున్నది. తెలంగాణ ప్రజల కలల పంట శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కూడా 40 టిఎంసిల వరకు పూడిక నిండిపోయి దాని నీటి నిల్వసామర్థ్యం 120నుండి 80 టి ఎంసీలకు తగ్గిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో 1956 లెక్కల ప్రకారం చిన్ననీటి వనరుల కింద దాదాపు పదకొండు లక్షల ఎకరాలకుపైగా భూమి సాగు అవుతుండగా, 1998 నాటికి నాలుగోవంతుకు తగ్గిపోయింది. నగరాల్లో, పట్టణాల్లోని కుంటల కింద ఉన్న ఆయకట్టు భూముల స్థానంలో పెద్ద పెద్ద కాలనీలు వచ్చాయి. సాగునీరు అవసరం లేకుండాపోవడంతో ఆ కుంటలు మురికి నీరు కూపాలుగా రూపాంతరం చెందుతాయి. భూముల విలువలు కోట్లరూపాయలలోకి చేరుకొన్నాయి. తెలంగాణా ముఖ్యమంత్రి తీసుకొంటున్న ఈ చర్యలు అధికశాతం ప్రజలు మద్దతు పలుకుతున్నారు. కానీ ఈ పదవులు మనుషులు శాశ్వతంకాదు. ప్రభుత్వాలు మారినప్పుడో, నేతలు మారినప్పుడో ప్రాధాన్యతలు, విధానాలు మారిపోతాయి. అందుకే ఈ చిన్ననీటి వనరులను కాపాడేందుకు శాశ్వత ప్రణాళికలు, చట్టం రూపొందించాలి. క్షేత్ర స్థాయిలో ఈ చిన్న నీటివనరులు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన గోడలు, కంచె నిర్మించాలి. ఎన్ని ఆక్రమణలు తొలగించినా పూర్వస్థితి, నీటి నిల్వసామర్థ్యం తీసుకురావడం సాధ్యమయ్యే పనికాదు. ఉన్న కుంటలు చెరువులను మరింత లోతు తవ్వించి నీటి నిల్వ సామర్థ్యం పెంచే అవకాశాలను పరిశీలించాలి. వీటన్నింటికంటే ప్రధానంగా ఈ చిన్న నీటి వనరుల్లో ఏ పరిస్థితుల్లోను మురికి నీరు కలవకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలి. సాధ్యమైన చోట్ల గోదావరి, కృష్ణా నదుల నీళ్లతో నింపే ప్రయత్నం చేయాలి. అవకాశంలేని ప్రాంతాల్లో వర్షపు నీటిని ఒడిసి పట్టి ఈ కుంటల్లోకి మళ్లిం చాలి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగి ఇవి ఊట చెరువు లుగా ఎంతగానో పనిచేస్తాయి. అంతేకాదు వేలాది కోట్ల రూపాయలతో చేపట్టతలపెట్టిన 'మూసీ' సుందరీకరణకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ లక్ష్యం నెరవేరాలంటే ఎంతో దృఢసంకల్పం కావాలి. అందుకు చిన్న నీటి వనరుల రక్షణ కోసం మరింత పటిష్టమైన చట్టం అవసరం. ●

> నిరంతరం నిన్ను ఎవరో కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో నీవు ప్రవర్తించు.
>
> ఎమర్సన్



> నేరస్తులను శిక్షించుటే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.
>
> ఆల్బర్ట్‌కామూ



# ప్రజావాక్కు



### ఆయుష్ కేంద్రాలపై అవగాహన ఏది?

కేంద్రం ఆయుష్‌మిషన్ కింద ఆరోగ్యకేంద్రాలను నడుపుతుంది. ఆయుర్వేదం, యోగ, యునాని, సిద్ధ, హోమియో వంటి సంప్రదాయ వైద్య విధానాలు ప్రోత్సహించడానికి ఈ మిషన్ ఏర్పాటయింది. ఈ ఆయూష్ కేంద్రాలపై అవగాహన కొరవడింది. దీంతో రోగులు అల్లోపతి వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్తున్నారే కానీ ఆయూష్ కేంద్రాల వైపు చూడడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అవగాహన లేకపోవడమే. ఆయుష్ మిషన్ తరపునగ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం, అందిస్తున్న వైద్య విధానాలపై ప్రచారం కల్పించడం చేయాలి. పలు కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది, మందుల కొరత వేధిస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వీటి సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పోలీస్ పెండింగ్ దరఖాస్తులు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిపోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి పెండింగ్‌దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలి. గత ఏప్రిల్ నెల నుండి నేటికీ దాదాపు సంవత్సర కాలం పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలి. ఇండ్ల స్థలాల ఆక్రమణం గురించి రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు ఇచ్చిసంవత్సర కాలం నుండి రెవెన్యూ అధికారుల చుట్టూ, పోలీసు స్టేషన్ చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిపోవడం జరుగుతుంది. దరఖాస్తుదారుల్లో వికలాంగులు ఎస్సీ, ఎస్టీ దరఖాస్తుదారులు ఉన్నారు. ఇండ్ల స్థలాల ఆక్రమణదారులపై వికలాంగుల చట్టంకింద అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

### వేర్పాటును కోరుకుంటున్న ప్రజలు

బెలూచిస్థాన్ ప్రజలు ఎందుకు వేర్పాటును కోరుకుంటున్నారు అనే సమస్య మూలాల్లోకి వెళ్లకుండా కేవలం ఒక శాంతిభద్రతల సమస్యగానే ఎందుకు చూస్తున్నారు అనేది ఒక మిలియన్ డాలర్ల ప్రశ్న. పాకిస్థాన్ జనాభాలో 3.6 శాతంభౌగోళికంగా 44శాతంపాకిస్థాన్ భూభాగంలో ఉన్న వారి సామాజిక ఆర్థిక మౌలిక వసతులు కాకుండా వారిని ఒక నిక్షేపాలు సంపదలు సమకూర్చే ఒక వాహకంగా చూడడం ఒక చారిత్రక తప్పిదం.

-భారత అవినాష్, జనగామా

### అద్భుతం ఆరోగ్య భారత్

ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని వృద్ధులకు అద్భుత వరం అందించారు. డెబ్బైయేళ్ల దాటిన వారికి ఉచిత ఆరోగ్య బీమాను అందించారు. ఇది హర్షణీయం. మంచి నిర్ణయం. దేశంలో ఎందరో పేద మధ్యతరగతి వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారికి ఈ ఆయుష్మాన్ భారత్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా వైద్యం ఖరీదైన నేటి తరుణంలో ప్రధాని ఇటువంటి గొప్ప నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ వయసుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం ఆరోగ్య రక్షణ కల్పించాలి. దీనికి నామమాత్రంగా కొంత డబ్బుని ప్రజల నుండి సేకరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### హైడ్రా అడుగులు వెనక్కి పడొద్దు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో సాహసోపేతంగా తీసుకున్న హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని చాలా మంది స్వాగతిస్తున్నారు. హైడ్రా ఏజెన్సీ ఏర్పాటు ద్వారా ఆయన తన స్థాయికి మించిన నిర్ణయం ప్రజలు హర్షం వెలుబుచుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి తడబాటులేకుండా సాగిపోతున్న తొమ్మిది నెలల పాలనలో హైడ్రా అనేది మున్ముందు రాజకీయ నీతివంతమైన ప్రకంపనలకు దారితీయాలని ప్రభుత్వం ప్రజలు కోరుతున్నారు. ఎందుకంటే కూల్చివేతల పర్వం సంపన్నుల నుండి సామాన్యుల వరకు రాగలిగితే రేవంత్ ప్రభుత్వంపై ఒక్కసారిగా నీతి రాజకీయ ప్రారంభంకావచ్చు. విపక్షాల నుండే కాక స్వపక్షం నుండి కూడా అది మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నది. ప్రస్తుతానికి హైడ్రా చేపట్టిన కూల్చివేతలైతే రేవంత్ సర్కార్‌ను మరో మెట్టు ఎక్కించింది. ఎందుకంటే హైడ్రా అడుగులు వెనక్కి పడొద్దనేది ప్రజల అభిప్రాయం.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్

### పింఛనుదార్లకు న్యాయం చేయండి

ఏ కేంద్రప్రభుత్వం పింఛనుదారుకైనా వారి బేసిక్ పెన్షన్‌పై అమలులో ఉన్న కరవుభత్యం మాత్రమే వస్తుంది. ధరల సూచీ ఎప్పటి నుంచో బాగా పెరిగినా, చెల్లింపులు ప్రకటించే వరకు పాతదే వర్తిస్తుంది. బయటమార్కెట్‌లో ధరలు, అద్దెలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలు వగైరా విపరీతంగా పెరుగుతున్నాయి. సొంత పొదుపులు, ఇతర ఆస్తులు లేని వారు ఆర్థిక భారంతో అనారోగ్యం పాలవుతున్నారు. చాలా కాలం నుండి కేంద్ర పెన్షన్‌దార్ల సమస్యలు ఎన్నో పెండింగ్‌లో ఉన్నవి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# డిజిటల్ విప్లవంలో మనదేశం మూడోస్థానం

డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ

డిజిటల్ విప్లవం మన జీవితంలో అనూహ్యమైన మార్పులను తీసుకువస్తోంది. ఇది జీవితంలో ప్రతి కోణాన్ని మార్చుతోంది. యువతను, చిన్న పిల్లలను, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ఇంటర్నెట్ వ్యాప్తి మొబైల్ పరికరాల విస్తృత వినియోగం వల్ల డిజిటల్ ప్రపంచం మన జీవితంలో ముఖ్యమైన భాగం అయింది. డిజిటలైజేషన్ సుస్థిర అభివృద్ధికి అనేక అవకాశాలను అందిస్తోంది. మొబైల్ పరికరాలు, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధస్సు, బిగ్ డేటా, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతికతలు వివిధ రంగాల్లో సమర్థవంతమైన మార్పులను తీసుకువస్తున్నాయి. విద్య, ఆరోగ్యం, వ్యాపారం, పర్యావరణ పరిరక్షణలో గణనీయమైన మార్పులు సృష్టిస్తున్నాయి. ఈ సాంకేతికతలు ఆర్థిక వ్యవస్థను, ఉద్యోగ అవకాశాలను, జీవన శైలిని మెరుగుపరుస్తున్నాయి. డిజిటలైజేషన్ సమాజాన్ని, వ్యాపారాలను, ప్రభుత్వ సేవలను, కొత్త సాంకేతికతలతో నింపుతూ, ఉత్పత్తి, నాణ్యత, సౌలభ్యాన్ని పెంచుతోంది. ఇది అనేక రంగాల్లో ముఖ్యమైన పరివర్తనాలు తీసుకురావడమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ప్రపంచ బ్యాంక్ నివేదిక ఆధారంగా భారతదేశం డిజిటల్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. భారతదేశం, అమెరికా, చైనా తర్వాత ప్రపంచంలో మూడవ అతిపెద్ద డిజిటలైజ్డ్ దేశంగా నిలిచింది. స్టేట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎకానమీ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశం డిజిటలైజేషన్ స్థాయి యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, జపాన్ వంటి కొన్ని అభివృద్ధి చెందిన దేశాలను మించిపోయింది. కానీ వ్యక్తిగత వినియోగదారుల స్థాయిలో జి-20 దేశాలలో డిజిటలైజేషన్ పరంగా భారతదేశం 12వ స్థానంలో ఉంది. డిజిటల్ ఇండియా ఆర్థిక రంగంలో గణనీ



యమైన మార్పులను తీసుకువస్తోంది. ఇది సమర్థతను పెంచడమే కాకుండా పోటీని మెరుగుపరుస్తోంది. అలాగే గ్రామీణ ఆర్థిక వైవిధ్యాన్ని తగ్గించి దేశం మరొక దశాబ్దం అభివృద్ధి కోసం సిద్ధమవుతుంది. ఎమ్ఎస్ఎమ్ఇఎస్ భారత దేశం జిడిపిలో సుమారు 30శాతం ఎగుమతులలో సుమారు యాభైశాతం వాటా కలిగి ఉన్నాయి. అందువల్ల ఈ సంస్థల డిజిటల్ అభివృద్ధి ఆర్థిక వృద్ధిని అధికంగా పెంచగలదు. ప్రస్తుతం 'ఇండియా స్టాక్' ప్రపంచంలో డిజిటల్ ప్రోగ్రాముల ప్రమాణంగా ఉంది. యుపిఐ, డిజిటల్ పేమెంట్లు విస్తృతంగా అందుబాటులోకి రావడం ద్వారా, భారత ఆర్థిక వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారి, దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తోంది. ఆర్థిక వ్యవస్థల్లో శక్తివంతమైన మార్పులు జరుగుతున్న ఈ నేపథ్యంలో స్టాక్ ఎంపికలో చురుకైన వారికి ప్రత్యేకమైన అవకాశాలు లభిస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ విస్తరించడంతో ఎక్కువ మంది ప్రజలు ఇంటర్నెట్‌ను ఉపయోగించగలుగుతున్నారు. గ్రామీణప్రాంతాల్లో కూడా కనెక్టివిటీ పెరిగింది. ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులో ఉన్నాయి. కొత్త టెక్నాలజీ స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య డిజిటల్ వ్యత్యాసం ఇంకా ఉంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లుపెరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లోపాలు ఉన్నాయి. డిజిటల్ పరివర్తనను విజయవంతంగా సాధించడానికి, డేటా రక్షణ, సైబర్ సెక్యూరిటీ చట్టాలు, బలమైన వ్యవస్థలు అవసరం. ఇవి డిజిటల్ వ్యవస్థలను సురక్షితంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేయడంలో సహాయపడతాయి. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి సమాచారాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ప్రాసెస్ చేయడం ద్వారా డిజిటలైజేషన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. ●

# అభివృద్ధికి అక్షరాస్యత అత్యంత ఆవశ్యకం

డి.జె.మోహన రావు

ఒక దేశ అభివృద్ధికి అక్షరాస్యత అత్యంత అవశ్యకం. ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యవలనే సాధ్యం. ఓ వ్యక్తి చదవగల రాయగల సామర్థ్యాన్ని అక్షరాస్యత అంటారు. ఒక వ్యక్తి ఉపాధిని నిర్ణయించడంలో ఏకైక అతిముఖ్యమైన అంశం. వీరికి సాధ్యమయ్యే వృత్తుల పరిధి చాలా విస్తృతమైనది. అత్యంత నైపుణ్యం కలిగిన అధిక చెల్లింపుతో కూడిన ఉద్యోగాలు కూడా అందుబాటులో ఉంటాయి. అల్ప అక్షరాస్యత ఉన్న వారికి ఎంపికలు చాలా పరిమితంగా ఉంటాయి. వీరికి నైపుణ్యం లేని కనీస వేతన ఉద్యోగాలు కూడా పొందడం కష్టం. మానవులలో సరైన సామాజిక, వ్యక్తిగత అభివృద్ధి అక్షరాస్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రాథమిక అక్షరాస్యత సామర్థ్యాలు ప్రజలు వారిమొత్తం జీవన ప్రమాణాలను పెంచడం ద్వారా వారి జీవితాలను మార్చుకునేలా చేస్తాయి. అక్షరాస్యులు సాధారణంగా అధిక ఆదాయాన్ని, మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని, అదనంగా తక్కువ అక్షరాస్యత ఉన్న సమాజాలలో మహిళల పట్ల ప్రతికూల వైఖరి ఎక్కువగా ఉందని ఐక్యరాజ్యసమితి పేర్కొనడం ఇక్కడ మనం గమనించవలసిన విషయం. వరల్డ్ పాపులేషన్ రెవ్యూ ప్రకారం ప్రపంచంలో కనీసం 15యేళ్లు నిండిన స్త్రీ, పురుషులందరి అక్షరాస్యత రేటు 86.3శాతం పురుషులలో అక్షరాస్యత రేటు 90 శాతం ఉండగా, స్త్రీలలో కొంచెం తక్కువగా 82.7శాతంగా ఉంది. అయితే దేశానికి, దేశానికి భారీ తేడాలు ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో దాదాపు 96 శాతం లేదా అంతకంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును కలిగి ఉండగా దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటుఅక్షరాస్యత రేటు 65శాతంమాత్రమే. అక్షరాస్యతలో లింగ అంతరం కూడాఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 78.1 కోట్ల మందిలో ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలు యునెస్కో అంచనావేసింది. ఐదుగురు పెద్దలలో ఒకరు ఇప్పటికీ నిరక్షరాస్యులు. వీరిలో దాదాపు మూడింట రెండువంతుల మంది స్త్రీలు. తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో ఈ అసమానత ప్రత్యేకంగా గమనించవచ్చు.



పురుషులు పనికి వెళ్లేటప్పుడు మహిళలు తరుచుగా ఇంట్లోనే ఉండి ఇల్లు, పిల్లలను చూసుకోవాలని భావిస్తున్నారు. కొవిడ్ మహమ్మారి పరిణామాలు ఈ సమస్యలను మరింత దిగజార్చాయి. రష్యా, పోలాండ్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్థాన్, కజికిస్థాన్, క్యూబా, తజికిస్థాన్, అజర్‌బైజాన్, బెలారస్, కిర్గిజస్థాన్ దేశాలు శత శాతం అక్షరాస్యతను కలిగి ఉండగా చాడ్ (27శాతం) మాలి (31శాతం) బుర్కినా ఫాసో (34 శాతం), దక్షిణ సూడాన్ (35శాతం), అఫ్ఘానిస్థాన్ (37శాతం), సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (37శాతం) నైజర్ (38శాతం), సోమాలియా (41శాతం), గినియా (45 శాతం), బెనిన్ (47శాతం) దేశాల్లో తక్కువ అక్షరాస్యత ఉంది. అత్యల్ప అక్షరాస్యత కలిగిన దేశాలు చాలా వరకు దక్షిణాసియా, పశ్చిమాసియా, సబ్‌సహారా ఆఫ్రికాలో ఉన్నాయి. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ వారు విడుదలచేసిన డేటా ప్రకారం 2021 నాటికి మనదేశ సగటు అక్షరాస్యత 77.70శాతంగా ఉంది. ఇందులో పురుషుల వాటా 84.70 శాతం కాగా స్త్రీలు 70.30 శాతంగా ఉన్నారు. 2019-21లో జాతీయ ఐదవ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించిన గణాంకాలు 15నుండి49మధ్య వయస్సు పురుషులలో 87.4శాతం, మహిళలలో 71.5 శాతం అక్షరాస్యత ఉందని చెప్తున్నాయి. 2011జనాభా లెక్కలు దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్లమంది అక్షరాస్యులు ఉన్నారని నివేదించింది. వీరిలో పురుషులు 43.46 కోట్లు. కాగా మహిళల 32.8శాతం కోట్లమంది ఉన్నారు. దేశ అక్షరాస్యతా శాతం 72.9శాతం, వీరిలో పురుషుల అక్షరాస్యత 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యత 64.64 శాతం. ఇది జాతీయ స్థాయిలో 16.25 శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని సూచిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో 73.5శాతం, పట్టణ ప్రాంతంలో 87.7 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతంలో 20.9శాతం ప్రాథమిక స్థాయి, 17.2శాతం అప్పర్ ప్రైమరీ, 24.9శాతం హైయర్ సెకండరీ, 5.7 శాతం గ్రాడ్యుయేషన్ చదివిన వారున్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయి 14.7శాతం, ఉన్నతస్థాయి14శాతం, సెకండరీ స్థాయి 35.8శాతం గ్రాడ్యుయేషన్ స్థాయి 21.7శాతం చదివినవారు ఉన్నారు. రాష్ట్రాల వారిగా చూసుకుంటే కేరళ 96.2శాతంతో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరన ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యత72.8శాతం వీరిలోపురుషుల అక్షరాస్యత 80.5శాతం, మహిళల అక్షరాస్యత 65.1శాతంగా ఉంది. ●

# రాష్ట్రపతి, ప్రధాని జోక్యానికి వైద్యుల లేఖ

## కోల్‌కతా వైద్యుల నిరవధిక ఆందోళన



**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** ట్రైనీడాక్టర్ హత్యాచారం ఘటనపై తీవ్రనిరసనలు వ్యక్తంచేస్తూ నిరవధిక ఆందోళనలుచేస్తున్న వైద్యులు, సిబ్బంది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీలకు జోక్యం చేసుకోవాలంటూ లేఖ రాసారు. ముందురోజు చర్చలకు మేం సిద్ధమేనని చెప్పిన వైద్యులు చర్చలను ప్రత్యక్షప్రసారం చేయాలని డిమాండ్ చేసారు. 30 మంది వస్తామని చెప్పినా ప్రభుత్వం 15 మందికి మాత్రమే అనుమతించడంతో చివరకు వైద్యులు సైతం అంగీకరించి ప్రత్యక్షప్రసారంపై మొండిపట్టు పట్టారు. ముందురోజు రెండుగంటలపాటు సమావేశం హాలులో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే కూర్చుని వేచి చూసారు. కావాలనే కుట్రలు పన్నుతున్నారని, ఇదంతా తెరవెనుక కొన్ని శక్తులుండి నడిపిస్తున్నాయని మమతా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవి తనకు ముఖ్యం కాదని, రాష్ట్రప్రజల సంక్షేమం కోసం ఈ కుర్చీని వదులుకునేందుకు తాను సిద్ధమేనని బహిరంగ ప్రకటన చేసిన తర్వాత కూడా వైద్యులు తమ ఆందోళనను విరమించకుండా కొనసాగించడంపై టిఎంసి కేడర్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఇపుడు రాష్ట్రపతి, ప్రధాన మంత్రులకు డాక్టర్లు లేఖలు రాయడంపైనా టిఎంసి మండిపడుతోంది. చర్చలకు మేం సిద్ధమని చెప్పి మాటమారుస్తున్నారన్న వాదన బలంగా వస్తోంది. నాలుగుపేజీల లేఖలో డాక్టర్లు మీముందుకు మా సమస్యలు తెస్తున్నామని, దేశ ప్రధానిగా మీరే న్యాయం చేయాలంటూ వారు లేఖలో పేర్కొన్నారు. హెల్త్‌కేర్ నిపుణులు బెంగాల్‌ప్రభుత్వ పరిధిలో నిర్భయంగా విధులు నిర్వహించలేనిపరిస్థితులు తలెత్తాయని వారు లేఖలో వివరించారు. రాష్ట్రపతి ప్రధానమంత్రితోపాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్; ఆరోగ్యశాఖ మంత్రి జెపినడ్డాలకు సైతం లేఖలు రాసారు. సంస్థాగతంగా కూడా మాకు హెచ్చరికలు ఎదురవుతున్నాయని, బెదిరింపులు వస్తున్నాయని, హింస విధ్వంసం వంటివి తమ నిరసనలపై జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. అంధకారంలో ఉన్న తామంతా మీ జోక్యంతోనే వెలుతురు చూడగలుగుతామని వారు విశ్వాసం ప్రకటించారు. కాగా కోల్‌కత్తా సంఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా గతంలో స్పందించారు. ఇలాంటిఘోరమైన సంఘటనను చూసి చలించిపోయానని నిర్భయ సంఘటన జరిగి 12 ఏళ్ల తర్వాత కూడా ఇప్పటికీ లెక్కలేనని అత్యాచారాలు నమోదవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. వీటన్నింటినీ కట్టడిచేసేందుకు కఠిన యంత్రాంగం అవసరమన్నారు. ఇదిలా ఉంటే రెండు గంటలపాటు వేచి ఉన్నప్పటికీ వైద్యులు రాకపోవడంపై మమతా బెనర్జీ తీవ్రంగా పరిగణించారు. వారికి బయటినుంచి సూచనలు అందుతున్నాయని, ముగ్గురిలో ఇద్దరు బయటి సూచనలను పాటిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. మాకు అన్నీ తెలుసునని, అన్నీ చూసామని మీడియా మిత్రులుసైతం రికార్డు చేసారని మమతా బెనర్జీ అన్నారు.

# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 13:** ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో తెలుగు యాత్రికులు చిక్కుకు న్నారు. ఈ నెల 11నుంచి వారు అక్కడే ఉండి పోయారు. ఎపి, తెలంగాణ నుంచి సదరన్ ట్రా వెల్స్ ద్వారా 18 మంది వెళ్లారు. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగు పయనమయ్యారు. నలుగురు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడడంతో కేదార్‌నాథ్, బద్రీనాథ్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరు, విజయనగరానికి చెందిన ఇద్దరు యాత్రికులు కేదార్‌నాథ్‌లోనే చిక్కుకుపోయారు. వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి కూల వాతావరణం కారణంగా అక్కడ హెలికాప్టర్ సర్వీసులను నిలిపివేశారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికుల్ని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకువచ్చేందుకు ఎపి మంత్రి నారాలోకేష్ చర్యలు చేపట్టారు. చిక్కుకుపోయిన తమను రక్షించాలంటూ పలువురు యాత్రికులు ఎక్స్ ద్వారా మంత్రిని కోరారు. భోజనం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అందరూ సురక్షితంగా ఎపికి తిరిగివచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని, ఈ లోపు వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామన్నారు. కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరోవైపు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులతో టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడారు. అధికారులతో మాట్లాడామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని చెప్పారు.

యాత్రికుల ఇబ్బందులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్‌తో కలిశెట్టి మాట్లాడారు. వారిని రక్షించాలని రెసిడెంట్ కమిషనర్‌కు విజప్తి చేశారు. యాత్రికుల్లో పలువురు ప్రాణాపాయస్థితిలో ఉన్నారని, వారిని హెలికాప్టర్లలో తరలించాలని కోరారు.

# హత్యాచార నిందితునికి నార్కో పరీక్ష?

## కోల్‌కతా వైద్యురాలి కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో దర్యాప్తు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కి నార్కో అనాలసిస్ పరీక్ష నిర్వహించాలని సిబిఐ భావిస్తోంది. ఇందుకు అనుమతి కోరుతూ ఇప్పటికే సిబిఐ అభ్యర్థన దాఖలు చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి ఇప్పటికే పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన లై డిటెక్టర్ పరీక్ష వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే అందులో సంజయ్ తాను ఏ తప్పు చేయలేదని చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. తాను వెళ్లేసరికే ఆ వైద్యురాలు చనిపోయి ఉందని, తాను భయంతో పారిపోయానని అతడు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో నిజనిర్ధారణ కోసం అతడికి నార్కో పరీక్షలు నిర్వహించాలని సిబిఐ భావిస్తున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు. సంజయ్ రాయ్‌తో పాటు ఈ కేసులో అరెస్టయిన ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు ఇటీవల పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. నార్కో అనాలసిస్ అనేది గ్రీకు పదమైన నార్కో నుంచి వచ్చింది. ఈ పరీక్షలో భాగంగా వ్యక్తి శరీరంలోకి ఓ ఔషధాన్ని ఎక్కిస్తారు. దీన్నే ట్రూత్ సీరం అని కూడా అంటారు. ఆ వ్యక్తి వయసు, ఆరోగ్యం, భౌతిక స్థితి ఆధారంగా ఔషధ డోసును ఇస్తారు. ఇది ఇచ్చిన కొన్ని సెకన్లలోనే ఆ వ్యక్తి స్పృహ కోల్పోతాడు. ఈ సమయంలో వ్యక్తి నాడీ వ్యవస్థను పరమాణు స్థాయిలో ప్రభావితం చేస్తారు. ఆ సమయంలో దర్యాప్తు అధికారులు అడిగే ప్రశ్నలకు నిందితుడు తేలికగా సమాధానాలు వెల్లడిస్తాడు. స్పృహలో ఉన్నప్పుడు చెప్పని విషయాలను స్వేచ్ఛగా బహిరంగపరుస్తాడు. ఆ సమయంలో అతడి పల్స్, బిపిని నిపుణులు అనుక్షణం పర్యవేక్షిస్తారు. ఒకవేళ అవి పడిపోతున్నట్లు గ్రహిస్తే వెంటనే నిందితుడికి ఆక్సిజన్ అందిస్తారు. పాలిగ్రాఫ్, నార్కో అనాలసిస్ టెస్టులకు ఆ వ్యక్తి అంగీకారం తప్పనిసరి.



# సిక్కు అల్లర్ల కేసులో నిర్దోషిని

## కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లకు మరింత ఆజ్యం పోసినట్లు కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై ఆరోపణలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురుద్వార్ వద్ద జరిగిన మూడు హత్యలు, అల్లర్లతో తనకు ఎలాంటి సంబంధం లేదని టైట్లర్ కోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణ ప్రారంభం కావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇది చాలా దురదృష్టకరం. ఒక శక్తిమంతమైన వ్యక్తి వ్యవస్థ మొత్తాన్ని ఎలా నిర్వీర్యం చేయగలరు అనేందుకు ఇదే నిదర్శనం. త్వరలో విచారణ ముగిసి నిందితులకు జైలుశిక్ష పడుతుంది అని అడ్వకేట్ హర్విందర్ సింగ్ ఫూల్కా విలేకరులతో పేర్కొన్నారు. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు అక్టోబరు 3కు వాయిదా వేసింది. ఇందిరాగాంధీ హత్యానంతరం 1984లో సిక్కులకు వ్యతిరేకంగా అల్లర్లు చెలరేగాయి. అయితే కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్ అల్లరిమూకలను రెచ్చగొట్టినట్లు ఆరోపణలున్నాయి. సిబిఐ దాఖలు చేసిన చార్జిషీటులో సైతం ఇదే పేర్కొంది. అల్లర్ల సమయంలో టైట్లర్ గురుద్వార్ సమీపంలోని అల్లరిమూకలను రెచ్చగొట్టారని దీంతో వారు గురుద్వార్‌కు నిప్పు పెట్టడంతో పాటు ముగ్గురు సిక్కులను హత్య చేసినట్లు సిబిఐ చార్జిషీటులో వెల్లడించింది. ఇక ప్రత్యక్ష సాక్షులు ఇచ్చిన వాంగ్మూలంలోనూ ఇదే విషయం స్పష్టమైంది. దీంతో ఆయనపై అభియోగాలు మోపేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టు భావించింది. దీంతో రెండు వారాల క్రితం అభియోగపత్రాలు దాఖలు చేయాలని ఆదేశించింది.

# పోర్టుబ్లయర్ కొత్తపేరు 'శ్రీవిజయపురం'





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఈశాన్యరాష్ట్రంలోని అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్టుబ్లయర్ పేరును మారుస్తూకేంద్రం నిర్ణయం తీసుకుంది. పోర్టుబ్లయిర్‌ను ఇకపై శ్రీవిజయపురంగా నామకరణంచేసినట్లుకేంద్ర హోం మంత్రి అమిత్‌షా తన సోషల్‌మీడియా ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామ్రాజ్యవాద పాలకులమూలాలు ఇకపై కొనసాగకూడదన్న ధృక్పథంతో స్వతంత్ర భారతావనిలో ఈచరిత్రాత్మక కార్యాచరణ అమలుచేస్తున్నారని చెప్పారు. అందువల్లనే నేడు పోర్టుబ్లయర్‌ను శ్రీవిజయపురంగా నామకరణంచేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకులనుంచి అండమాన్ నికోబార్ దీవులకు స్వాతంత్ర్యం లభించడం విజయంగా భావించి అందుకు గుర్తుగానే శ్రీవిజయపురంగా నామకరణం చేస్తున్నట్లు అమిత్‌షా వెల్లడించారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో అండమాన్ నికోబార్ దీవులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. చోళరాజుల హయాంలో ఈ ప్రాంతాన్ని తమ నావికాదళ స్థావరంగా వినియోగించారని, ప్రస్తుతం వ్యూహాత్మక, అభివృద్ధి లక్ష్యాలకు ఈప్రాంతం వేదిక కానున్నదని అమిత్‌షా అన్నారు.

అంతేకాకుండా ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోష్ దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారని, ఇక్కడి సెల్యులర్ జైలులోనే వీర్‌సావర్కర్, ఇతర స్వాతంత్ర్య ఉద్యమకారులు దేశ స్వాతంత్ర్యం కోసం జైలుజీవితం గడిపారని ఈ ప్రాంతానికి స్వాతంత్రోద్యమ చరిత్రతో ఎంతో అనుబంధం ఉందని అమిత్‌షా అన్నారు. అందువల్లనే బ్రిటిష్ కాలంనాటి పేర్లను తొలగించి ఈ చరిత్రాత్మక ప్రాంతానికి నిరంతరం గుర్తుండే విధంగా శ్రీవిజయపురం అని పేరు పెట్టారని హోంమంత్రి తెలిపారు.

# రిజర్వేషన్ల ఎత్తివేత యోచన కాంగ్రెస్ నేత రాహుల్‌దే

**జైపూర్, సెప్టెంబరు 13:** కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు భారత్ గురించి చెడుగా మాటాడటం అలవాటుగా మారిందని కేంద్రమంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ వ్యవస్థలను కూడా ఆయన తూలనాడుతుంటారని అన్నారు. కేంద్ర మంత్రి శుక్రవారం రాజస్థాన్‌లోని దౌసాలో మీడియా ప్రతినిదులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరగని పక్షంలో విపక్షాలకు అన్ని సీట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బిజెపి రిజర్వేషన్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాల ప్రజల్లో రాహుల్‌గాంధీ గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు. అసలు రిజర్వేషన్లను తొలగించాలనే ఆలోచన రాహుల్‌గాంధీ మెదడులో ఉందనే విషయం ఇప్పుడు వెల్లడైందని మంత్రి పేర్కొన్నారు. కాగా, రిజర్వేషన్ల తొలగింపుపై

## కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్




కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలను బిజెపి ఎంపి తేజస్విసూర్య తప్పుపట్టారు. తేజస్వి బెంగళూరులో శుక్రవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రిజర్వేషన్ల తొలగింపుపై రాహుల్ వ్యాఖ్యలు ఆందోళనకరమని చెప్పారు. రాహుల్‌గాంధీ ఎవరెవరితో సమావేశమవుతున్నారో చూస్తే విస్మయం కలుగుతున్నదన్నారు. భారత్ వ్యతిరేకి ఇల్హర్ ఒమర్‌తో రాహుల్ భేటీ అయ్యారని, ఖలిస్తాన్, పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ ఏజెంట్లతో ఆయన సమావేశాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాహుల్‌గాంధీ ఓ రోజు ఉగ్రవాదులతో సమావేశమైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. కాగా, కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ అమెరికా పర్య టనలో కేంద్రప్రభుత్వం సహా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లక్ష్యంగా విమర్శలు గుప్పించడం పట్ల కాషాయ నేతలు భగ్గు మన్నారు. విదేశీ గడ్డపై దేశాన్ని అవమానించడం రాహుల్‌కు అలవాటుగా మారిందని మండిపడుతున్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దినేష్ శర్మ స్పందిం చారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు భారత్ ఎకానమీ ప్రపం చంలో 11వ స్థానంలో ఉండగా ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద 5వ ఎకానమీగా ఎదిగిందని అన్నారు.

# ఆరుగురు బ్రిటిష్ దౌత్యవేత్తలపై రష్యా వేటు



**మాస్కో, సెప్టెంబరు 13:** గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పుపొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. 'ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూడచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్పటివరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంలో ఇతర బ్రిటన్ దౌత్యవేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

మాస్కోలోని బ్రిటిష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో పాటు దేశ ప్రజలకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పందన లేదు. స్పందించలేదు. కాగా గూఢచర్యలం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్కరించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈ వియంలో రష్యా రాయబారికి కూడా సమన్లు పంపి, ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# పంజాబ్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

## రూ.1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం స్వాధీనం

## ఏడు కోట్లకుపైబడిన నగదు ఉన్న 24 బ్యాంకు ఖాతాల స్తంభన



**చండీఘర్, సెప్టెంబరు 13:** పంజాబ్‌పోలీస్ విభాగంలోని యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విభాగం డ్రగ్ఇన్‌స్పెక్టర్ శిశన్ మిట్టల్‌ను అరెసు చేసింది. అనరకమ ఫార్మాక్యూటికల్స్, మెడికల్ స్టోర్స్‌కు సంబంధించి ఆయనకు ఉన్న సంబంధాలపై దర్యాప్తుచేసిన ఎఎన్‌టిఎఫ్ ఆతడిని అరెస్టుచేయడంతోపాటు ఆయననుంచి 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, ఇతర విదేశీ కరెన్సీ, 24 బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. అలాగే ఈ బ్యాంకు ఖాతాల్లో 7.09 కోట్లు నగదు ఉన్నట్లు కూడా గుర్తించింది. అక్రమ ఫార్మా సంస్థలకు డ్రగ్ స్మగ్లింగ్‌లో సహకరిస్తున్నట్లు ఆయనపై అభియోగాలున్నాయి. అలాగే డ్రగ్స్ ద్వారా వచ్చిన సొమ్మును బినామీ ఖాతాలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు తెలిపారు. వారి కుటుంబీకులు, బంధువుల పేరిట బినామా ఖాతాలకు మళ్లించాడన్న ఆరోపణలు ఉన్నాయి. శిషన్ మిట్టల్‌ను అరెస్టుచేయడంద్వారా పోలీసులు 1.49 కోట్ల నగదు, 260 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటికితోడు 24 బ్యాంకుఖాతాల్లో కూడా 7కోట్లకు పైబడి నగదు ఉన్నట్లు గుర్తించి ఖాతాలను స్తంభింపచేసారు. మొహాలిలోని సాస్ నగర్ ఏరోసిటినుంచి శిశన్ మిట్టల్‌ను అరెస్టు చేసినట్లు ఎఎన్‌టిఎస్ అధికారులు తెలిపారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో పోలీసు టీమ్‌లు ఎఎన్‌టిఎఫ్ మొత్తం ఈ కేసును దర్యాప్తుచేసాయని అన్నారు. పంజాబ్, హర్యానా, చండీఘర్‌లలో నిర్వహించిన దాడుల్లో ఈమొత్తం బయటపడిందని డిజిపి చెప్పారు. మరో రెండు బ్యాంకు లాకర్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. డ్రగ్ స్మగ్లర్లతో ఈ ఇన్‌స్పెక్టర్‌కు నిరంతర సంబంధాలున్నాయని, జైళ్లలో ఉన్నవారినుంచి కూడా సంబంధాలున్నాయని, వారి డ్రగ్‌నెట్‌వర్క్‌ను బయటి ప్రాంతంలో విస్తరించేందుకు సహకరించాడని డిజిపి చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా తరచూ విదేశాలకు వెళుతుండేవాడని, ఇందుకోసం ఎక్స్ ఇండియా శెలవును వినియోగించేవాడని తెలిపారు. అరెస్టుకాకుండా ముందస్తు బెయిల్‌కు దరఖాస్తుచేసుకున్నాడని, సెషన్స్ కోర్టు ఆతని ముందస్తుబెయిల్‌ను తిరస్కరించిందని అన్నారు. కేసు వివరాలను స్పెషల్ డిజిపి కులదీప్‌సింగ్ వెల్లడించారు. బంగారం, నగదుతోపాటు 515 యుఎఇ దిర్‌హమ్‌లను కూడా స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా ఈ అక్రమార్జనలతో ఆస్తులుకూడబెట్టుకున్నాడని తేలింది. జిరాక్‌పూర్‌లో రెండుకోట్ల విలువైన ఫ్లాట్లు, దబ్వాలిలో 40 లక్షల విలువైన ఫ్లాట్‌కూడా ఉందని తెలిపారు. భారతీయ న్యాయసంహిత పరిధిలోరనిసెక్షన్ 111, సెక్షన్ 59, సెక్షన్ 29ల పరిధిలోకేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఎన్డీపిఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద కూడా కేసులు నమోదయ్యాయి. ఆరోపణలు రుజువయితే కఠిన కారాగారశిక్ష ఉంటుంది.

# 50 మందిని మోసగించిన కేసులో.. నిత్యపెళ్లి కూతురుకు మద్రాస్ హైకోర్టు బెయిల్


**చెన్నై, సెప్టెంబరు 13:** పెళ్లి పేరుతో సుమారు 50 మందిని మోసగించిన కేసులో అరెస్టయిన ఈరోడ్ జిల్లాకు చెందిన యువతి సంధ్యకు మద్రాసు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుప్పూరు జిల్లా తారాపురానికి చెందిన మహేష్ అరవింద్ అనే యువకుడు ఆన్‌లైన్‌లో వధువు కోసం అన్వేషిస్తుండగా సంధ్యతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత వారు వివాహం చేసుకున్నారు. సంధ్యకు పెళ్లి సమయంలో మహేష్ అరవింద్ కుటుంబీకులు 12 సవర్ల నగలు కానుకగా ఇచ్చారు. కొద్దిరోజులపాటు సవ్యంగా సాగిన వీరి కాపురం ఉన్నట్టుండి మలుపు తిరిగింది. సంధ్య ఫోన్‌లో పలువురు యువకులతో అశ్లీలంగా తీసుకున్న ఫొటోలో కనిపించడంతో మహేష్ దిగ్భ్రాంతి చెందాడు. ఆ విషయమై ఇద్దరూ గొడవపడ్డారు.

ఆ నేపథ్యంలో ఉన్నట్టుండి సంధ్య ఇంటి నుంచి పారిపోవడంతో మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుప్పూరు పోలీసుల విచారణలో సంధ్య పారిశ్రామికవేత్తలు, ఇంజినీర్లు సహా సుమారు 50 మందిని పెళ్లి చేసుకొని నగలు, నగదు దోచుకుని మోసగించినట్లు వెల్లడైంది. సంధ్యను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఆమె బెయిలు కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసింది. అందులో తనను అరెస్టు చేసి రెండు నెలలు గడిచినా పోలీసులు ఇంకా చార్జిషీటు దాఖలు చేయలేదని, ఈ కారణంగా తనకు బెయిల్ ఇవ్వాలని కోరింది. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి పి.ధనపాల్ ఆమెకు బెయిల్ మంజూరు చేశారు.

## రేషన్ కుంభకోణంలో ఇడి దాడులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 13:** పశ్చిమబెంగాల్‌లో తలెత్తిన రేషన్ కుంభకోణానికి సంబంధించి ఈడీ అధికారుల బృందాలు ఏకకాలంలో విభిన్న ప్రాంతాల్లో దాడులునిర్వహించారు. ఈడీ అధికారులు రేషన్ షాపు ట్రేడర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నివాసాలు, ఒక సహకార బ్యాంకు బ్రాంచిలలో సోదాలు నిర్వహించారు. జోయ్‌నగర్, దేగంగా, కల్యాణి, బసంతి ప్రాంతాల్లో ఈదాడులు ఎక్కువగా జరిగాయి. రేషన్ పంపిణీ వ్యవస్థలో కోట్లాది రూపాయలు కుంభకోణం జరిగిందని పేర్కొంటూ అందిన ఫిర్యాదులపై ఈడీ గత ఏడాది అక్టోబరులో ఆహార మంత్రి జ్యోతిప్రియ మాలిక్‌ను అరెస్టుచేసింది. గత జులైలో కూడా ఈడీ పది ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. షేక్ షాజహాన్, బకిబుర్ రహమాన్, అనిసుర్‌రహమాన్, బారిక్ బిశ్వాస్ అందరిఇళ్లలోను దాడులుసోదాలు నిర్వహించింది. వీరంతా కూడా మంత్రి మాలిక్‌కు సన్నిహిత సహచరులేనని తేలింది.


# దిగిరానున్న పెట్రో,డీజిల్ ధరలు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ముడిచమురుధరలు తగ్గుతుండటంతో దేశీయ మార్కెట్లలో పెట్రోడీజిల్‌ధరలు కూడా తగ్గుతాయని నిపుణులు అంచనాలు వేస్తున్నారు. ఇంధన శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ కూడా ఇదే సంకేతాలిచ్చారు. నిన్నమొన్నటి వరకూ బ్యారెల్‌ముడిచమురు 80 డాలర్లకంటే ఎక్కువగా ఉండేది.గతంలో 112 డాలర్లు కూడా నడిచిన సందర్భాలున్నాయి. అటువంటిది ఇపుడు బ్యారెల్‌ముడిచమురు 70నుంచి 72 డాలర్లవద్దనే ధరలు కొనసాగుతున్నాయి.2021 డిసెంబరు తర్వాత బ్యారెల్‌ముడిచమురుధరలు 70డాలర్ల దిగువకు చేరుతున్నట్లు అంచనాలున్నాయి. రష్యానుంచి తక్కువధరకు వస్తున్నందున భారత్ మరింత ఎక్కువ దిగుమతులు చేసుకుంటున్నట్లు జైన్ తెలిపారు. పరిస్థితి ఇదేవిధంగా మరికొన్నిరోజులు కొనసాగితేదేశంలో పెట్రోలు,డీజిల్‌దరలు తగ్గుతాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్‌శాఖ కార్యదర్శి పంకజ్‌జైన్ తెలిపారు. అంతర్జా తీయ మార్కెట్లలో చమురు ధరలు తగ్గడానికి ప్రధాన కారణం చాలా దేశాల్లో ఏర్పడిన ఆర్థిక మందగమనమే. అయితే తగ్గుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని ఎపెక్ ప్లస్ దేశాలు చమురు ఉత్పత్తిని తగ్గించాలని నిర్ణయించాయి. అయితేభారత్ మాత్రం ఉత్పత్తిని పెంచాలనే కోరుకుంటున్నది. ఇటీవలికాలంలోనే భారత్ ఎక్కువగారష్యానుంచి ముడిచమురును దిగుమతిచేసుకుంటున్నది.రష్యా తర్వాత ఇరాక్, సౌదీ అరేబియానుంచే ఎక్కువ దిగుమ తులున్నాయి. చమురు దిగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా నిలిచింది. దేశంలోని మొత్తం చమురు వినియోగంలో 80శాతం విదేశాలనుంచి దిగుమతి అవుతున్నదే కావడం గమనార్హం.

# 17 నుంచే పితృపక్ష కాలం

## అక్టోబరు 2వరకూ శ్రాద్ధక్రతువులకు మూలం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** హిందూ కేలండర్‌లో అత్యంత పవిత్ర దినాలుగా భావించే పితృపక్ష కాలం సమీపించింది. ఈ పక్షంరోజుల్లోనే కుటుంబంలోని దివంగత పెద్దలకు శ్రాద్ధక్రతువులు నిర్వహిస్తారు. ఈనెల 17వ తేదీనుంచి అక్టోబరు రెండోతేదీ బుధవారం వరకూ ఈ పితృపక్షకాలం కొనసాగుతుంది. పౌర్ణమి తిథి ఘడియలు పితృపక్ష ఆగమనానికి సూచకంగా భావిస్తారు. అలాగే అమావాశ్యతిథిని పితృపక్షం ముగుస్తున్నట్లు పరిగణిస్తారు. ఈకాలంలోనే శ్రాద్ధక్రతువులు జరుగుతాయి. దివంగత పెద్దలకు ఆహారం, మంచినీరు, ప్రార్థనలు చేస్తారు. ఈ క్రతువులు నిర్వహించడంద్వారా తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని భావిస్తారు. కుటుంబంలో పెద్దకుమారుడు లేదా ఆ కుటుంబంలోని పురుష సభ్యుడు ఈక్రతువులను నిర్వహిస్తారు. ఒక వ్యక్తి జన్మతహా పితృదోషం ఉన్నట్లు గుర్తిస్తే ఈ శ్రాద్ధ క్రతువులు నిర్వహిస్తే పోతుందని భావిస్తారు. నల్లనువ్వులతోకూడిన బియ్యంపిండి ఉండలుగా చేసి పిండప్రధానం చేస్తారు. నిరుపేదలకు అన్నదానం, నదీతీరాల్లో తర్పణాలు వంటివి చేస్తారు. ఈ సమయంలోనే జలం, నల్లనువ్వులను వదులుతారు. దీనితో పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూరుతుందని హిందూమతంలో ప్రగాఢ విశ్వాసం. సాంప్రదాయం ఆచారంగా వస్తోంది. 17వ తేదీ పూర్ణిమ శ్రాద్ధ, 18వన ప్రతిపాద శ్రాద్ధ, 19న ద్వితీయ శ్రాద్ధ, 20వ తేదీ తృతీయ శ్రాద్ధ, 21న చతుర్తిశ్రద్ధలతోపాటు 21వ తేదీనే మహా భరణి, 22వ తేదీ పంచమి శ్రద్ధ, 23న షష్టిశ్రాద్ధ, 23వతేదీనే సప్తమి శ్రద్ధ, 24న అష్టమి శ్రాద్ధ, 25న నవమి, 26న దశమి, 27న ఏకాదశి శ్రాద్ధతిథులుగా భావిస్తున్నారు. 29న ద్వాదశి శ్రాద్ధ, 29న మాఘ శ్రాద్ధ, అక్టోబరు ఒకటవ తేదీ మంగళవారం చాతుర్దశి శ్రాద్ధ, రెండవ తేదీ బుధవారం సర్వపిత్రు అమావాస్యలుగా ఉన్నట్లు పురాణ పండితులు పేర్కొంటున్నారు.

# మహిళల మనోభావాలను కించపరుస్తున్న బిఆర్ఎస్ నేతలు


శుక్రవారం మినిస్టర్ క్వార్టర్‌లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన శోభారాణి తదితరులు

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చర్య తీసుకోవాలి
### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం
### అందజేసిన శోభారాణి

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సమాజంలో సగభాగమైన మహిళల మనోభావాలను బిఆర్ఎస్ నేతలు కించబరుస్తున్నారని రాజ్యాంగంపై ప్రమాణం చేసి ప్రజలందరి హక్కులను పరిరక్షిస్తానని ప్రమాణం చేసిన కౌశిక్‌రెడ్డి మహిళలను కించపరిచేలా చీరె, గాజులతో రాజకీయాలు చేశాడని ఆయ నపై అనర్హతవేటు వేసి అసెంబ్లీ నుంచి బయటకు పంపాలని మహిళా కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రుశోభారాణి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి కోరారు. శుక్రవారం మినిస్టర్ క్వార్టల్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి కలిసి వినతి పత్రం ఇచ్చారు. తెలంగాణలోని కోటిన్నరకు పైగా మహిళను కించపరుస్తూ పాడికౌశికర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ తన సహచర ఎమ్మెల్యేలకు చీరగాజులు పంపిస్తా అంటూ మీడియా ముఖంగా ప్రకటన చేశారని ఆయనను డిస్క్వాలీఫై చేయాలని ఆమె కోరారు. మహిళలను తక్కువగా చాతగాని వారిగా ఎమ్మెల్యే చూపడానికి మహిళలు ధరించే చీరగాజులును పంపుతూ అవమాన పరిచారని ఆమె పేర్కొ న్నారు. రాష్ట్రంలోకి వలస వచ్చిన వారిపై మాట్లాడినారు బిఆర్ఎస్ పార్టీ పాడి కౌశిక్‌రెడ్డితో మాట్లాడి స్తుందా లేకపోతే కెసిఆర్‌కు తెలియకుండా మాట్లాడు తున్నారా ఒకసారి చెప్పాలి అని ఆమె ప్రశ్నించారు.

పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ మాటాడుతున్నటువంటి మహిళలను కించబరుస్తున్న విధానంకానీ, తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల నుంచి బతుకు దెవురువు కోసం వలసవచ్చిన వారి గురించి ఆయన మాట్లాడే తీరుపై కెసిఆర్ స్పందించాలని ఆయన అన్నారు. కెసిఆర్‌గాని హరీష్‌రావు గానీ స్పందించకపోతే వాళ్లే మాట్లాడిస్తు న్నట్లుగా అనుకోవాల్సి వస్తుందని ఆమె అన్నారుజ. ఒకవేళ బిఆర్ఎస్‌కు సంబంధంలేకుండా పాడికౌశిక్‌రెడ్డి మాట్లాడితే పాడి కౌశిక్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరిం చాలని ఆమె డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఉండి గౌరవ ఎమ్మెల్యేస్థానంలో ఉండి మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డికి మేం మొన్ననే చూపించాంచెప్పు దెబ్బలు తింటావని చెప్పాం అని ఆమె హెచ్చరిక చేసింది. మేం ఒకటే బిఆర్ఎస్ నాయకులకు చెబుతున్నాయం ఒకరేమో బస్సులో ఎక్కి క్యాబరే డ్యాన్స్ చేయాలని మహిళపట్ల అసహ్యంగా మాట్లాడుతారు. మరొకరు మహిళల కట్టు బొట్టును చాతగాని తనంకు ప్రతీకగా చూపే ప్రయత్నం చేస్తారు. వీళ్ళందరికి బుద్ది రావాలంటే మహి ళలు ఎదరుదెబ్బతగలడానికి మహిళలు తిరగబడే అవ కాశం ఉంటుందని ఆమె జోస్యం చెప్పారు. సమాజాన్ని గౌరవించలేని నాయకుడు చట్టసభల్లో ఉండరాదని అందుకే వారిని శాసనసభ్యులుగా అనర్హత వేటువేసి తొల గించాలని ఆమె కోరారు. గడ్డం ప్రసాద్‌ను కలిసిన వారిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత, కాంగ్రెస్ అధికార ప్రతినిధి భవానిరెడ్డి, సంధ్యారెడ్డి, కార్పొరేటర్ పారిజాతంరెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాలకు హాజరుకండి
### కేంద్రమంత్రులు అమిత్‌షా, షెకావత్, కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు సిఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలంటూ నలుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం లేఖలు పంపించారు.

1948, సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

## బిఆర్ఎస్ నిజస్వరూపం బయటపడింది
### కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఓట్లకోసమే ఆంధ్ర సెంటిమెంట్ రాజకీయాలు చేసి పబ్బం గడుపుకున్నారని నేడు బిఆర్ఎస్ అసలు నిజస్వరూపం బయటపడిందని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ ఆరోపించారు. బతకడానికి వచ్చావంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆమె ఖండించారు. గతంలో కెసిఆర్ ఆంధ్రావారి కాలికి ముల్లు కుచ్చితే పంటితో తీస్తా అంటూ ఓట్లు వేయించుకున్నారని ఇప్పుడు అధికారం కోల్పోగానే బిఆర్ఎస్ ప్రాంతీయబేధాలు రెచ్చగొట్టి ఆంధ్రావారిని అనిశ్చితికి గురిచేసేలా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. మహిళ వస్త్ర ధారణను కూడా పాడికౌశిక్‌రెడ్డి చాతగాని తనంకు ఒక సంకేతంగా చూపుతూ అవమానపరిచేలా తోటి సహచర ఎమ్మెల్యేలకు వాటిని పంపడం కేవలం హైదరాబాద్ గొప్పతనాన్ని తగ్గించడానికి ఇక్కడ అల్లర్లు సృష్టించడానికి చేసే ఒక నీచమైన కుట్రకోణం అని ఆమె అభిప్రాయపడ్డారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలనచూసి ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు పన్నుతూ వారి మనుగడకోసం విన్యాసాలు చేస్తున్నదని ఆమె ఆరోపించారు.


అభివాదం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు జి.చెన్నయ్య, బత్తుల రాంప్రసాద్ తదితరులు

## ఎస్సీ వర్గీకరణ కోసం నియమించిన మంత్రుల కమిటీని రద్దు చేయాలి
### జ్యుడిషియల్ కమిటీని నియమించాలి
### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాత్రికిరాత్రే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటిని తక్షణమే రద్దుచేసి జుడిషియల్ కమిటీని నియమించాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ కమిటీలో అంతా మాలలకు వ్యతిరేకమైనవారే ఉన్నారని, మాల సామాజిక వర్గానికి చెందిన ఒక్క మంత్రి కూడా లేరని, కమిటీని రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామని కమిటీ నాయకులు హెచ్చ రించారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ కన్వీనర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, కో-కన్వీనర్లు బత్తుల రాంప్రసాద్, బూర్గుల వెంకటేశ్వర్లు, బీర బాలకృష్ణ, జంగా శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఎస్సీల అభిప్రా యాలను సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఈ కమిటీలో రెడ్డి, మాదిగ, ఎస్టీ, బిసి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులే ఉన్నారని, మాల సామాజిక వర్గానికి చెందిన మంత్రిని ఎందుకు నియమించలేదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు బిఆర్ఎస్ నేతల ప్రకటనలు
### కౌశిక్ వ్యవహారంపై స్పందించిన ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకుల ప్రకటనలు మాటలు ఉన్నాయని ఎంపి మల్లురవి విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని దానికోసం ధర్నాలు చేయాలని కానీ ఇలా దాడులు చేయడం తగదని బిఆర్ఎస్ నాయకులకు సందేశంతో కూడిన లో విడియో ప్రకటనలో మల్లురవి హితబోధన చేశారు. బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయాక నిర్మాణాత్మకమైన ప్రతిపక్షపాత్రను పోషించడంలేదని ఆయన అన్నారు. వాళ్ళలోనే వాళ్ళుకొట్టుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అన్నారు. పోలీసులపై కూడా దాడులు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చర్యలను కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలపారు. ఇలాంటి వారి కారణంగా హైదరాబాద్‌కు ఐటి కంపెనీలు రాకుండా పోయే ప్రమాదం తలెత్తిందని అన్నారు. పెట్టుబడులు తరలిపోవడానికి బిఆర్ఎస్ కారణం అవుతందని ఆయన ఆవేదన చెందారు. వ్యవస్థలకు వ్యతిరేకంగా పనిచేయవద్దు రాజ్యాంగ హక్కులను ఉపయోగించుకొనేలా పనిచేయాలని మల్లురవి హితవు చెప్పారు.

# నిమజ్జనం రోజు ర్యాలీలకు అనుమతి లేదు
### శాంతిభద్రతలు కాపాడటంలో కఠినంగా వ్యవహరిస్తాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** జంట నగరాల్లో జరిగే గణేశ ఉత్సావాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 17న అంగరంగ వైభవంగా చేపట్టే నిమజ్జన వేడుకలకు రాజకీయాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టిందన్నారు. ఆ రోజు పార్టీల ర్యాలీలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉన్నతాధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు జిల్లా స్థాయిలల్లో సమావేశాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జంట నగరాల్లో ఎక్కడ కూడా ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వేడుకల్లో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూశాఖలకు సత్వరమే తెలపాలని అన్నారు. శాంతిభద్రతల విషయంలో పటిష్టచర్యలు తీసుకోవడం జరగుతుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ఈనెల 16న నిర్వహించే మిలాదున్ నబీ పండుగను ముస్లింమతపెద్దలు 19న జరుపుకునేలా అంగీకరించినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ఎక్కడైనా పండగ నేపథ్యంలో అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. స్వేచ్ఛగా మంచి వాతావరణంలో జరిగేలా ప్రజలరూ సహకరించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహాలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని అన్నారు.


శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం. చిత్రంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్ తదితరులు

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల నిర్వాహణలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని నిమజ్జన వేడుకల్లో మొత్తం 25వేలమంది బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా మళ్లింపు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని అన్ని సెక్టర్లు, సర్కిళ్లు, జోనల్స్ కార్యాలయాల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేయడం జరిగిందని అన్నారు. బాలపూర్, ఖైరతాబాద్‌లలో గల విగ్రహాలు పెద్దగా ఉన్నందున పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జిఎస్టీ కుంభకోణం
### 1,800 బోగస్ వ్యాపార సంస్థలు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జీఎస్టీ పేరుతో పలు వ్యాపార సంస్థల పేరుతో కుంభకోణానికి పాల్పడుతున్నాయి. కేవలం సీఎస్టీ పరిహారాన్ని చేజిక్కించుకుని వాటిని కైంకర్యం చేస్తున్న బోగస్ వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను ముమ్మరంగా సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాణిజ్య పన్నుల శాఖ అప్రమత్తమైంది. దీంతో అటువంటి సంస్థలపై నిఘా, తనిఖీలు చేపట్టింది. దీంతో రాష్ట్రంలో దాదాపు 1,800 బోగస్ వ్యాపార సంస్థలు ఉన్నట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గుర్తించారు. వాటిపై కొరఢా ఝుళిపింస్తోంది. దీనికి సంబంధించి పలు బోగస్ వ్యాపార సంస్థలకు చెందిన జీఎస్టీ ఖాతాలను స్తంభింప చేసింది. అక్టోబరు 15వ తేదీ లోపుగా క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేయాలని అధికారులను ఆ శాఖ కమిషనర్ రిజ్వీ ఆదేశించారు. రాష్ట్రంలో సక్రమంగా రిటర్న్‌లు వేయని, వ్యాపార లావాదేవీలు నిర్వహించని డీలర్లు 1,800 మందికి పైగా ఉన్నట్లు కేంద్ర, రాష్ట్ర అధికారులు ప్రాధమికంగా గుర్తించారు. అసలు ఈ సంస్థలు క్షేత్ర స్థాయిలో ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు అక్టోబరు 15వ వరకూ గడువు ఇచ్చారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ పరిశీలించిన వాటిలో 700 వరకూ బోగస్ అని తేలడంతో వాటి వ్యాపార లావాదేవీలను స్థంభింప చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో వ్యాపార లావాదేవీలను నిర్వహించకుండా ఐటీసీ రూపంలో ప్రభుత్వ సొమ్మును స్వాహా చేసినట్లు దాదాపు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆయా సంస్థలు ఎవరెవరి వద్ద నుండి సరుకు కొనుగోలు చేశారో అనేది తనిఖీ చేసి జీఎస్టీకి చెందిన మొత్తాన్ని స్థంభింప చేస్తున్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ 150 కోట్ల రూపాయలకు పైగా సొమ్మును సీజ్ చేయడం జరిగిందని అధికారవర్గాలు వెల్లడించాయి.

## సిపిజిఇటి-2024లో చేరడానికి 20 వరకు అవకాశం
### 21,505 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు
### 21 నుంచి సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు
### 13 వరకు కాలేజీల్లో చేరాలి, ఇన్‌ఛార్జి కన్వీనర్ జలపతి

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజ్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2024లో మొదటి విడతలో సీట్లు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడానికి గడువును పొడిగించారు. సీటు పొందిన వారు కాలేజీల్లో చేరడానికి ఈ నెల 13 వరకు ఉన్న గడువును కాస్త ఈ నెల 20 వరకు పొడిగించినట్టు సీపీజీఈటీ-2024 ఇన్‌ఛార్జ్ కన్వీనర్ ప్రొఫెసర్ పి జలపతి తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపులో 21,505 మందికి సీట్లను కేటాయించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఆదివారం చేశారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ యూనివర్సిటీలతోపాటు తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, జేఎన్‌టీయూలో పీజీతోపాటు డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ- 2024ను నిర్వహించిన సంగతి తెలిసిందే. దానికి సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. ఎంఎ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐఎస్‌సీ, పీజీ డిప్లమా, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్‌లో సీట్లను భర్తీ చేయనున్నారు. మొత్తం 28,323 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 21,505 మందికి సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు ఈ నెల 20 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 21 నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇన్‌ఛార్జ్ కన్వీనర్ జలపతి తెలిపారు.

## 17, 18 తేదీల్లో వైన్స్ షాపులు బంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** గణేశ నిమజ్జనం సందర్భంగా రెండు రోజులపాటు వైన్స్ షాపులు మూతపడనున్నాయి. ఈనెల 17, 18 తేదీల్లో రెండు రోజుల పాటు మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. 17న ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ రెండు రోజులు వైన్స్ షాపులతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనం సమయంలో మద్యం తాగి రావొద్దని కూడా పోలీసు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 17, 18 తేదీలలో హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున వినాయక విగ్రహాల నిమజ్జనం జరుగుతుంది. ముందుజాగ్రత్త చర్యగా ఎలాంటి అసాంఘికఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు.

## ఐసెట్-2024లో 30,300 మందికి సీట్ల కేటాయింపు
### 91 కాలేజీల్లో 100 శాతం సీట్లు, ఇడబ్ల్యుఎస్‌లో 1,130 సీట్లు
### 17లోగా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి, 25 నుంచి 28లోపు కాలేజీల్లో చేరాలి
### సాంకేతిక విద్యశాఖ కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో సీట్ల భర్తీకి కోసం నిర్వహించిన ఐ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడతలో 30,300 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 4448 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలోని 91 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 1,130 సీట్లను కేటాయించారు.

ఐసెట్- 2024లో 71,647 మంది క్వాలిఫై అయ్యారు. వారిలో 35,033 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. అందులో 34,069 మంది వెబ్‌ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 30,300 మందికి సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం 285 కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏలో 34,748 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉన్నాయి. కన్వీనర్ కోటాలో ఎంబీఏలో 27,951 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 24,457 సీట్లను కేటాయించారు. ఎంసీఏలో 6797 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 5843 సీట్లను కేటాయించారు. ఖాళీగా ఉన్న 4448 సీట్లలో 3494 ఎంబీఏ సీట్లు.. 954 ఎంసీఏ సీట్లున్నాయి.

ఎంబీఏలో 21 ప్రభుత్వ కాలేజీల్లో 1615 సీట్లు ఉండగా.. వాటిలో 1534 సీట్లు కేటాయించారు. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 182 సీట్లు ఉండగా.. 177 సీట్లను కేటాయించారు. 243 ప్రైవేటు కాలేజీల్లో 26,154 సీట్లు ఉండగా.. 22,746 సీట్లు కేటాయించారు. మొత్తం 266 కాలేజీల్లో 27,951 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఎంసీఏలో 15 ప్రభుత్వ కాలేజీల్లో 978 సీట్లు అందుబాటులో ఉండగా. వాటిలో 958 సీట్లను కేటాయించారు. 74 ప్రైవేటు కాలేజీల్లో 5819 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 4885 సీట్లు కేటాయించారు. మొత్తంగా 89 కాలేజీల్లో 6797 సీట్లు అందుబాటులో ఉండగా.. 5843 సీట్లను కేటాయించారు. ఎంబీఏలో 87.5 శాతం సీట్లను కేటాయించగా.. ఎంసీఏలో 86 శాతం సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 17లోగా ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 25 నుంచి 28 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని లేకపోతే సీటు రద్దు అవుతుందని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై కెసిఆర్ క్షమాపణలు చెప్పాలి
### ఆయన సర్పంచ్ పదవి కూడా పనికిరాడు
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నైతిక బాధ్యత వహిస్తూ క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. అరికెపూడి గాంధీ తాను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనని చెపుకుంటుంటే మరోవైపు ఆయన బిఆర్ఎస్ కాదని అంటున్నారు. అరికెపూడి గాంధీ కెటిఆర్ వర్గం కావడంతో ఆ పార్టీలో వర్గపోరు మొదలైందని ఆయన భాష్యం చెప్పారు. సచ్చిపోయిన పార్టీని బతికించుకోవడం కోసం నాటకాలు ఆడుతున్నారు. సర్పంచ్‌కి కూడా పనికిరాని కౌశిక్‌రెడ్డి ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేలా మాట్లాడుతున్నారు. ఆంధ్రాప్రాంత ప్రజల్ని తిట్టడం బిఆర్ఎస్ విధానమా అని ప్రశ్నించారు. వాళ్లు లేకుంటే బిఆర్ఎస్‌కు ఇన్ని సీట్లు వచ్చేవా జిహెచ్ఎంసిలో ఎలా గెలిచారు అని మండిపడ్డారు. హైదరాబాద్ ఇమేజ్‌ని దెబ్బతీయాలనేది వాళ్లఉద్దేశం కాంగ్రెస్ శ్రేణులు సంయమంనం పాటించాలని కోరారు.


పంచాయతీరాజ్ కమిషనరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సర్పంచ్‌లు

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి
### పిఆర్ కమిషనరేట్ ఎదుట సంఘం జెఏసి ధర్నా, నిరసన

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ఆదేశాల సర్క్యులర్ల ప్రకారం అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లకు తక్షణమే పెండింగ్ బిల్లులను చెలి ంచాలని డిమాండ్ చేస్తూ అనేకమంది సర్పంచ్‌లో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా, నిరసన ప్రదర్శనలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఆనేకమంది సర్పంచ్‌లు పాల్గొన్నారు. సంఘం జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడంతో సర్పంచ్‌లు అప్పుల భారాన్ని మోయలేక ఆనేక ఇబ్బందులకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నదని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభు త్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని యాదయ్యగౌడ్ హెచ్చరించారు.

## టాలీవుడ్ నటుడు బిష్ణు అధికారికి సైబర్ నేరగాళ్ల టోకరా
### టాస్క్‌ల పేరిట రూ.45 లక్షలు కాజేసిన వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు టాలీవుడ్‌కు చెందిన యువ నటుడు బిష్ణు అధికారికి టాస్క్‌ల పేరిట 45 లక్షల రూపాయల టోకరా వేశా రు. సైబర్ నేరగాళ్లు తెలివిగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రాంలతో బిష్ణు అధికారితో మాటలు కలిపి యూ ట్యూబ్‌లో టాస్క్‌లు ఇస్తామని, వీటిని పూర్తి చేస్తే లక్షలాది రూపాయ ల లాభం వస్తుందని నమ్మబలికారు. వీరి మాటలు నమ్మిన అధికారి పలు దఫాలుగా సైబర్ నేరగాళ్లు చెప్పినట్లుగా వారు సమకూర్చిన యూ ట్యూబ్‌ల ద్వారా టాస్క్ ల కోసం మొత్తం 45 లక్షల రూపాయలు పలు బ్యాంకుల ఖాతాల ద్వారా పంపాడు. అయితే ఎంతకు లాభాలు రాకపోగా మరిన్ని డబ్బులు పంపాలని నేరగాళ్లు డి మాండ్ చేస్తుండడంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు దీనిపై సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారించసాగారు.

## స్కూల్ బస్సు ఢీకొని బాలిక మృతి

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆడుతూపాడుతూ రోజు బస్సులో స్కూల్ వెళ్తుంది. అదే బస్సు ఓ బాలిక పాలిట మృత్యువుగా మారింది. పాఠశాల వద్ద దిగి లోనికి వెళ్తుండగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైన బాలిక మృతిచెందింది. హృదయవిధారకమైన ఈసంఘటన శుక్రవారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని డ్రీమ్స్ వ్యాలీ కాలనీలో నివాసం ఉంటున్న రాజు కూతురు మన్విత(5) అదే ప్రాంతంలోని ఒక్లీ లీఫ్ మోడల్ హైస్కూల్లో ఎల్‌కెజీ చదువుతోంది. రోజు మాదిరిగానే శుక్రవవారం ఉదయం మన్విత స్కూల్ బస్సు ఎక్కి పాఠశాలకు వెళ్లింది. అక్కడి చేరుకొగానే బస్సు దిగి పాఠశాలలోకి వెళ్తుండగా అదే బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా మలపడంతో మన్వితను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్నారిని సమీపంలోని మమత వైద్య శాలకు తరలించారు. చికిత్స ప్రారంభించిన కాసేపటికే మృతి చెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యంతోనే తమ బిడ్డను కొల్పోయామంటూ చిన్నారి కుటుంబ సభ్యులు స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను స్కూల్ నిర్వాహకులు అక్కడి నుండి తప్పించడమే కాకుండా మా చిన్నారి అదుపుతప్పి బస్సు కిందపడినట్లు తప్పుడు సమాచారం ఇచ్చారని మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యం, డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


ప్రజావాణిలో దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి తదితరులు

## ప్రజావాణికి 576 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 576 దరఖాస్తులు అందాయి. వీటిలో సాంఘీక సంక్షేమశాఖకు సంబందించి 214 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 78 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబందించి 56దర ఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబందించి 44 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 140 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్య క్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

# కమలాహ్యారిస్‌పై నేనే గెలిచా.. డొనాల్డ్‌ట్రంప్

## మూడో చర్చకు నేను సిద్ధంగా లేను..



**వాషింగ్టన్, సెప్టెంబరు 13:** అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కమలా హ్యారిస్‌తో జరిగిన చర్చల్లో తానే గెలిచానని ప్రకటించు కున్నారు. ఈక్రమంలో కమలా హ్యారిస్‌తో మరోసారి చర్చకు సిద్ధంగా లేనని కూడా ట్రంప్ వెల్లడించారు. డెమొక్రాట్ల రాడికల్ లెఫ్ట్ అభ్యర్థికమలా హారిస్‌తో జరిగిన డిబేట్‌లో తానే గెలిచానని కానీ సర్వేలు మాత్రం భిన్నంగా చూపిస్తున్నాయని ట్రంప్ మండిపడ్డారు. ఈ క్రమంలో వాజకీయాలు హ్యారిస్‌తో మరోసారి చర్చకు తాను సిద్ధంగా లేనని ట్రంప్ సోషల్‌మీడియాలోపోస్టుచేశారు. నేను మూడో చర్చకు సిద్ధంగా లేను అని ఆయన వివరించారు. అధ్యక్షరేసులోంచి బైడెన్ వైదొలగకుందు ట్రంప్ బైడెన్‌లమధ్య తొలి డిబేట్‌జరిగింది. తాజాగా ట్రంప్ హ్యారిస్‌లమధ్య రెండో డిబేట్ జరిగింది. దీనితో ఆయనమూడో డిబేట్‌కు సిద్ధంగా లేనని ప్రకటించారు. నవంబరు ఐదున అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలో అధ్యక్షరేసులో నిలబడుతున్నట్రంప్ కమలా హారిస్‌లు పెన్సిల్వేనియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్‌సెంటర్ వేదికగా జరిగిన తొలి సంవాదంలో పాల్గొన్నారు. ఈ డిబేట్‌లో అభ్యర్థి కమలా హారిస్‌దే విజయమని మీడియా కథనాలు వచ్చాయి.

# సంక్షేమ గురుకులాల సమ్మె నోటీస్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల విద్యాలయాల సొసైటీ పరిధిలో 1.022 గురుకులాలు ఉండగా, వీటిలో 600కు పైగా అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఈ అద్దె భవనాల్లో అరకొర వసతులతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నెల 18, 19 తేదీల్లో సంక్షేమ గురుకులాల్లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు వినిపత్రాల సమర్పించడం, 28న హైదరాబాద్‌లో మహాధర్నాను నిర్వహించేలా కార్యాచరణ రూపొందిందారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రత కట్టుదిట్టం

## టీ-చింగ్ హాస్పిటల్స్‌లో సెక్యూరిటీ హౌజ్‌ల నిర్మాణం

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య,ఆరోగ్య శాఖ భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. ఇందులో భాగంగా మహిళా వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బందికి రక్షణగా షీం టీంలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే, అన్ని టీచింగ్ హాస్పిటల్స్, ప్రధాన ఆసుపత్రులలో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టారు. ఈమేరకు ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో సెక్యూరిటీ బలోపేతంపై సుప్రీం కోర్టు ఇచ్చిన నిబంధనలపై మంత్రి దామోదర ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్స్ యాక్ట్ 2015 ప్రకారం గుర్తింపు పొంది ఉండేలా చూడాలని ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పిహెచ్‌సి నుంచి అన్ని ఏరియా హాస్పిటల్స్ వరకు ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయాలని ఆదేశించారు.



చంద్రబోస్‌ను పొన్నం సత్తయ్యగౌడ్ జీవనసాఫల్య పురస్కారంతో సత్కరిస్తున్న ప్రసాద్‌కుమార్, పొన్నంప్రభాకర్, కృష్ణారావు, శ్రీధర్‌బాబు, రాజయ్య, శ్రీనివాస్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మామడిహరికృష్ణ, ఎమ్మెల్యేలు, పొన్నం సోదరులు తదితరులు

# పేద కళాకారులను ప్రభుత్వం ఆదుకొంటుంది

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

## బలగం కళకారులు కొమురమ్మ, మొగిలయ్యకు లక్ష రూపాయల తక్షణ సహాయం

## అట్టహాసంగా పొన్నం సత్తయ్య స్మారక అవార్డుల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ కవులకు పుట్టినిల్లు, కళలకు కాణాచి అని, సంప్రదాయ కళైన జానపద గేయాలతోపాటు విప్లవగీతాలతో ప్రజలను చైతన్యం రగిలించారని, తెలంగాణలోని పేద కళాకారులను తమ ప్రజాప్రభుత్వం అన్నివిధాలా ఆదుకొంటుందన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ శారద కథలు బలగం సినిమాలో నటించిన పేదకళాకారులు కొమురమ్మ, మొగిలయ్యలకు తన జీతం నుండి లక్షరూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ప్రకటించారు. అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి వారికి నెలనెలా పెన్షన్‌తోపాటు రచయితలు, కవులు, మన భాషా సంస్కృతి సంప్రదాయాలు విశ్వవ్యాప్తం చేస్తున్న వారందరినీ ఆదుకొనేవిధంగా చర్యలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ, పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొన్నం సత్తయ్యగౌడ్ 14వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం ఆయన సోదరులు, కుటుంబసభ్యులు ప్రతీ సంవత్సరం అందించే పొన్నం సత్తయ్య స్మారక అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ అవార్డులకుగాను రచయితల విభాగంలో చంద్రబోస్; కళాకారుల విభాగంలో బలగంఫేం కొమురమ్మ మొగిలయ్యలను ఎంపిక చేయగా రవీంద్రభారతి ప్రధాన మందిరం వేదికగా శుక్రవారం రాత్రి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథులు మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, సిరిసిల్ల రాజయ్య, ఆదిశ్రీనివాస్, ఎమ్మెల్యేలు సత్యనారాయణ, సత్యం, సంజయ్, గణేష్, శంకర్, నాగరాజు, మేఘారెడ్డి, గిడుగు రుద్రరాజు, నూతి శ్రీకాంత్‌గౌడ్, వికాస్‌రాజ్, డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, వెలిచాల రాజేందర్‌రావు, మాడభూషి శ్రీధర్, డా. మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి ముందుగా పొన్నం సత్తయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ప్రముఖ సినీగేయ కవి, ఆస్కార్ అవార్డు గ్రహీత కె.ఎస్.చంద్రబోస్; శారద కథలు (బలగం సినీఫేం) కొమురమ్మను ఘనంగా సత్కరించి పొన్నం సత్తయ్య జీవనసాఫల్య పురస్కారం, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 51వేల రూపాయల నగదు, జ్ఞాపిక అందజేసి ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ సత్తయ్యగౌడ్‌కు చదువుతోపాటు కుటుంబ వ్యవస్థ విలువ కూడా బాగా తెలుసని, కలిసివుండే కలదు సుఖం అని నిరూపించారన్నారు. ఆయన భూమిని నమ్ముకొన్న ఆదర్శ రైతు అని, కుమారుడు ప్రభాకర్ రాజకీయం ఎంతో ఎదిగినా వ్యవసాయాన్ని వదలలేదని చెప్పారు.మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షోపన్యాసంలో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్న తరుణంలో ఉమ్మడి కుటుంబంపై కొమురమ్మ పొన్నం సత్తయ్యగౌడ్‌ను స్మరించుకొంటూ పాడిన పాటకు ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబం తరఫున ఈ బలగం ఫేమ్‌కు వరంగల్‌లో ఇల్లుకడతామని, వారంరోజుల్లో కొమురమ్మ భర్తను తీసుకొచ్చి చికిత్స అందిస్తామని, కళాకారుల పెన్షన్ ఇప్పిస్తానని భరోసా నిచ్చారు. అనంతరం ఇతర మంత్రులు, ప్రముఖ అతిథులు ప్రసంగించారు.

# ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న కౌశిక్

## మహిళలను అవమానించేలా మాట్లాడడమా?

## కౌశిక్ ఇంటికి వెళ్తే రాళ్లతో కొట్టారు

## కెసిఆర్ అంటే ఇప్పటికీ గౌరవమే : అరికెపూడి గాంధీ



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**హైదరాబాదు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆంధ్ర, తెలంగాణ అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మండిపడ్డారు. ఆయన శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన ఇంటికి వచ్చి జెండా ఎగురవేస్తానని కౌశిక్‌రెడ్డి చెప్పారని, కానీ ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చే వ్యక్తితో తాను కలిస్తే తాను కూడా కౌశిక్‌రెడ్డి లాంటి వాడినని సమాజం భావిస్తుందన్నారు. ఆయినప్పటికీ తాను కౌశిక్‌రెడ్డిని తన ఇంటికి ఆహ్వానించానని, కానీ ఆయన రాలేదన్నారు. తానే అతని ఇంటికి వెళ్తే దాడి చేశారని ఆరోపించారు. ఈటెల రాజేందర్ ముజూరాబాద్‌తో పాటు గజ్వేల్‌లోనూ పోటీ చేశారని, ఆయన రెండుచోట్ల పోటీ చేసినందువల్ల హుజురాబాద్‌పై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోవడంతో కౌశిక్‌రెడ్డి గెలిచారన్నారు. ఆయినప్పటికీ గెలుపు గెలుపే అన్నారు. కానీ కౌశిక్‌రెడ్డి నోటి దురదవల్ల తాను ఈరోజు బయటకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తావా? అని ధ్వజమెత్తారు. తనను వదిలిపెట్టేదిలేదని కౌశిక్‌రెడ్డి అంటున్నారని, కానీ నీ జాగీరా.. ఈ తెలంగాణ నీబాబు సంపాదించాడా అని మండిపడ్డారు. కౌశిక్‌రెడ్డి నిక్కర్ వేసుకొనే రోజుల్లో తాను హైదరాబాద్ వచ్చానని, ఒక జూనియర్ ఎమ్మెల్యే తనలాంటి సీనియర్ ఎమ్మెల్యేపై ఇష్టారీతిన మాట్లాడటం సరికాదన్నారు. తనతో మాట్లాడేందుకు బీఆర్‌ఎస్‌లో నాయకులే లేరా ? అని ప్రశ్నించారు. తనతో మాట్లాడేందుకు కౌశిక్‌రెడ్డికి పదవి ఇచ్చిందా ? అని ఎద్దేవా చేశారు. కౌశిక్‌రెడ్డి రౌడీయుజం దేనికో చెప్పాలన్నారు. కౌశిక్‌రెడ్డి తన తీరును మార్చుకొని.. క్రమశిక్షణతో ఎదగాలని సూచించారు. ఆంధ్రా, తెలంగాణ అనకుండా.. నోరు మూసుకుని రాష్ట్రం ఎదగడానికి సహకరించాలని కోరారు. చీరలు, గాజులు అంటూ మాట్లాడటం కాదని, తల్లివద్ద కూర్చొని చరిత్ర వినాలని సూచించారు. ఇష్టారీతిన మాట్లాడవద్దని ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నానన్నారు.

**ఆంధ్ర, తెలంగాణ కుటుంబ సభ్యులు..**

తనది అక్రమ సంపాదన అని కౌశిక్‌రెడ్డి అంటున్నారని, ఎక్కడో నిరూపించాలన్నారు. ఆయన రమ్మన్నచోటికి వెళ్తానని చెప్పారు. ఆంధ్రా తెలంగాణ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నీ నోరు మూయిస్తానన్నారు. తన వెనుకాల ఎవరూ లేరని, ఎవరూ తనకు మాటలఉ నేర్పించలేదని కౌశిక్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. తాను తన నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నా నన్నారు. కౌశిక్‌రెడ్డి ప్రజలు, మహిళలను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన తీరును మార్చుకోవాలని హితవు పలికారు. కౌశిక్‌రెడ్డి తనను రెచ్చగొట్టినందువల్లే ఆయనపై తాను విమర్శలు చేయాల్సి వచ్చిందన్నారు. తాను ఆయన ఇంటికి వెళ్తే రాళ్లు రువ్వారు. పూలకుండీలు విసిరారని ఆరోపించారు.

**కెసిఆర్ అంటే ఇప్పటికీ గౌరవం..**

కేసీఆర్ అంటే తనకు ఇప్పటికీ గౌరవం ఉందని అరికెపూడి గాంధీ అన్నారు. ఆయన తనను ఆదరించారని.. ఆశీర్వదించారని వ్యాఖ్యానించారు. కానీ కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగుతో పార్టీకి మచ్చ వస్తోందన్నారు. అధికారం కోల్పోయామని ఆవేశపడి మాట్లాడటం సరికాదన్నారు. కౌశిక్‌రెడ్డి వల్ల కేసీఆర్ గొప్ప మనస్తత్వం, గతంలో ఆయన చేసిన మంచి పనులకు చెడ్డపేరు వస్తుందన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని, కౌశిక్‌రెడ్డి వలన బీఆర్‌ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందన్నారు. కౌశిక్‌రెడ్డి మాటలతో ఆంధ్రవాళ్ల మనోభావాలు దెబ్బతిన్నాయని, కౌశిక్‌రెడ్డి రెచ్చగొట్టినందుకే నేనఉ స్పందించాల్సి వచ్చిందన్నారు.









# డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటీస్ రూ.5 కోట్లు, ఎంఆర్ ఇండియా రూ.కోటి వెస్టర్న్ కన్‌స్ట్రక్షన్ రూ.కోటి.. బాలకృష్ణ కుమార్తె రూ.50లక్షల విరాళాలు

## ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువ, చెక్‌ల అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. శుక్రవారం కూడా పలు కంపెనీలు,పలువురు ప్రముఖులు విరాళాలు అందించారు. సిఎం సహాయ నిధికి రూ.5కోట్లు విరాళంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ అందించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.నారాయణరెడ్డి కలిసి చెక్‌ను అందజేశారు. సిఎం సహాయ నిధికి వెస్టన్ కనస్ట్రక్షన్స్ రూ.కోటీని విరాళంగా అందించింది. సచివాలయంలో సిఎం రేవంత్‌ను ఆర్.సుదర్శన్‌రెడ్డి,ఎ.పీ. సంజయ్‌రెడ్డి కలిసి చెక్‌ను అందజేశారు. సిఎం సహాయ సిఎం సహాయ నిధికి రూ.కోటీ విరాళంగా ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్‌ను అందించింది.

జూబ్లీహిల్స్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని కంపెనీ ఎండీ మహేశ్‌కుమార్‌రెడ్డి కలిసి చెక్‌ను అందజేశారు. నిధికి నందమూరి బాలకృష్ణ రూ.50లక్షలను విరాళంగా అందజేశారు. సిఎంను కలిసి బాలకృష్ణ తరఫున ఆయన కుమార్తె తేజస్విని చెక్‌ను అందజేశారు. సిఎం సహాయ నిధికి వొక్సెన్ యూనివర్సిటీ రూ.50లక్షలను విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల కలిసి చెక్‌ను అందజేశారు.

# అధిక వడ్డీ పేరుతో రూ.700కోట్లు స్వాహా

## మాదాపూర్‌లోని డికెజెడ్ టెక్నాలజీ సంస్థ నిర్వాకం

## సిసిఎస్ ఎదుట బాధితుల ఆందోళన

## తమకు న్యాయం చేయాలని డిమాండ్





**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** దాచిన సొమ్ము దయ్యాల పాలు చేసినట్లు ,కష్టపడి సంపాదించిన డబ్బును కూడబెట్టుకునేందుకు చూస్తే, అసలు పోయింది..వడ్డీ పోయింది. మధ్యతరగతి కుటుంబాలు డబ్బును సంపాదించేందుకు ఎంత కష్టపడతారో ప్రత్యేకంగా చెప్పన్నక్కర్లేదు. ఇలాంటి వారిని టార్గెట్ చేస్తూ అధికవడ్డీ ఆశచూపి అందినకాడికి వసూలు చేసుకుని జెండా ఎత్తిసింది మాదాపూర్‌లోని డికెజెడ్ టెక్నాలజీస్. వందలు వేలు కాదు ఏకంగా రూ.700 కోట్లు దండుకుని ఉడాయించింది. దీంతో ఆసంస్థ మోసం చేసిందటూ బాధితులు బషీరాబాగ్‌లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు.ఇదే విషయంపై ఫిర్యాదు చేసి 15రోజులైనా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆతర్వాత డిసిపిని కలిసి ఫిర్యాదు అందజేశారు. అంతకుముందు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది అఫీర్‌ఖాన్, నారీ నికేతన్ ఫౌండేషన్ అధ్యక్షులురాలు సఫియా మాహి బాధితులతో కలిసి వివరాలు వెల్లడించారు. 2018లో నగరానికి చెందిన మాజీ ఐటీ ప్రొఫెషనల్ రాహిల్, అహ్మద్ ఇక్బాల్‌తో కలిసి మాదాపూర్‌లో డికెజెడ్ టెక్నాలజీ పేరుతో సంస్థను ప్రారంభించారన్నారు. సయ్యద్ ఉమెయిర్ మేనేజర్‌గా వ్యరిస్తున్నాడని ,సోషల్ మీడియా, యూట్యూబ్, వెబ్‌సైట్ యాప్‌ల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారన్నారు. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే ప్రతినెలా 10నుంచి 12శాతం లాభాలు వస్తాయని నమ్మించారన్నారు. అయితే ప్రారంభంలో సజావుగా లాభాలు చెల్లించారని,రోజురోజుకు పెట్టుబడి పెట్టేవారి సంఖ్య పెరగడంతో చెల్లింపులను ఆపివేశారన్నారు. దేశవ్యాప్తంగా 18వేల మంది లక్ష రూపాయల నుంచి రూ. 2కోట్ల వరకు ఈసంస్థలో పెట్టుబడులు పెట్టారన్నారు. లక్షకు పైగా చెల్లించిన వారికి బాండ్ పేపర్ ఇచ్చారన్నారు.మూడు రాష్ట్రాల్లో మొత్తం 55వేల మందికి పైగా బాధితులు ఉన్నట్లు సమాచారం. కంపెనీ లాభాలు చూపించకపోగా ఈనెల 4న బోర్డు తిప్పేసి.. గూగల్ నుంచి తమ వెబ్‌సైట్‌ను కూడా తొలగించారన్నారు. దీంతో మెహిదీపట్నంకు చెందిన ఓవైద్యుడు ఫిర్యాదు చేయడంలో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారన్నారు. ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి నిందితులను పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు తమ డబ్బులు తమకు చెల్లించేలా న్యాయం చేయాలన్నారు.

# బిజెపిని అతిపెద్ద పార్టీగా తీర్చిదిద్దడమే ప్రధాని లక్ష్యం

## కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి

## కేంద్ర మాజీమంత్రి రాజీవ్ చంద్రశేఖర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్

**గజ్వేల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** దేశంలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మెదక్ ఎంపి రఘు నందన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ధరం గురువారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కేంద్రమంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వస్తుండగా రానున్న రోజుల్లో దేశంలో అతిపెద్ద పార్టీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో బిజెపి పార్టీ శ్రేణులు అంకిత భావం, చిత్తశుద్ధితో ఇచ్చిన లక్ష్యాన్ని చేధించాలని, పల్లె పల్లెకు పార్టీని విస్తరింప జేయాలని సూచించారు. దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడంలో ప్రతి కార్యకర్త ముందుకు రావాలని, కేంద్రంలో బిజెపి సర్కార్ అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామంలోని పేదలకు చేరాలని ఆకాంక్షించారు. అనం తరం ప్రజ్ఞాపూర్‌లో ఏర్పాటుచేసిన బిజెపి పార్టీ జెండాను ఆయన ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి ప్రసాద్, నాయకులు ఉప్పల మధుసూదన్‌గుప్త, కుర్రెల్ల నాగేందర్, లక్ష్మినర్సింహారెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆస్తి కోసం అన్ననే కడతేర్చాడు!

## మద్యం సేవించి.. చెరువులో తోసి హత్య

## ఫిర్యాదు ఆధారంగా పోలీసుల విచారణ

**షాద్‌నగర్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తన అన్న చనిపోతే ఆస్తి మొత్తం తనకే చెందుతుందని భావించి, ఎలాగైనా అతన్ని హతమార్చాలనుకున్నాడు.. పథకం ప్రకారం అన్నతో కలిసి మద్యం సేవించి హతమార్చాడు. తర్వాత తన అన్న కనపడడం లేదంటూ అందరినీ నమ్మించే ప్రయత్నం చేశాడు. ఈ కోవలో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపడితే అసలు విషయం బయటకు వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన కేశమోని కృష్ణయ్య, కేశమోని చంద్రయ్య ఇద్దరు అన్నదమ్ములు. కేశమోని కృష్ణయ్య సంతానం లేదు. దానికి తోడు అతని భార్య కళావతి రెండేళ్ల క్రితమే అనారోగ్యంతో మరణించింది.

ఈ నేపథ్యంలో ఎలాగైనా అన్న ఆస్తిని దక్కించుకోవాలని తమ్ముడు కేశమోని చంద్రయ్య అతన్ని చంపాలనుకున్నాడు. ఈనెల 7వ తేదీన అనుకున్న ప్రకారమే మద్యం సీసాను తీసుకొని తన అన్న కృష్ణయ్య ఇంటికి వెళ్లి అన్నతో కలిసి మద్యం సేవించాడు. తన అన్నకు ఎక్కువ మోతాదులో మద్యం తాపి, చంద్రయ్య తనపై ద్విచక్రవాహనంపై అన్నను ఎక్కించుకొని ఊరు పక్కనే ఉన్న చెరువు వద్దకు తీసుకెళ్లి, అందులో తోసి చంపేశాడు. అక్కడి నుండి మృతుడు కృష్ణయ్య ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న సుమారు మూడు తులాల బంగారు నెక్లెస్, 31,500 రూపాయల నగదుతో పాటు పట్టాదారు పాసు పుస్తకాలు, బ్యాంక్ ఖాతా బుక్, ప్రామిసరీ నోటును దొంగిలించి యధావిధిగా తన ఇంటికి వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఉదయం ఏమీ తెలియనట్లు తన అన్న కనిపించడం లేదని మృతుడి అత్త అయిన మహేశ్వరం మండలం కల్వకోట్ గ్రామానికి చెందిన మంచె బాలమణికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న బాలమణి షాద్‌నగర్ పోలీసులకు తన అల్లుడు కనిపించడం లేదని ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న పోలీసులకు ఈనెల 11న దూసకల్ చెరువులో కృష్ణయ్య శవం తేలియాడుతూ కనిపించింది. దీంతో తన అల్లుడు కృష్ణయ్య మృతి పట్ల అనుమానం ఉందని కేశమోని చంద్రయ్యతో పాటు మరి కొంతమందిని అనుమానిస్తూ బాలమణి పోలీసులకు సమాచారం ఇచ్చింది.

చంద్రయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేయగా ఆస్తి కోసమే తన అన్నను హత్య చేసినట్లు ఒప్పుదు కున్నాడు. నింది నుండి పోలీసులు మూడు తులాల బంగారు నెక్లెస్‌తో పాటు 31,500 రూపాయల నగదు, ప్రామిసరీ నోట్లు, రెండు పట్టాదారు పాసు పుస్తకాలు, ఇల్లు కొనుగోలు చేసిన బాండ్ పేపర్, ఫ్యాషన్ బైక్‌ను స్వాధీనం చేసుకొని శుక్రవారం నిందితుడు చంద్రయ్యను పోలీసులు రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.




పోలీసుల అదుపులో నిందితుడు చంద్రయ్య

# ఇంటర్ విద్య ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా శ్రీదేవసేనకి అదనపు బాధ్యతలు

## ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ఇంటర్ విద్య ఇన్‌ఛార్జి డైరక్టర్‌గా శ్రీదేవసేనకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఇంటర్ విద్య డైరక్టర్‌గా కొనసాగుతున్న ఐఎఎస్ అధికారిణి శృతి ఓజా ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న నేపథ్యంలో కళాశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న శ్రీదేవసేనకి ఇంటర్ విద్య శాఖ బాధ్యతలను అదనంగా కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జీవో ఆర్‌టీ నంబర్ 1210ను జారీ చేశారు. ఈ నెల 16 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 15 వరకు శృతి ఓజా యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లవాత్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో పబ్లిక్ పాలసీ కోర్సును చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇంటర్ విద్య ఇన్‌ఛార్జ్ డైరక్టర్‌గా శ్రీదేవసేనకి అదనపు బాధ్యతలను అప్పగించారు.



సిఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న జితేందర్‌రెడ్డి

# వరదబాధితుల సహాయార్థం రూ.కోటి విరాళం

## సిఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేసిన ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగ్ బ్యూరో, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్‌కు మాజీ ఎంపీ, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డికి రూ.కోటీ విరాళం అందజేశారు. ఈమేరకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి రూ.కోటి చెక్కును అందజేశారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు అండగా నిలవాలని తన వంతుగా సాయం అందించినట్లు తెలిపారు. సెక్రెటేరియట్‌లో ఆర్ సుందర్శన్‌రెడ్డి,జితేందర్‌రెడ్డి,ఏపీ మిథున్‌రెడ్డి,ఏపీ సంజయ్‌రెడ్డితో కలిసి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# రుణ మాఫీ, రైతు భరోసాపై ధర్నాలు

## రైతు ఐక్య కార్యాచరణ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో షరతులు లేకుండా పంట రుణ మాఫీ చేయాలని, రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించాలని రైతు ఐక్య కారాచరణ కమిటీ నిర్ణయించింది. ఇందుకు దశల వారీగా చేపట్టనుంది. తొలుత ఈ నెల 16వ తేదీన నిజామాబాద్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనుంది. ఎన్నికల హామీ మేరకు షరతులు లేకుండా 2 లక్షల రూపాయల వరకూ రుణ మాఫీ చేయాలని, రైతు భరోసా కింది 7,500 రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేసింది. రైతు భరోసా యాప్‌లో తెల్ల రేషన్ కార్డు లేని రైతు కుటుంబాలను నిర్ధారించే పేరుతో కాలయాపన చేస్తున్నారని అభ్యంతరం తెలిపింది.

14-9-TERA PAGE 8:14-9-TERA PAGE 8.qxd 9/13/2024 8:35 PM Page 1



# మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ 'దేవర'

ఈజిప్షియన్ థియేటర్, హాలీవుడ్, లాస్‌ఏంజెల్స్‌లో ప్రీమియర్ కానున్న తొలి ఇండియన్ సినిమాగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న, మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో ఎన్టీఆర్ నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. అభిమానులతో సహా అందరూ ఎంతో



ఆతృతగా ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కె. ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు, ఎడిటర్ శ్రీకర్‌ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ సాబు శిరిల్ వంటి స్టార్ టెక్నీషియన్స్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో నటించారు.దేవర రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో 'దేవర పార్ట్ 1'లోని సాంగ్స్ అన్నీ చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి. రీసెంట్‌గా ముంబైలో గ్రాండ్ లెవల్లో ట్రైలర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఈ ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. అన్ని భాషల్లో కలిపి మిలియన్స్ వ్యూస్‌తో ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. దీంతో ఇప్పటికే సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. డిఫరెంట్ ప్లానింగ్‌తో సాగుతోన్న ఈ మూవీపై ఎక్స్‌పెక్టేషన్స్ రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేవర ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్‌ఏంజెల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమాచరిత్రను కలిగిన ప్రతిష్ఠాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి ఇండియన్ సినిమాగా దేవర అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. దేవర టీమ్‌తో పాటు హైఫై ప్రొఫైల్ ఉన్న వ్యక్తులు పాల్గొనటం అనేది ప్రపంచ వేదికపై దేవర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుంది.

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 27న దేవర చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

# భలే ఉన్నాడే ప్రి రిలీజ్ ఈవెంట్

యంగ్ హీరో రాజ్‌తరుణ్ న్యూ ఏజ్ ఎంటర్‌టైనర్ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రానికి జె శివసాయివర్ధన్ డైరెక్టర్. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రానికి ప్రజెంట్ చేస్తున్నారు. మనీషాకంద్కూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ అభిరామి కీలక పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, ట్రైలర్‌సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ,'భలే ఉన్నాడే'తో టీమ్ అంతా ఏడాదిన్నర జర్నీ అవుతున్నారు. ఈ సినిమాతో అందరికీ ఎమోషన్ కనెక్షన్ ఉంది. సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అనే ఎక్సైట్‌మెంట్‌తో అందరూ వర్క్ చేశారు. ఈ సినిమాతో ఒక కొత్త టీం స్క్రీన్‌మీదకు రావడం హ్యాపీగా వుంది. డెఫినెట్‌గా సినిమా డిసప్పాయింట్ చేయదు.ఈ ఈవెంట్‌కు వచ్చిన అందరికీ పేరుపేరున థాంక్స్. ఈ సినిమా చూడండి. ప్రీమియర్స్ ఉంటాయి. 13వ తేదీన సినిమా అవుతుంది. ఫ్యామిలీస్‌తో వెళ్లి చూడండి. డైరెక్టర్ సుబ్బు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం, మారుతి అందరినీ నవ్వించే టాలెంట్ వున్న వ్యక్తి. మంచి మనిసి ఆ మంచితనం కచ్చితంగా నిలబడుతుంది. నాతోపాటు సాయిలాంటి మరో టాలెంట్‌ని సపోర్ట్ చేశారు. చాలామంచి కథ. సాయి అద్భుతంగా హ్యాండిల్ చేశారు తప్పకుండా హిట్ అవుతుందని అన్నారు. హీరో రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం.



ఉయ్యాల జంపాల తర్వాత నేను కలిసిన ఫస్ట్‌సెలబ్రెటీ మారుతి.అప్పట్నించి ఆయన నాతో ఒక సినిమా చేయాలని చెబుతుండేవారు. ఈ సినిమా భలే ఉన్నాడే కావడం నా అదృష్టం. మారుతికి థాంక్యూ వెరీమచ్. నిర్మాత కిరణ్ మమ్మల్ని నమ్మారు. చాలా పాజిటివ్ పర్సన్. శేఖర్ చంద్రతో ఇది నా మూడో సినిమా.ఈ సినిమాలో పని చేసిన వారందరికీ పేరుపేరున థాంక్స్. సెప్టెంబర్ 13న మా సినిమా రిలీజ్ అవుతుంది. అంతా కలిసి చూడదగ్గ సినిమా ఇది. అందరూ థియటర్లోనే సినిమా చూడాలని కోరుకుంటున్నాను. థాంక్యూ అన్నారు. హీరోయిన్ మనీష్ కంద్కూర్ మాట్లాడుతూ, నన్ను బిలీవ్ చేసి ఈ అవకాశం ఇచ్చిన మారుతికి థాంక్‌యూ. శివసాయి చాలా ఫ్యాషనేట్ డైరెక్టర్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. రాజ్‌తరుణ్ మూవీ అంత చాలా సపోర్టివ్‌గా వున్నారు. ఆయనతో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా అనిపించింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ ధన్యవాదాలు. చాలా కొత్త కాన్సెప్ట్ ఉన్న సినిమా ఇది. నా క్యారెక్టర్ బబ్లీగా వుంటుంది. ఇందులో చేసిన కృష్ణ క్యారెక్టర్ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. డెఫెనెట్‌గా నచ్చుతుందని అన్నారు. ప్రొడ్యూసర్ కిరణ్‌మాట్లాడుతూ, మారుతికి ధన్యవాదాలు. ప్రభాస్ చేస్తున్న ఎక్కువ సమయంలో మా కోసం కేటాయించారు. అది మాకు హ్యాపీగా వుంది. చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. రాజ్‌తరుణ్, మనిషా అభిరామికి ఈ సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా ఫుల్‌పాజిటవ్‌గా వున్నాం, పెద్ద హిట్ అవుతుందని అన్నారు. మూవీ డైరెక్టర్ శివసాయి మాట్లాడుతూ, ఈ సినిమాకి ఆద్యుడు మారుతి. నా 15 ఏళ్ల కల భలే ఉన్నాడేని నిజం చేసిన మారుతికి ధన్యవాదాలు. నిర్మాత కిరణ్ చాలా ఎంకరేజ్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు. ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన సినిమా చేశాం. నవ్వుకుని థియేటర్‌నుంచి బయటకు వస్తారు. అందరికీ థాంక్‌యూ వెరీమచ్ అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర మాట్లాడుతూ, ఈ సినిమా మ్యూజిక్ గురించి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ విషయంలో ముందుగా మారుతికి కృతజ్ఞతలు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో కామెడీ ఎంటర్‌టైన్ అన్ని అద్భుతంగా ఉంటాయి. నిర్మాత కిరణ్‌కు థాంక్స్. అందరూ థియేటర్‌లో సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.యాక్టెస్ అభిరామి మాట్లాడుతూ, తెలుగులో నా రీఎంట్రీ సినిమా. మారుతి ఈ సినిమా గురించి చెప్పి ఇందులో క్యారెక్టర్ నేను చేస్తే బాగుంటది అన్నారు. కథ చెప్పిన తర్వాత చేస్తానని అన్నాను. చాలా వండరఫుల్ మూవీ. చాలా మంచి క్యారెక్టర్ చేశాను. గౌరీ లాంటి బ్యూటిఫుల్ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ సాయికి థాంక్స్. అందరూ థియేటర్‌కి వచ్చిసినిమా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. యాక్టర్ వీటీవీ గణేష్‌మాట్లాడుతూ, మారుతి, ప్రభాస్ కలిసి చేస్తున్న సినిమాలో ఒక క్యారెక్టర్ చేశాను.ఆ సినిమా జరుగుతున్నప్పుడే మారుతి ఈ సినిమా గురించి చెప్పారు. అమేజింగ్‌గా అనినిపించింది. చాలా ఇంట్రెస్టింగ్ సినిమా ఇది అని అన్నారు. యాక్టర్ రాజా రవీంద్రమాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఇంత బాగా రావడానికి కారణం మారుతిగారే. ఈ సినిమా పాయింట్ శివసాయివర్ధన్ చెప్పారు. శివసాయి కథ,మాటలు, మేకింగ్ చాలా అద్భుతంగా చేశారు. థాంక్‌యూ సోమచ్.

# 'బందీ' టీజర్ లాంచ్

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ చిత్రాలను చేస్తున్న ఆదిత్య ఓం నుంచి బందీ అనే సినిమా త్వరలోనే రాబోతోంది. గల్లి సినిమా బ్యానర్ మీద ఈ మూవీని వెంకటేశ్వర రావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో.. దర్శక నిర్మాత రఘు తిరుమల మాట్లాడుతూ.. 'ఇది నాకు మొదటి చిత్రం. ఈ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను. ఆదిత్య ఓం సపోర్ట్ వల్లే ఈ మూవీని చేయగలిగాను. ఆయన ద్వారా ఎంతో నేర్చుకున్నాను. సినిమాలో కేవలం ఒక్క క్యారెక్టరే ఉంటుంది. ఆదిత్య వర్మ అనే పాత్రతోనే ఈ మూవీ ఉంటుంది. ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పోరేట్ కంపెనీలకు సపోర్ట్ చేసే పాత్రలో ఆదిత్య కనిపిస్తారు. అలాంటి లీగల్ అడ్వైజర్ పాత్రని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రకృతిని ఎలా కాపాడుతాడు? అన్నది చివరకు చూస్తారు. కరోనా తరువాత ప్రకృతి మీద అందరికీ అవగాహన ఏర్పడింది. అందుకే ఈ కథను రాసుకున్నాను. ఆదిత్య ఓం ఎంతో ఒదిగి ఉండేవారు. టీంతో ఎంతోబాగా ఉండేవారు. మూడేళ్లలోఆయన్ను చాలా దగ్గర నుండి చూశాను. ఆరేడు నెలల క్రితమే షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం కొంత పని జరుగుతోంది. ఆదిత్య గారు సినిమాలో ఎక్కడా కూడా డూప్ వాడనివ్వలేదు. సొంతంగా యాక్షన్ సీక్వెన్స్ చేశారు. ఆయన ఇప్పుడు బిగ్ బాస్



షోలో ఉన్నారు. పంచభూతాలతో అడవిలో మమేకమైఉన్నారు. ఇప్పుడు బిగ్ బాస్‌షోతో భిన్న మనస్తత్వాలు కలిగిన మనుషులతో కలిసి ఉన్నారు. సక్సెస్ అయివస్తాడని ఆశిస్తున్నాను' అని అన్నారు. నరకాసుర నిర్మాత కారుమూరు మాట్లాడుతూ, 'రఘు ఈచిత్రాన్ని బాగాతీశారు. సినిమాకి ఏం కావాలో అది చేశారు. ఆదిత్యను ఇరవై ఏళ్ల క్రితం కలిశాను. ఆయననన్ను ఇన్నేళ్లుగా ఎంకరేజ్ చేస్తూనేఉన్నారు. సినిమాకుఎంతో కొంత మంచి జరుగుతుందని అను కున్నారు. మన అందరి కోసమే బిగ్‌బాస్ షోకి వెళ్లారు. ఆయన వల్లే నాకు ఈ సినిమా అవకాశం వచ్చింది' అన్నారు.యూఎస్ డిస్ట్రిబ్యూటర్, విఎఫ్ఎక్స్ హెడ్‌జాకబ్ మాట్లాడుతూ.. 'డైరెక్టర్ రఘును హైద్రాబాద్‌లోకలిశాను. రంపచోడవరంలో షూటింగ్ చేసినప్పుడు చూశాను. ఆదిత్య ఓం నటించిన లాహిరి లాహిరి లాహిరిలో, ధనలక్ష్మీ ఐలవ్యూ వంటి ఎన్నో చిత్రాలు విజయాన్ని సాధించాయి.

# 'మా నాన్న సూపర్ హీరో' టీజర్ లాంచ్ ఈవెంట్

నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన నవ దళపతి సుధీర్ బాబు, అభిలాష్ రెడ్డి కంకర, వి సెల్యులాయిడ్స్, సిఏఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ 'మా నాన్న సూపర్ హీరో' హార్ట్ వార్మింగ్ టీజర్ - అక్టోబర్ 11న థియేట్రికల్ రిలీజ్. నవ దళపతి సుధీర్ బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'తో అలరించబోతున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో సిఏఎం ఎంటర్‌టైన్‌మెంట్, వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల ఫస్ట్-లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసి ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈరోజు నేచురల్ స్టార్ నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు. తన తండ్రితో సుధీర్ బాబుకు ఉన్న డీప్ ఎమోషనల్ బాండ్‌ని టీజర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సుధీర్ బాబు సాయాజీ షిండే, సాయిచంద్ ఇద్దరినీ నాన్న అని పిలుస్తుంటాడు. సాయాజీ షిండే పాత్ర అతని పట్ల అయిష్టత చూపిస్తుండగా, సాయి చంద్ పాత్ర సుధీర్ బాబుతో మంచి అనుబంధం కలిగి వుంటుంది. తన కొడుక్కి క్యాన్సర్ ఉందనే నెపంతో తన తండ్రి ఒకరి దగ్గర డబ్బు తీసుకున్నాడని తెలిసి సుధీర్ బాబు పాజిటివ్‌గా రెస్పాండ్ అవ్వడంతో టీజర్ ఆకట్టుకునేలా ముగిసింది. తండ్రిని అమితంగా ప్రేమించే కొడుకు పాత్రలో సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. సాయాజీ షిండే, సాయిచంద్ విభిన్న పాత్రలలో ఆకట్టుకున్నారు. టీజర్‌లో రాజు సుందరం పాత్రను పరిచయం చేశారు. సాయాజీ షిండే, సాయిచంద్‌లతో సుధీర్ బాబుకు ఉన్న రిలేషన్స్ ఆసక్తిని రేకెత్తిస్తుంది. సినిమాపై అంచనాలను పెంచుతుంది. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి కంకర మూడు ప్రధాన పాత్రలను ఆకట్టుకునేలా ప్రజెంట్ చేశాడు. సమీర్ కళ్యాణి విజువల్స్ చాలా అందంగా ఉన్నాయి. జై క్రిష్ హార్ట్ టచ్చింగ్ స్కోర్‌తో ఎమోషనల్ అప్పీల్‌ని ఎలివేట్ చేశాడు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్‌క్లాస్‌లో వున్నాయి. ఈ చిత్రానికి అనిల్ కుమార్ పి. ఎడిటర్, ఝాన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. అభిలాష్ రెడ్డి కంకర, ఎంవిఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల రైటర్స్‌గా పని చేస్తున్నారు. టీజర్ ద్వారా అనౌన్స్ చేసినట్లు, మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ.. 'అందరికీ నమస్కారం. సుధీర్ బాబు సన్ ఆఫ్ పోసాని నాగేశ్వర రావు. మాకు గొప్ప జీవితాన్ని ఇవ్వడానికి నాన్న అహర్నిశలు కష్టపడేవారు. నాకు ఈ లైఫ్ ఇచ్చిన నాన్నకి ఈ సందర్భంగా థాంక్స్ చెప్పుకుంటున్నాను. నాన్న గురించి ఎంత చెప్పినా సరిపోదు. టీజర్ చూస్తే ఈ సినిమా థీం అందరికీ అర్థమై వుంటుంది. ఇది మార్వెల్ సూపర్ హీరో సినిమా కాదు. కానీ ఆ సినిమాల్లో హీరోలకి వుండే సూపర్ పవర్ ఈ సినిమాలో వుంది. ఆ పవర్ పేరు ప్రేమ. ఇద్దరు సూపర్ హీరోల మధ్య జరిగే లవ్ స్టోరీ ఇది. కథ విన్నప్పుడు ఎంత ఇష్టపడ్డానో, చేసినప్పుడు అంతే ఇష్టంగా చేశాను. మీరు చూసినప్పుడు కూడా అంతే ఇష్టంగా ఈ సినిమా చూస్తారనే నమ్మకం వుంది. మనందరికీ కనెక్ట్





అయ్యే ఎమోషన్ 'నాన్న'. నాకు హార్ట్‌ఫుల్‌గా నచ్చిన సినిమా ఇది. నా కెరీర్‌లో మోస్ట్ సాటిస్ఫైయింగ్ ఫిలిం ఇది. మీ ఫ్యామిలీ అందరితో వెళ్తే చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ అభిలాష్‌తో కలిసి వర్క్ చేయడంలో చాలా ఎంజాయ్ చేశాను. తన ట్యాలెంట్‌ని అక్టోబర్ 11న ఆడియన్స్ విట్నెస్ చేస్తారు. నిర్మాతలు వంశీ, సునీల్ నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్స్. మేమంతా కలసి సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేసేవాళ్లం. వారిబ్యానర్‌లో నేను హీరోగా చేయడం డ్రీంఫర్ మి.

# వేటగాడే వేటాడబడితే..! ది లాస్ట్ డాన్స్ ఫైనల్ ట్రైలర్

సోనీ పిక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మార్వెల్ వారు సంయుక్తంగా రూపొందించిన చిత్రం వెనమ్. ఈ మూవీ సిరీస్‌లో మూడవ భాగం వెనమ్ - ది లాస్ట్‌డాన్స్ ప్రముఖ హాలీవుడ్ నటుడు టామ్ హార్డీ ప్రధాన పాత్రలో ఈ సినిమా సిరీస్ తెరకెక్కిన సంగతి తెలిసిందే. మ్యాడ్‌మ్యాక్స్, ది రెవినాంట్, ఇన్సెప్షన్ వంటి సినిమాల్లో నటించి టామ్ హార్డీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. టామ్ హార్డీ నటనతో పాటు వెనమ్ క్యారెక్టర్ చేసే యాక్షన్ సన్నివేశాలు వెనమ్-ది లాస్ట్ డాన్స్‌లో హైలట్‌గా నిలవబోతున్నాయి. సోనీ పిక్చర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఎక్స్‌క్లూసివ్‌గా ఇండియాలో ఈచిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో భారీస్థాయిలో విడుదల చేస్తున్నారు. వెనమ్ -దిలాస్ట్‌డాన్స్ 3డితో పాటు ఐమాక్స్ 3డి వెర్షన్‌లో ఈ అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే విడుదలైన వెనమ్ మూవీ సిరీస్‌లో మొదటి, రెండు భాగాలు వరల్డ్‌వైడ్‌గా మూవీ లవర్స్‌ని విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో రాబోతున్న వెనమ్ - ది లాస్ట్ డాన్స్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగానే ఇప్పటివరకు విడుదలైన ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియాలో సంచలనాలుసృష్టిస్తూ దూసుకుపోతుంది. తాజాగా విడుదలైన వెనమ్-ది లాస్ట్ డాన్స్ ఫైనల్ ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుం



# 'జనక అయితే గనక' నుంచి లిరికల్ సాంగ్

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను దసరా సందర్భంగా అక్టోబర్ 12న విడుదల చేస్తున్నారు. బలగం వంటి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించిన దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి మరోసారి అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా 'జనక అయితే గనక' విడుదలవుతుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్స్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నువ్వే నాకు లోకం...' అనే లిరికల్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రం లోని ఈ పాటను కృష్ణకాంత్ రాయగా.. కార్తీక్ పాడారు.

'ఓసారైనా చూడవే ఉండిపోవే ఉండి పోవే.. వింటావా నా మాటనే ఉండిపోవే ఉండిపోవే.. మనసే ఇరుకై నలిగా నేనే గదిలో నువ్వు లేక నిదుర కుదురు చెదిరిపోయే నువ్విలా వదిలాక' అంటూ దూరమైన భార్యపై తన ప్రేమను వ్యక్తం చేస్తున్న భర్త మనసు లోని బాధ, ప్రేమ ఏంటో తెలుసు కోవాలంటే 'జనక అయితే గనక..' సినిమా చూడాల్సిందేనం




# సెప్టెంబర్ 20న 'మన్యం ధీరుడు'

ఆర్‌వివి మూవీస్ పతాకంపై శ్రీమతి ఆర్ పార్వతీదేవి సమర్పణలో నరేష్ డెక్కల దర్శకత్వంలో ఆర్‌వివి సత్యనారాయణ నటించి, నిర్మించిన చిత్రం "మన్యం ధీరుడు". ఆర్‌వివి సత్యనారాయణ అల్లూరి సీతారామరాజు పాత్రలో అత్యంత అద్భుతంగా నటన ప్రదర్శించినటువంటి ఈ చిత్రం సెప్టెంబర్ 20వ తేదీన విడుదలకు సిద్ధమైంది. అరుకు, పాడేరు, హిమాచల్ ప్రదేశ్, కాశ్మీర్ ప్రదేశాలలో చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుంది. అల్లూరి సీతారామరాజు నిజరూప చరిత్రను వెండి తెరపై ఆవిష్కరించడానికి నటులు ఆర్‌వివి సత్యనారాయణ గుర్రపు స్వారీ, కత్తి యుద్ధం, విలువిద్యల్లో శిక్షణ తీసుకున్నారు. మన్యం ధీరుడు చిత్రంలో యథార్థ సంఘటనలు ప్రజలకు అందించాలనే సంకల్పంతో ఆర్‌వివి సత్యనారాయణ ఈ చిత్రాన్ని నిర్మించారు.



బానిస సంకెళ్లు తెంచుకుని బ్రిటీష్ తెల్ల దొరల పాలనకు చరమగీతం పాడే సన్నివేశాలు ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంటాయి. ఈ చిత్రం కోసం భారీ ఖర్చుతో ఒక ఊరినే నిర్మించి అక్కడ షూట్ చేయడానికి సాహసోపేతమైనటువంటి సన్నివేశాలు ఎన్నో మన కళ్లకు కట్టినట్టు చూపించే చిత్రం మన్యం ధీరుడు. ఈ చిత్రానికి సంగీతం పవన్ కుమార్, కెమెరా వినీత్ ఆర్య మరియు ఫరూక్, ఎడిటర్ శ్యాం కుమార్.



# ఆమె తెగువకు సలామ్ !




**ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వరద.. అది దాటి వెళ్లాక అక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదు. కానీ అటువంటి సమయంలోనూ ధైర్యంగా ముందడుగు వేశారు** తమిళనాడులోని నీలగిరి జిల్లా కడలూరుకు చెందిన నర్సు సబీనా. వయనాడ్‌లో వరదలో చిక్కుకున్న 35 మందికి తక్షణ వైద్యం అందించి ప్రాణాలు కాపాడారామె. అందుకే స్వాతంత్ర్య దినోత్సవం రోజు తమిళనాడు ప్రభుత్వం ఈమెను కల్పనాచావ్లా అవార్డుతో సత్కరించింది.

చూరల్‌మల ప్రాంతంలో వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో సమీప నది ఒడ్డున 35 మంది గ్రామస్థులు చిక్కుకుపోయారు. జాతీయ విపత్తు నిర్వహణ బృందం అవతలివైపునకు వెళ్లి వారిని రక్షించాలనుకుంది. అందుకోసం జిప్‌లైన్లనూ ఏర్పాటుచేసింది. కానీ అక్కడ ఉన్నవారు తీవ్ర గాయాలతో ఉండడంతో వారికి తక్షణ వైద్యం అవసరమైంది. దాంతో నర్సులు.. అందులోనూ మగవారు కావాలని బృందం భావించింది. కానీ ఆసమయానికి అక్కడ ఎవరూ అందుబాటులో లేరు. దాంతో కడలూరుకు చెందిన నర్సు సబీనా ' ఆ బాధ్యత నాకు అప్పగించండి' అని ముందుకొచ్చారు. అందుకు రెస్క్యూ బృందం మొదట సంకోచించినా, సబీనా ధైర్యం వాళ్లలో నమ్మకాన్ని పెంచింది. జోరు వర్షంలో రెయిన్‌కోట్ వేసుకుని చేతిలో వైద్యపరికరాలు ఉన్న పెట్టెను పట్టుకుని బయదేరారు. ఆమె. కాళ్ల కింద ఉప్పొంగుతున్న వరదకు భయపడకుండా జిప్‌లైన్లో బాధితులను చేరుకుని వైద్యం అందించారు సబీనా, ఓ స్వచ్ఛంద సంస్థలో క్యాన్సర్ రోగులకూ చికిత్స అందిస్తున్నారీమె. ప్రస్తుతం సబీనా చేసిన సాహసం.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దగ్గరి నుంచి చూశాక వారి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమైంది. వారిలో చాలామంది నొప్పి కూడా తెలియనంత షాక్‌లో ఉండిపోయారు. వరదకో, పరిస్థితులకో నేను భయపడలేదు. వరద నీటిలో ఎక్కడ మెడికల్ బాక్స్ కింద పడిపోతుందేమోనని భయం వేసింది. వారిని రక్షించడమే ప్రధానం అనుకున్నా. అందుకే మొదట జిప్‌లైన్ల నేను వెళ్లాను. ఆ తర్వాత మా సర్, మరో ఇద్దరు వైద్యసిబ్బందీ వచ్చారు వారికి అవసరమైన చికిత్స అందించా అంటున్నారు సబీనా. ఈ కృషికి గుర్తింపుగానే తాజాగా తమిళనాడు ప్రభుత్వం ఈమెను కల్పనాచావ్లా అవార్డుతో సత్కరించింది. □

# పుస్తకం జీవితాన్ని మారుస్తుంది..



**ఆమె రోజూ తిరువనంతపురంలోని రాజ్ భవన్ రోడ్డుకి వెళుతుంది. గేటు బయట పెట్టిన చెత్తను తీసుకెళ్లుతుంటుంది. అలా ఆ భవనం మీదా ఇష్టాన్ని పెంచుకుంది. ఒక్కసారైనా లోపలికి వెళ్లాలి అనుకునేది. కానీ సాధ్యం కాదని సరిపెట్టుకునేది. అయితే ఓ రోజు.. ఆ భనం నుంచి పిలుపు రావడమే కాదు, పురస్కారాన్నీ అందుకుంది అంతేనా.. ఆమె జీవితం యూనివర్సిటీల్లో పాఠ్యాంశమైంది ఎవరామె. అదెలానో తెలుసుకుందాం..**

పుస్తకం.. జీవితాన్ని మారుస్తుంది అనడానికి నేనే ఉదాహరణ. నా పేరు ఎస్.ధనుజా కుమారి. అలాగని నేనేమీ పెద్ద చదువులు చదువుకోలేదు. కేరళ, తిరువనంతపురంలోని చెంగల్‌చూల అనే మురికివాడలో పుట్టాను. నిరుపేద కుటుంబం. అందరి పిల్లల్లానే బాగా చదువుకోవాలని ఉండేది. కానీ అది కలగానే మిగిలింది. నాన్న రోజూ తాగి రావడంతో ఇంట్లో గొడవలు.. దాంతో బడికి వెళ్లడం గగనమయ్యేది. అప్పుడు కొల్లాంలోని సిఎస్ఐ బాలికా మందిరంలో చేర్చారు. నాలుగు నుంచి ఆరోతరగతి వరకు అక్కడే చదువుకున్నా. అయితే అక్కడ ప్రతిరోజూ మా దినచర్య గురించి రాయమనేవారు టీచర్లు. అలా డైరీ రాయడం అలవాటైంది. పాఠశాల మారినా రాయడం మానలేదు. మొత్తమ్మీద రెండుమూడు బడులు మారి తొమ్మిది వరకూ చదుకోగలిగా. తరవాత బడి మాన్పించారు. ఒక పూట అయినా కడుపు నిండుతుందని చెత్త ఏరేదాన్ని. మెల్లగా అదే ఉపాధిగా మారింది. అలా కొన్నాళ్లకు పారిశుద్ధ్య కార్మికురాలిగా హరిత కర్మసేనలో వాలంటీర్‌నయ్యా. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరిస్తున్నా.

**ఆ అలవాటే...** నా దినచర్యను రాసే అలవాటు మాత్రం నాతోపాటే పెరిగి పెద్దదైంది. మనసుకు బాధ కలిగినా, సంతోషం అనిపించినా చేతికి దొరికిన చిత్తు కాగితంపైన అయినా రాసేదాన్ని. అలా నా భావోద్వేగాలన్నీ అక్షరరూపంలో బయటికి వచ్చిన తర్వాత మనసంతా ప్రశాంతంగా ఉండేది. వేరొకరితో పంచుకోవడంకన్నా ఇలా రాయడం నచ్చేది.నక్రమంగా రాతమీద ప్రేమ పెరిగింది. 2013లో 'ఇడం' అనే సాంస్కృతిక సంఘం కొందరు రచయితలతో కలిసి మా కాలనీ సందర్శించింది. వారిలో పిపి సత్యన్ అనే రచయిత నా అలవాటు చూసి.. ప్రోత్సహించారు. నా అనుభవాలు, మా కాలనీ ప్రజల జీవితాలు, సామాజికంగా మేం ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాస్తే అందరికీ తెలుస్తుంది అని చెప్పారు. అంతేకాదు, నన్ను విజిలా చిరప్పాడ్ అనే రచయిత్రికి పరిచయం చేశారాయన. ఆమె సహకంతోనే చెంగల్ చూలై ఎంద జీవితం (చెంకల్‌చూలైలో నా జీవితం) పుస్తకం రాయగలిగా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అట్టడుగుస్థాయి ప్రజలు.. ముఖ్యంగా మురికివాడల్లో నివసించే మాలాంటి వాళ్ల కోసమే ఈ రచన చేశా. ఇక్కడివారి జీవితాలు, పోరాటాలు, అనుభవాలకు ప్రతిబింబంగా రాసిన ఈ రచనకు విజిలా చేయూతనందించింది. అలా చింతా పబ్లిషర్స్ దీన్ని పదేళ్ల క్రితం పుస్తకంగా ప్రచురించారు. ఆన్‌లైన్‌లో ఈ పుస్తకం విక్రయాలు ఇప్పుడు పెరిగాయి. దీన్ని కేరళ ప్రభుత్వం తాజాగా కాలికట్,కన్నూర్ విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ పిజి విద్యార్థులకు పాఠ్యాంశంగా చేసింది.



**మర్చిపోలేను...** అది జరిగిన కొన్నాళ్లకు.. నాకో లెటర్ వచ్చింది. అది రాజ్‌భవన్ నుంచి ఆహ్వానం.. ఆగస్టు 15న వచ్చి గవర్నర్ చేతులమీదుగా పురస్కారం అందుకోవాలన్నది సారాంశం. నన్ను నేను నమ్మలేకపోయాను. ఆ భవనంలో అడుగుపెడతానని కలలో కూడా ఊహించలేదు. అలాంటిది శక్తిమంతమైన మహిళ అంటూ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్‌ఖాన్ నన్ను ప్రశంసిస్తుంటే కన్నీళ్లు ఆగలేదు. ఇదంతా ఆ పుస్తకం గొప్పతనమే. ఓసారి నా వృత్తిలో భాగంగా.. ప్రముఖ రచయిత జిఆర్ ఇందుగోపాలన్ ఇంటికి చెత్త సేకరించడానికి వెళ్లినప్పుడు.. మీరు రచయిత్రి ధనుజా కుమారి కదా అని ఆయన అడగడం గర్వంగా అనిపించింది. ఆయన నా పుస్తకం చదివారట. అలాగే ఓ చలనచిత్రానికి స్క్రీన్‌ప్లే రాసేటప్పుడు మురికివాడల జీవితానికి సంబంధించిన వివరాల కోసం నా పుస్తకాన్ని రిఫరెన్స్‌గా తీసుకున్నారు. భవిష్యత్తులో మరొక పుస్తకం రాయడానికి సిద్ధపడుతున్నా. చెంగల్‌చూలై ప్రాంతం చరిత్రను డాక్యుమెంటరీ తీయాలనుకుంటున్నా. ఇదండీ 48 ఏళ్ల ధనుజాకుమారి..ఓ పారిశుద్ధ్య కార్మికురాలి కథ. □

# పరికిణీకి పూల ఓణీ..





అప్పుడే కాలేజీలో అడుగుపెట్టన అమ్మాయైనా.. ఇద్దరు పిల్లల తల్లయినా.. మనవళ్లు, మనవరాళ్లని చూసుకుని మురిసిపోయే బామ్మయినా.. మనసు పారేసుకునే దుస్తులేవంటే లంగాఓణీ పేరు చెప్పాల్సిందే! దాని అందమే వేరు. అందుకే తరాలెన్ని మారినా ఫ్యాషన్ ప్రపంచంలో రారాణిలా వెలుగుతోంది వస్త్ర శ్రేణి. అమ్మాయిలే లక్ష్మీదేవిలా నట్టింట తిరిగితే చక్కని అనందం. చట్టుకున్న కట్టేసుకోవాలన్నా.. బుట్టబొమ్మలా కనిపించాలన్నా లంగాఓణీ కాకుండా మరొకటి ఉంటుందా?

అలాగని ఎప్పుడూ పట్టేనా? మరీ మెడరన్‌గా కనిపించినా బాగోదు. కాబట్ట, కత్తగా కోరుకునేఆరు మనసు పారేసుకుంటోంది ఈ పూల ఓణీలపైనే! పరికిణీ పట్టుదైనా, కాటన్, రేయాన్, నెట్ వంటి ఆధునిక రకానిదైనా వీటిని జతచేసి మరిసిపోతున్నారు మెతనతని సిల్క్ ఓణీ.. దానిపై ఆకర్షించే కలంకారీ, పిచ్‌వాయీ, మధుబనీ.. వంటి ఏళ్లనాటి కళలతోపాటు మోడరన్ ఆర్ట్‌నీ అద్దుకున్న పూలు.. చూడచక్కగా లేవూ? పూల సుకుమారం ఉన్న అమ్మాయిలు వాటినే చుట్టుకుని మరింత మెరవడం ఖాయమనిపించట్లేదు? సందర్భమూదైనా చక్కగా ఇమిడిపోవాలి అనుకునే అమ్మాయిలకు ఈ మినిమల్ ఫ్యాషన్ మరింత నప్పడం ఖాయం. పైగా సందర్భాన్ని బట్టి.. దీన్నే లెహెంగా స్టైల్‌లోనూ వేసుకోవచ్చు. కాబట్టే.. ఈ తరహా లంగాఓణీలకే అమ్మాయిల ఓటిప్పుడు. మీదీ ఈ తరుహా ఆలోచనేనా? అయితే.. డిజైన్ చేయించుకోండి మరి. □







# సంతాన సమస్యలకు ధనురాసనం!



ధనురాసనం! హార్మోనుల్లో అసమతుల్యత, నెలసరి సమస్యలు.. అమ్మతనాన్ని అడ్డుకునే కారణాలెన్నో! ధనురాసనం ప్రయత్నించండి.. ఈ సమస్యలను దూరం చేస్తుంది. ధనుస్సు అంటే విల్లు.. ఈ ఆసనంలో శరీరం విల్లులా కనపిస్తుంది. కాబట్టే, ధనురాసనమని పేరు. దీన్ని వేయడానికి ముందు బోర్లా పడుకోవాలి. నెమనమదిగా మెకాళ్లను మడిచి, రెండు చేతులతో కాళ్ల చీలమండలను పట్టుకోవాలి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ ఛాతీని నేల నుంచి పైకి లేపాలి. ఇదే క్రమంలో కాళ్లనూ తొడభాగం వరకు పైకి లేపాలి. శరీరం మొత్తం పొట్టపైనే ఆధారపడి ఉంటుంది. శరీరాన్ని బిగదీసినట్లుగా కాకుండా వీలైనంత ప్రశాంతంగా ఉంచాలి. దీర్ఘశ్వాస తీసుకుని వదులుతూ 15 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా ఛాతీనీ, కాళ్లను కిందకి దింపాలి. ఆపై శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలి. ఈ ఆసనం వెన్నెముకను దృఢపరుస్తుంది. హార్మోన్ల అసమతుల్యతను తగ్గించి, నెలసరిని క్రమం చేస్తుంది. ప్రత్యుత్పత్తి అవయవాలు, మూత్రపిండాలకూ మేలు చేస్తుంది. దీంతోపాటు శరీరానికి తగినంతగా ప్రొటీన్, ఐరన్ అందేలా చేసుకోండి. జంక్‌ఫుడ్‌కి దూరంగా ఉంటూ బీట్‌రూట్, నట్స్, బెల్లం, అవిసెలు వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వండి. □

# గట్ హెల్త్-2

ఆరోగ్య భాగ్యం



**డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి**

**జాగ్రత్తలు -చికిత్స:** తల్లిపాలు చంటి పిల్లలకి త్రాగించడం అన్ని విధాలా మంచిది. గట్‌ఫ్లోరా డెవలప్ కావడానికి 2-3 సంవత్సరాలు పడుతుంది కాబట్టి పిల్లలకి తగిన పోషకాహారాన్ని సమపాళ్లల్లో అందివ్వాల్సి ఉంటుంది. గట్‌హెల్త్‌ని ఇంప్రూవ్ చేయడానికి వత్తిడిని తగ్గించుకోవాలి. మెడిటేషన్, వాకింగ్, మసాజ్, ఫ్యామిలీ ఫ్రెండ్స్‌తో మాట్లాడడం, నవ్వడం, యోగా, పెంపుడు జంతువులతో ఆడుకోవడం మ్యూజిక్ వినడం, ఎక్స్‌ర్‌సైజ్ చేయడం, ఆటలాడడం, వంటి రిలాక్సేషనన టెక్నిక్స్‌ని అలవాటు చేసుకోవాలి. సరైన నిద్ర 6-8 గంటలు అవసరం రాత్రిళ్ళు ఎక్కువగా మేల్కోనరాదు. చిరుతిండ్లు తినరాదు. గట్‌హెల్త్ బాగుందనటానికి గుర్తు నార్మల్ బవల్ మూవ్‌మెంట్స్ రెగ్యులర్‌గా, సాఫీగా ఏ ఇబ్బంది లేకుండా ఉండడమే. నాచురల్ గట్‌క్లీనింగ్‌కి గోరువెచ్చని నీరు లెమన్, అల్లం మంచిది. నీళ్లు, మజ్జిగ, వెజిటబుల్ సూప్స్, గంజి వంటి ద్రవాహారం పుచ్చకాయ, కీర, టమోటా, బ్రకోలీ, పాలకూర తీసుకోవాలి. గట్‌రీసెట్ కావడానికి మూడు రోజులు పడుతుంది. కాబట్టి మితాహారం, ఎక్స్‌ర్‌సైజ్,తృణధాన్యాలు, పులియ బెట్టిన ఆహారాలు, పెరుగు, పండ్లు తీసుకోవాలి. గట్ హెల్త్ గట్ బ్యాక్టీరియా పెంపొందించడానికి పీచు పదార్థాలు, ప్రీ బయాటిక్స్, ప్రొబయాటిక్స్, పాలీఫెనాల్స్, ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ ఉన్న ఆహార పదార్థాల్ని తీసుకోవాలి. ప్రాసెస్ట్ ఫూడ్, జంక్‌ఫుడ్, షుగర్స్, ఫ్యాట్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోరాదు. పీచు అధికంగా ఉన్న ఆకుకూరలు, పండ్లు, ఆపిల్, నారింజ, నిమ్మ కూరగాయలు తీసుకోవాలి. ప్రీబయాటిక్స్ ఉన్న అరటి, ఉల్లి, వెల్లుల్లి, మాపుల్‌సిరప్ తీసుకోవాలి. పెరుగు, ఊరగాయలు,కిమ్చి, సార్‌క్రాట్, కొంబుచా, కెఫిర్ వంటి ప్రోబయాటిక్స్ తీసుకోవాలి. అన్ని రకాల సీజనల్ పండ్లు,డార్క్ చాక్‌లెట్స్, పీనట్స్, గ్రీన్ టీకాఫీ, రెడ్‌వైన్, పసుపు, అల్లం, మిరియాలు, టమోటా, కాలిఫ్లవర్, బ్రకోలీ, క్యాబేజి, మొలకెత్తిన గింజలు, లెగ్యూమ్స్ ఉన్న పాలీఫెనాల్స్ ఎక్కువగా తీసుకోవాలి. అవిసె, బియాసీడ్స్, సోయాబీన్స్, కనోలా ఆయిల్, ఆలివ్ ఆయిల్, ట్యూనా, సాల్మన్ చేపలున్న ఒమెగా 3 ఫ్యాటతీ ఆసిడ్స్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. కొలాజెన్ ఎక్కువగా ఉండి ఎముకల గట్టిదనానికి ఉపయోగ పడే సిట్రస్ పండ్లు, బ్రకోలీ, మాంసం, గ్రుడ్లు, నట్స్,రాస్‌బెర్రీస్, పుచ్చ కాయ, ద్రాక్ష, దానిమ్మ, డ్రైఫ్రూట్స్,కివి, ఖర్జురాలు, గుమ్మడి అవకాడో, చిలగడ దుంపలు, బఠానీ, ఆపిల్, సోయామిల్క్, జీడిపప్పు, క్యారట్స్, బీట్‌రూట్, ఆలోవెరా, మొక్క జొన్న, తృణధాన్యాలు, పీచెస్, బ్రౌన్‌రైస్, పిస్తా, బాదం, గోంగూర ఉన్న ఆహార పదార్థాల్ని తగుపాళ్లలో తీసుకోవడం మంచిది. టైం ప్రకారం ఆహారాన్ని నమిలి తినాలి. పెరుగు, మజ్జిగలో కొత్తిమీర, పుదీనా కరివేపాకు, అల్లం వేసుకొని తినాలి ఉప్పునీటితో నోరు పుక్కిలించాలి.

**మానివేయాల్సినవి :** రెడ్‌మీట్, క్రొవ్వు, పాలుత్పత్తులు, వేపుళ్లు, బేకరీఫుడ్, బ్రెడ్, పాస్తా, శాక్రిన్ షుగర్స్ వంటి కృత్రిమ చక్కెరాలు, రసాయనాలు, రంగులు వేసినవి, కూల్‌డ్రింక్స్, కోర్, ఐస్‌క్రీమ్స్, ఆల్కహాల్, స్మోరింగ్, ఇష్టానుసారం మందులు వాడకుండా ఉంటే గట్‌హెల్త్ బాగుంటుంది.

**హోమియో చికిత్స: నక్స్ వామికా:** ఆల్కహాల్, డ్రగ్స్, ఆంటి బయాటిక్స్ మందులు ఎక్కువగా వాడేవారిలో,రాత్రిళ్ల ఎక్కువసేపు మేల్కొని, పార్టీలతో ఎంజాయ్ చేసేవారిలో,కాఫీ, టీలు ఎక్కువగా త్రాగేవారిలో, వత్తిడితో చిరాకు,కోపం, ఉద్రేకం చెందే వారిలో గట్‌హెల్త్‌కి మంచి మందు.

**కార్బోవెట్:** గ్యాస్ ట్రబుల్, పొట్ట ఉబ్బరం, కడుపులో బరువుగా ఉండడం, వ్యాయామం లేకపోవడం, కడుపునొప్పి, క్రొవ్వు పదార్థాలు ఎక్కువగా తినేవారిలో గట్‌హెల్త్ సమస్యల కిది మంచి మందు.

**బ్రయోనియా:** గట్‌హెల్త్‌లో మంచి బ్యాక్టీరియా తగ్గి నోరు, ప్రేవులు రెక్టమ్ పొడారి ఉండడం వల్ల మలబద్ధకం, ఆకలి లేక పోవడం, కడుపు నొప్పి, దాహం ఎక్కువగా ఉండే వారికిది మంచి మందు.

**లైకోపోడియం:** అజీర్ణం, గ్యాస్ ట్రబుల్, నడుం చుట్టు పొట్ట ఉబ్బరంతో బట్టలు వదులు చేసుకోవడం, క్రింది పొత్తి కడుపులో నొప్పి మలబద్ధకం, శుషినకంచిపోయి బరువు తగ్గేవారికిది మంచిమందు

**ఆల్స్ ఆల్బ్:** ఆహారం వాసన, చూసిన, కడుపులో మంట నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, భయం, ఆందోళన, అశాంతి, వత్తిడితో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిలో గట్‌హెల్త్ సరిగా లేక జీర్ణకోశ సమస్యలతో బాధపడే వారికిది మంచిమందు.

**నేట్రంకార్బ్ :** అజీర్ణం, గుండెలో మంట, కడుపులో అల్సర్స్, గ్యాస్‌ట్రబుల్, నురుగు బంకతో కూడిన విరేచనాలకి, గట్‌హెల్త్‌కిది మేలైన మందు. పాలు, డైరీ ఉత్పత్తులు పడవు. ఇవేగాక ఆలోస్, కోలోసింథ్, చైనా, గ్రాఫైటిస్, రూస్టాక్స్, బెల్ కాలీఫాస్, మెర్క్‌సాల్ మందుల్ని గట్‌హెల్త్ లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. □

# మెరిసే మోముకు బొప్పాయి గింజలు



ఎక్కడ చూడూ జ్వరాలే! రోగనిరోధకశక్తి పెరుగుతుందనో, ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరగాలనో బొప్పాయి తినేవారి సంఖ్యా ఎక్కువే కదూ! మరి వాటి గింజలనేం చేస్తున్నారు? పడేస్తున్నారా! వద్దండీ బాబూ.. వాటితో అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే..

✦.బొప్పాయి గింజ లను మెత్తగా మిక్సీ పట్టాలి. దానికి కాస్త తేనె చేర్చి, కడిగిన ముఖానికి పట్టించి అయిదు నిమిషాలు వదిలేయాలి. ఆపై చేతిని తడి చేసుకుంటూ మరో అయిదు నిమిషాలు మృదువుగా రుద్ది, గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది మంచి స్క్రబ్‌లా పనిచేస్తుంది.

✦ బొప్పాయి గిజంల్ని బాగా ఎండబెట్టాలి. తరవాత మెత్తగా చేసుకుని పొడిగా, శుభ్రంగా ఉండే సీసాలో భద్రపరచుకోవాలి. అవసరమైనప్పుడు స్పూను పొడికి తగినంత తేనె, పాలు కలిపి పేస్ప్యాక్‌లా చేసుకుంటే సరి మెరిసే మోము మీ సొంతం.

✦ స్పూను బొప్పాయి గింజల పొడికి అరచెంచా చొప్పున బొప్పాయి గుజ్జు, పెరుగు, తగినన్ని నీళ్లు కలిపి, ముఖానికి పట్టించండి. ఈ ప్యాక్ ముడతలను దరిచేరనీయదు.

✦ ఈ గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఎ,సి,ఇ విటమిన్లు వృద్ధాప్య ఛాయల్ని దరిచేరనీయవు. ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్స్ చర్మకణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీనిలోని పపైన్ అనే ఎంజైమ్, మినరల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ని తగించడమే కాదు. ఆక్సిడేటివ్ స్టెస్ నుంచీ చర్మాన్ని కాపాడతాయి. అయితే ఎంత సహజసిద్ధమైనవైనా ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మాత్రం తప్పనిసరి. □

# గణపతి పూజలో పుస్తకాలు !



వినాయక శబ్దంలోని 'వి' అనేది విశ్వం, విశిష్టత, విశాలతలకు ప్రతీక. వినాయకుడు నాయకులలో విశిష్టుడు, విశ్వ పూజనీయుడు, 'శుక్లాంబరధరం విష్ణుం' అంటూ గణేశుని విష్ణువుగా భావించి పూజిస్తాం. విష్ణుమూర్తి వలె గణేశుడు వ్యాపన శక్తి కలిగినవాడు. ప్రసన్నత ప్రతిఫలించే గజముఖుణ్ణి 'ప్రసన్న వదన ధ్యాయేత్' అంటూ అర్చిస్తాం. వ్యాసుడు మహాభారతాన్ని వినాయకుడి చేత రాయించదలచుకున్నాడు. అలా చెప్పినప్పుడు 'ఆపకుండా చెబితే రాస్తాను' అంటూ గణేశుడు షరతు పెట్టాడు. బదులుగా వ్యాసమహర్షి అర్థం చేసుకుని రాయాలింటూ ప్రతి షరతు విధించాడు. ఏదైనా వేగంగా సాగాలి అన్నది గణపతి సందేశం. ఏ విషయాన్నైనా అర్థం చేసుకున్న తర్వాతే లిఖించాలి అన్నది మహర్షి ప్రబోధ వినాయకుడు లిఖించిన భారతం పంచమ వేదమైంది. తొలి లేఖకుడైన గణపతి పూజలో పుస్తకాలు,కలము ఉంచడం సంప్రదాయమైంది. □



ఆధ్యాత్మికం

# అందం, ఆరోగ్యం కుంకుమపువ్వు



కొన్ని మిఠాయిల్లో కుంకుమపువ్వు వేస్తుంటాం కదా! అది రుచి కోసమా, ఆరోగ్యం కోసమా అనే సందేహం వస్తుంటుంది కొందరికి. చాలా ఖరీదైంది కనుక వేయకపోతేనేం అనిపించడమూ సహజమే. ఇంతకీ దీని వల్ల లాభాలేంటో చూద్దాం.

కుంకుమపువ్వు పూలవాసన, కస్తూరి పరిమళంతో కొంచెం తియ్యగా, కొంచెం ఘాటుగా ఉంటుంది. తెలిసీ తెలియనట్టుగా కాస్తంత చేదు కూడా ఉంటుంది. దీనిలో కెలొరీలు విస్తారంగా ఉండటమే కాదు, పీచు, ప్రొటీన్లు, సి-విటమిన్, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. కుంకుమపువ్వు కంటిచూపును మెరుగుపరుస్తుంది. రక్త పోటును, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. ఆకలి మంట, తాపం వంటి ఇబ్బందులను నివారిస్తుంది. ఉబ్బసం, హైపర్‌టెన్షన్, మానసిక ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. విసుగుదలను తగ్గించి ఉల్లాసం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇది రోగనిరోధకశకినతని పెంచి, ఫ్లూ, హెపటైటిస్ వంటి వైరస్‌ల నుంచి కాపాడుతుంది. నిద్రలేమిని, మానసిక సమస్యలను నివారిస్తుంది. కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తుంది. కుంకుమపువ్వు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీన్ని అతి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించాలి. □

# ఈ ప్లేయర్ల స్టయిలే వేరు



## ● ఒకే ఫ్రాంచైజీకి కమిట్మెంట్ ● వేలంలో ఎక్కువ ధర పెట్టినా ఇతరులకు నో ● ఐపిఎల్ హిస్టరీలో ఈ ఆటగాళ్లు రికార్డు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టి20 లీగ్‌లో ఒకటిగా పరిగణిస్తున్నారు. అంతే కాకుండా వరల్డ్‌లోనే అత్యంత ఖరీదైన లీగ్ హోదానుకూడా కలిగి ఉంది. ప్రతీ దేశంలోని యువ, వెటరన్ ఆటగాళ్లు ఇందులో ఆడేందుకు ఆసక్తి చూపుతారు. అయితే వీరిలో ఎంపిక చేసిన కొంత మంది ఆటగాళ్లకు మాత్రమే అవకాశం వస్తుంది. ఇప్పటి వరకూ ఐపిఎల్ 17 సీజన్లలో వివిధ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించిన చాలా మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే కొంత మంది భారత్ ఆటగాళ్లు మాత్రం ఎప్పుడూ ఒకే జట్టు కోసం ఆడుతుండటం ఐపిఎల్ చరిత్రలోనే ఒక రికార్డు. మెగా వేలంలో ఇతర ఫ్రాంచైజీలు ఎక్కువ ధర పెట్టినా తన జట్టును విడిచిపెట్టే ఆలోచన చేయలేదు. వాటికి వెళ్లకుండా ఒకే జట్టులో కొనసాగుతున్న ఐదుగురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు.

ఐపిఎల్ ప్రారంభం నుండి విరాట్ కోహ్లీ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీలో భాగమైపోయాడు. ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ ఫ్రాంచైజీ తప్ప మరే ఇతర ఫ్రాంచైజీల తరపున ఆడకుండా ఒకే టీమ్‌లో కొనసాగుతున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా కోహ్లీ పేరిట నమోదైంది. అలాగే భారత్ జట్టు ప్రముఖ ఫాస్ట్ బౌలర్ జస్ప్రిత్ బుమ్రా స్టైల్ వేరు. మెగా వేలంలో బుమ్రా వేలంలోకి వస్తే పెద్ద ఎత్తున రేటు పెట్టి సొంతం చేసుకోవాలని పలు ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నా వారికి అటువంటి అవకాశం ఇవ్వడం లేదు. కానీ ఇతనిని ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఇప్పటికీ అట్టిపెట్టుకుంది. ఆ జట్టును తప్ప వేరే వాటికి వెళ్లే ఆలోచనే చేయకుండా కొనసాగుతున్నాడు. ఈ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ తన ఐపిఎల్ కెరీర్‌ను 2013లో ముంబై ఇండియన్స్ కోసం ఆడటం ప్రారంభించాడు. ఇదే ఒరవడిలో ఇప్పటకీ కొనసాగుతూ జట్టులో భాగమయ్యాడు.

ఇక గాడ్ ఆఫ్ క్రికెట్‌గా గుర్తింపు పొందిన సచిన్ టెండూల్కర్ తన ఐపిఎల్ కెరీర్‌లో ముంబై ఇండియన్స్ తరపున మాత్రమే ఆడాడు. అతని ఐపిఎల్ కెరీర్ 6 సంవత్సరాలు కొనసాగింది. టెండూల్కర్ 78 మ్యాచ్‌లు ఆడి 34.84 సగటుతో 2334 పరుగులు చేశారు. అలాగే భారత్ జట్టు వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కూడా చాలా కాలంగా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో భాగంగా ఉన్నాడు. ప్రస్తుతం అతను ఆ జట్టు కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ 2016లో రిషబ్ పంబ్ పంత్‌ను తమ జట్టులో చేర్చుకుంది. ఇప్పటి వరకూ ఈ ఫ్రాంచైజీని విడిచి పెట్టి వెళ్ల లేదు.. ఇప్పటి వరకూ 111 మ్యాచ్‌లు ఆడిన పంత్ 3284 పరుగులు చేశాడు. మరో యువ బ్యాట్స్‌మెన్ పృధ్వీ షా సారధ్యంలో 2018లో అండర్-19 ప్రపంచ కప్‌ను భారత్‌కు అందించాడు. ఆ సంవత్సరం జరిగిన ఐపీఎల్ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. అతను ఇప్పటికీ ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగమై కీలంగా మారాడు. అతని కెరీర్‌లో 79 మ్యాచ్‌లు ఆడి 23.95 సగటుతో 1892 పరుగులు చేశాడు.



## న్యూజిలాండ్-అఫ్ఘాన్ టెస్ట్ రద్దు

### రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంకకు పయనం

**న్యూఢిల్లీ:** భారత్‌లోని నోయిడా వేదికగా ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దయింది. ఈ నెల 9న ప్రారంభమై 13వ తేదీ వరకూ మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా, వర్షం, నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఐదవ రోజు శుక్రవారం ఆట కూడా రద్దయింది. దీంతో 5 రోజుల పాటు జరగాల్సిన ఈ చారిత్రాత్మక టెస్టు మ్యాచ్ కనీసం టాస్ కూడా పడకుండానే తుడిచిపెట్టుకుపోయింది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు స్పందిస్తూ నోయిడాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ రద్దు చేయబడిందని ప్రకటించింది. ఐదవ రోజు ప్రారంభంలోనే అంపైర్లు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపింది. ఈ నెల 18న ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్ కోసం బ్లాక్ క్యాప్స్ శ్రీలంకకు పయనం కానున్నారని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. మరోపక్క నోయిడా మైదానంలోని సౌకర్యాలపై ఇప్పటికే ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు, ప్లేయర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇక నోయిడాకు ఎన్నడూ వచ్చేది లేదని స్పష్టం చేసింది. కాగా ఈ సిరీస్ వాస్తవానికి ఈ నెల 9న ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కుండపోత వర్షం వల్ల మైదానం ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారింది. అయితే తొలి రెండు రోజులు పగలు సమయంలో పెద్దగా వర్షం కురవనప్పటికీ మైదానాన్ని గ్రౌండ్ స్టాఫ్ సిద్ధం చేయలేకపోయారు. గ్రేటర్ నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే అందుకు కారణం. గ్రౌండ్‌లో కురిసిన నీరు బయటకు వెళ్లేందుకు అసలు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు, మైదానాన్ని సన్నద్ధం చేసే పరికరాలు అందుబాటులో లేవు. ఆ తర్వాత మరింత వర్షాలు కురియడంతో గ్రౌండ్ మొత్తం చిన్న పాటి చెరువులా తయారైంది. ఆఖరి మూడు రోజులు కనీసం ఆటగాళ్లు ఎవరూ హోటల్ నుండి స్టేడియంకు కూడా రాలేదు. అంటే నోయిడా మైదానంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. చివరకు 5 రోజులూ జరగాల్సిన ఐదు మ్యాచ్‌లు ఒక్క బాల్ కూడా పడకుండానే ముగిసిపోయాయి. ఈ టెస్ట్ క్రికెట్‌లో తమ ఉనికి చాటుకుందామని భావించిన రెండు జట్లకు నిరాశే ఎదురైంది. దీంతో న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్థాన్ జట్లు నోయిడా మైదానంలో సౌకర్యాలు లేకపోవడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.

## కరేబియన్ లీగ్‌లో లూసియా కింగ్స్ హ్యాట్రిక్

### సెయింట్ కిట్స్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** కరేబియన్ ప్రీమియర్ లీగ్-2024లో సెయింట్‌లూసియా కింగ్స్ హ్యాట్రిక్ దిశగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా లూసియా కింగ్ తమ మూడో విజయాన్ని నమోదు చేసింది. గ్రాస్ ఐలెట్ వేదికగా శుక్రవారం జరిగిన సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ పేట్రియాట్స్ జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ కిట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. సెయింట్ కిట్స్ బ్యాటర్లలో ఆండ్రీ ఫ్లెచర్ 62 పరుగులు, రూసోలు హాఫ్ సెంచరీలతో మెరిశారు. సెయింట్ లూసియా బౌలర్లలో అల్జారీ జోషఫ్ 2 వికెట్లు పడగొట్టగా, ఛేజ్, వీస్, సద్రక్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం 174 పరుగుల లక్ష్యాన్ని సెయింట్ లూసియా కింగ్స్ 16.3 ఓవర్లలో కేవలం 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ఊదిపడేసింది. లక్ష్య ఛేదనలో ఓపెనర్లు ఫాఫ్ డుప్లెసిస్, జాన్సెన్ చార్లెస్ విధ్వంసం సృష్టించారు. ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. చార్లెస్ 42 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 74 పరుగులు చేయగా, డుప్లెసిస్ 31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 62 పరుగులు చేసి ఔటయ్యారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో హసరంగా, క్లార్క్‌సన్ తలా 2 వికెట్లు సాధించారు.



## హాంకాంగ్ ఓపెన్‌లో.. భారత్ మహిళా షట్లర్లకు షాక్

**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్‌లో భారత్ మహిళా షట్లర్లకు ఊహించని షాక్ తగిలింది. త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ ద్వయం ప్రీ క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఈ మ్యాచ్‌లో రెండో సీడ్ చైనా జంట చేతిలో త్రీసా, గాయత్రీజోడీ ఓటమి పాలైంది. లీ షెంగ్, టాన్‌నింగ్‌ల ధాటికి తొలి సెట్ కోల్పోయిన భారత్ అమ్మాయిలు రెండో సెట్‌లో పుంజుకున్నారు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చారు. కానీ చివరకు 11-21, 20-22తో భారత్ జోడీ పరాజయంపాలైంది. కాగా ఇప్పటికే పురుషుల సింగిల్స్‌లో భారత్ యువకెరటం చిరాగ్ సేన్ క్వాలిఫయింగ్ రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఇక మహిళల విభాగంలో పాండా సిస్టర్స్ రుతుపర్ణ, శ్వేతపర్ణ జోడీ చైనీస్ తైపీ ద్వయం చేతిలో కంగు తింది.

# హైదరాబాద్ క్రికెట్ జట్టుకు 25 లక్షల నజరానా

### -హెచ్‌సిఎ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు



విజేత జట్టుతో హెచ్‌సిఎ కార్యవర్గం

**హైదరాబాద్, సెప్టెంబరు 13,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ జట్టుకు హెచ్‌సిఎ అధ్యక్షులు అర్శినపల్లి జగన్మోహన్ భారీ నగదు బహుమతిని ప్రకటించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఆల్‌ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ఛాంపియన్‌గా అవతరించింది. గత రంజీ సీజన్‌లో ప్లేట్ డివిజన్‌లో అజేయ విజేతగా నిలిచిన హైదరాబాద్ ...బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ మేటి జట్లను చిత్తు చేసింది. గత సీజన్ నుంచి ఇప్పటి వరకు అజేయ రికార్డును కొనసాగించింది. దీంతో సీనియర్ మెన్స్ జట్టుకు రూ.25లక్షల బహుమతి అందజేస్తున్నట్లు హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్మోహన్‌రావు ప్రకటించారు. ఈమేరకు శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ ప్లేయర్లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రావు మాట్లాడుతూ సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ ఈ సీజన్‌లో గెలవడం అలవాటుగా మార్చుకుంది. సొంతగడ్డకు అవల సాధించిన విజయం ఎప్పుడు ప్రత్యేకమే. బుచ్చిబాబు ట్రోఫీసైతం ఈకోవలోకే వస్తుంది. రానున్న రంజీ సీజన్‌కు హైదరాబాద్ సిద్ధం కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షులు దల్జీత్‌సింగ్, జాయింట్ సెక్రటరీ బసవరాజు, ట్రేజరర్ సీజే శ్రీనివాస్, హెచ్‌సిఎ సీనియర్ సభ్యులు ఆగమ్‌రావు,సిఈవో సునీల్ తదతరులు పాల్గొన్నారు.

# వాణిజ్యం


## వడ్డీరేట్ల కోతపై ఆర్‌బిఐ గవర్నర్ సమాధానం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండడంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్ల కోత ప్రారంభిస్తుందనే అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా వడ్డీరేట్లలో మార్పులు చేయొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడారు. సింగపూర్‌లో నిర్వహించిన ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరం 2024లో పాల్గొన్న ఆయన రేట్ల కోతతో పాటు వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న లక్ష్యాన్ని చేరుకోగలిగామని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. అయితే తమ లక్ష్యం 4శాతమని చెప్పారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లోనూ దీనిపై చర్చించామని తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినంతమాత్రాన, వడ్డీరేట్ల కోత వైపు తొందరపడి నిర్ణయం తీసుకోబోమని చెప్పారు. ఇతర కేంద్ర బ్యాంకు విధానకర్తలూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయట పడి వేగంగా పుంజుకుందన్నారు. 2021-24 మధ్య సగటున 8శాతం కంటే ఎక్కువ వాస్తవ జిడిపి వృద్ధిని నమోదు చేసిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 జిడిపి వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. అతిపెద్ద వాణిజ్య రియల్ ఎస్టేట్ సంస్థలకు రుణాలు అందిస్తున్న బ్యాంకులకు షార్ట్‌సెల్లర్ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉందని, ఆయా సంస్థలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. అసాధారణ రీతిలో పెరిగిపోతున్న ఈ రుణాలు అభివృద్ధి చెందిన, అతి తక్కువ, మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలకు ముప్పు పొంచి ఉందని పేర్కొన్నారు.



## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 13:** అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల మధ్య శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా దాదాపు అదే బాట లోనే పయనించాయి. చివరకు స్వల్ప నష్టాలతో ముగిసాయి. గరిష్టాల వద్ద లాభాల స్వీకరణ ఇందుకు కారణం. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రం రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 83,091.55 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,653.22 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 71.77 పాయింట్ల నష్టంతో 82,890 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 32.40 పాయింట్లు నష్టపోయి 25,356 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.90 డాలర్లుగా ఉంది. అదానీ పోర్ట్స్, ఐటిసి, భారతీఎయిర్ టెల్, ఎన్‌టిపిసి, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్‌యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 72.62 డాలర్ల వద్ద ట్రేడయింది. బంగారం ఔన్సు 2,595.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## 'అవన్నీ తప్పుడు ఆరోపణలు': సెబీ చీఫ్

**ముంబై, సెప్టెంబరు 13:** తనపై వచ్చిన ఆరోపణలపై సెబి చీఫ్‌మాధవీ పురీ బచ్ తొలిసారి స్పందించారు. సెబి చీఫ్‌గా ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఆ ఆరోపణలు తప్పని, దురుద్దేశాలతో కూడినవని పేర్కొన్నారు. సెబి నిబంధనలు, మార్గదర్శకాలకు కట్టుబడి ఉన్నానంటూ పేర్కొన్నారు. ఈ మేరకు వ్యక్తిగతంగా శుక్రవారం ఓ ప్రకటన జారీ చేశారు. అదానీ గ్రూప్‌తో పాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల వ్యవహారంలో సెబి చీఫ్‌పై ఇటీవల ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అదానీ గ్రూప్ కంపెనీలపై కావాలనే ఆమె నెమ్మదిగా దర్యాప్తు చేస్తున్నారని, ఇందుకు కారణం బచ్ గతంలో ఆ గ్రూప్‌లో పెట్టిన పెట్టుబడులు, ఒప్పందాలే కారణమని హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం విదితమే. ఆ పై కాంగ్రెస్ కూడా ఆమెపై విర్భలు ఎక్కుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకుంటున్నారని, అలాగే మాధవి దర్యాప్తు చేస్తున్న కంపెనీల నుంచి ఆమె భర్త ధావల్ బచ్‌కు చెందిన కన్సల్టెన్సీ సంస్థ ఆదాయాలను ఆర్జిస్తోందన్నది ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలపై ఇంకా బచ్ స్పందించలేదంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించిన వేళ ఆమె ప్రకటన విడుదల చేయడం విశేషం.



## హిండెన్ బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్

**ముంబై, సెప్టెంబర్ 13:** అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్ బర్గ్ మరోసారి తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం ఫ్రీజ్ చేసిందని ఆరోపించింది. కుట్రపూరితంగానే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని తెలిపింది. ఆ నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. గోథమ్ సిటీ స్టోరీలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేకాకుండా అకౌంట్లకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకంగా చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూపన తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ ప్రతిష్ట మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. అదానీగ్రూప్‌తో సంబంధముందని చెబుతున్నకంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్లకుపైగా నిధులను ఫ్రీజ్ చేసినట్లు స్విస్ సంస్థ గోథమ్ సిటీ ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ స్టోరీ లింక్‌ని హిండెన్‌బర్గ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఫెడరల్ క్రిమినల్ కోర్ట్ (ఎఫ్‌సిసి) నుంచి వచ్చిన ఉత్తర్వు ప్రకారం అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై జెనీవా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం దర్యాప్తు చేస్తోందని తెలిపింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని వెల్లడించింది. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తులో తేలిందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ విరుచుకుపడింది.




## టిసిఎస్ ఉద్యోగులకు ఐటి శాఖ పన్ను నోటీసులు

**ముంబై, సెప్టెంబర్ 13:** ప్రముఖ ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది. సుమారు 30 నుంచి 40వేల మందికి ఈ నోటీసులు అందినట్లుతెలిసింది. మూలం వద్ద పన్ను కోత విషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్నుశాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ కథనంలోపేర్కొంది. సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టిడిఎస్‌కు సంబందించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టిడిఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటి చట్టం సెక్షన్ 143కి లోబడి సెప్టెంబరు 9న ఐటి శాఖ ఈ నోటీసులు జారీచేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు కూడా నిలిపివేసినట్లు తెలిసింది. ఐటి శాఖ నోటీసులపై స్పందించిన టిసిఎస్, అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.




## దేశీయంగా మళ్లీ ఫోర్డ్ వాహన తయారీ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 13:** అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ దేశీయ మార్కెట్లోకి మరోసారి ఎంట్రీ ఇవ్వనుంది. తమిళనాడులోని చెన్నై ప్లాంట్‌లో వాహన తయారీ చేపట్టనుంది. ఇక్కడ తయారైన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేయాలని నిర్ణయించింది. చెన్నైలో తయారీ చేపట్టనున్న విషయాన్ని తమిళనాడు ప్రభుత్వానికి తాజాగా తెలియచేసింది. ఫోర్డ్ సంస్థ 2021లోనే దేశీయంగా తయారీ నిలిపివేసింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా దిగుమతి చేసుకున్న వాహనాలు మాత్రమే విక్రయించాలని నిర్ణయించింది. గుజరాత్‌లోనిసనంద్ ప్లాంట్‌ను టాటా మోటార్స్‌కు విక్రయించేసింది. చెన్నైలోని ప్లాంట్‌ను కూడా విక్రయించాలని నిర్ణయించినప్పటికీ, ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనలో స్టాలిన్‌తో ఫోర్డ్ యాజమాన్యం చర్చలు జరిపింది. ఈక్రమంలోనే తాజా ప్రకటన వెలువడింది. కంపెనీ ఫోర్ట్ ప్లస్ గ్రోత్ ప్లాన్‌లో భాగంగా చెన్నైలోని తయారీ కేంద్రాన్ని వినియోగించుకోవాలని కంపెనీ భావిస్తోంది. అయితే ఏ తరహా వాహనా తయారీ చేపట్టనున్నారనేది త్వరలో వెల్లడి కానుంది. ప్రస్తుతం గ్లోబల్ బిజినెస్ ఆపరేషన్స్‌లో భాగంగా తమిళనాడులో 12వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఫోర్డ్ తాజా నిర్ణయంతో రాబోయే మూడేళ్లలో 2,500 నుంచి 3వేల మేర పెరిగే అవకాశం ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.